


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 5 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 15

పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు


విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం పూర్ణిమ రా.7.12 వరకు, అశ్విని ఉ.10.16, వర్జ్యం ఉ.6.34 నుంచి 8.03 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.21 నుంచి 12.07 వరకు

# 30వేల మెజారిటీతో గెలుస్తాం



- జూబ్లీహిల్స్‌కు భారీ కానుక ప్రకటించిన సీఎం రేవంత్
- బీఆర్ఎస్ వాళ్లు ఏమని ఓట్లు అడుగుతున్నారు..?
- పీజేఆర్ చనిపోతే ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా ఆనాడు మద్దతు ఇచ్చారు
- కానీ, కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నారు

2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహమత్ నగర్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్ క్రాస్ రోడ్ (పీజేఆర్ సర్కిల్) వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రసంగించిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి 30,000 మెజారిటీతో గెలవబోతున్నారని, ఈ గెలుపు చప్పుడు ఫామ్ హౌస్‌లో ఉన్న తండ్రీకొడుకులకు గుండెలు అదిరేలా వినిపించాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు 'సింపతీ' డ్రామా ఆడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

## ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా

# హైదరాబాద్

- రీసెర్చ్, బ్రేక్‌తో ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్"
- "డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



2లో

హైదరాబాద్‌ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



5లో

## నష్టాలతో స్టాక్ మార్కెట్లు

- 519 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 165 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- ఐటీ, మెటల్ రంగ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి



2లో

## అంతర్జాతీయ క్రీడా పోటీలు

- తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025
- బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 20ఏళ్ల రికార్డులను

# తిరగరాస్తాం



- బీహార్‌లో ఎన్డీఏ విజయం ఖాయం
- ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారు
- ఢిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఛాతీ మైదానం అవమానించాడు
- నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడిన ప్రధాని మోదీ

వివరాలు-6లో

## ఆయన ప్రధాని, ఈయన సిఎం కాలేరు



- లాలూ కొడుకు , సోనియా కుమారుడులపై కేంద్ర హోం మంత్రి ఘాటు వ్యాఖ్యలు
- వారసత్వ రాజకీయాలపై అమిత్ షావిమర్శలు-కమలం గుర్తుకే ఓటు వేయాలని పిలుపు
- బిహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా

వివరాలు-6లో


## గూడ్స్- పాసింజర్ రైళ్ల ఢీ

- ఛత్తీస్ ఘడ్ బిలాస్ పూర్ జిల్లాలో ఘటన
- ప్రమాదంలో 10మంది మృతి - 25 మందికి పైగా గాయాలు
- స్థలానికి చేరుకున్న రైల్వే సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు
- సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలే ప్రమాదానికి కారణమని ప్రాథమిక నివేదిక

వివరాలు-6లో



## అంతా ఇంతే!




రైలెక్కినా, బస్సెక్కినా ఇంటికి మాత్రం అంబులెన్స్‌లోనే...

## మక్కలు ఎకరానికి

# 25 క్వింటాళ్లు


- పెంచి కొనుగోలు చేయాలి
- రాష్ట్రంలో ఇప్పటికే మక్కల దిగుబడి అధికంగా ఉంది
- మార్క్‌ఫెడ్ ఎండీకి మంత్రి తుమ్మల ఆదేశం
- జిన్నింగ్ మిల్లర్లు లేవనెత్తిన డిమాండ్స్ సీసీఐ సిఎండీకి వివరణ



2లో

## అడ్డుకుంటే తిరగబడతాం

- బీసీల హక్కులను హరిస్తే సహించం
- బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి
- బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించుకుందాం : బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్.కృష్ణయ్య



2లో

హరిస్తే సహించేది లేదని బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు 42% రిజర్వేషన్ల సాధనకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కలశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్ష కార్యక్రమంలో నూకల మధు యాదవ్ సభాధ్యక్షన హాజరైన ముఖ్య అతిథి బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్.కృష్ణయ,మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంత రావు గారు,బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం, నారగోని, మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్ అనిల్ పాల్గొని, విద్యార్థులకు పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో


# కాంగ్రెస్ గెలవబోతుంది

- ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి
- రెండేళ్లలో కేసీఆర్ వస్తారు అనే కేటీఆర్ మాటలు అర్థరహితం
- ఫాం హౌస్ నుండే వస్తలేడు..అధికారంలోకి ఎలా వస్తాడు




2లో


జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ డివిజన్, పీజేఆర్ టెంపుల్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



"మీరు ఊహించగలిగే ప్రతిదీ వాస్తవమే." - పాబ్లో పికాసో



"మీరు నిలబడి నీటిని చూస్తూ సముద్రాన్ని దాటలేరు." - రవీంద్రనాథ్ ఠాగూర్




"మీలో ఉన్నదానికి నమ్మకంగా ఉండండి." - ఆండ్రీ గైడ్



# 30వేల మెజారిటీతో గెలుస్తాం

● జూబ్లీహిల్స్‌కి భారీ కానుక ప్రకటించిన సీఎం రేవంత్ ● బీఆర్ఎస్ వాళ్లు ఏమని ఓట్లు అడుగుతున్నారు..? ● పీజేఆర్ చనిపోతే ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా ఆనాడు మద్దతు ఇచ్చారు ● కానీ, కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నారు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రహమత్ నగర్ డివిజన్లోని శ్రీరామ్ నగర్ క్రాస్ రోడ్ (పీజేఆర్ సర్కిల్) వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు మద్దతుగా ప్రసంగించిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి 30,000 మెజారిటీతో గెలవబోతున్నారని, ఈ గెలుపు చప్పుడు ఫామ్ హౌస్లో ఉన్న తండ్రీకొడుకులకు గుండెలు అదిరేలా వినిపించాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నేతలు 'సింపతీ' డ్రామా ఆడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు."సిట్టింగ్ శాసనసభ్యుడు చనిపోతే, ఆయన సతీమణిని గెలిపించాలని అడుగుతున్నారు. కానీ ఇదే కేసీఆర్, 2007లో పేదల దేవుడు, దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) మరణించినప్పుడు ఏం చేశారు?" అని ప్రశ్నించారు. "ఆనాడు పీజేఆర్ రాజకీయ ప్రత్యర్థి అయిన చంద్రబాబు నాయుడు కూడా విజ్ఞత ప్రదర్శించి, ఏకగ్రీవానికి అంగీకరించి పోటీ పెట్టలేదు. కానీ కేసీఆర్ మాత్రం, సెంటిమెంట్ లేదంటూ పీజేఆర్ కుటుంబంపై అభ్యర్థిని నిలబెట్టారు. మద్దతు అడగడానికి వెళ్లిన పీజేఆర్ భార్యను, కుటుంబాన్ని మూడు గంటల పాటు గేటు బయట నిలబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్," అని రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. పీజేఆర్ మీద పోటీ పెట్టినందుకు బీఆర్ఎస్ నేతలు రహమత్ నగర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్స్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుంది అని. చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా..? సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని%% కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా..? సోనియా



గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా..? ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగింది.. ' అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు.ఈ ఉప ఎన్నికలో ప్రచారం సందర్భంగా జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి భారీ కానుకు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను గెలిపిస్తే, ఎన్నికల తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి 4,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలైన ఎంఐఎం (అసదుద్దీన్ ఓవైసీకి ప్రత్యేక కృతజ్ఞతలు), సిపిఐ, సిపిఎం, కోదండరాం పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో మంగళవారం తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జర్మనీ బృందం ప్రతినిధులు వివరించారు. జీసీసీ ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ జీసీసీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించారు. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సీఎం కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని సీఎం రేవంత్ వివరించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. వీటితో టామ్ కామ్ తో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని సీఎం కోరారు. ఈ భేటీలో అమిత దేశాయ్, డ్యుయిష్ బోర్స్ డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మక్కలు ఎకరానికి 25 క్వింటాళ్లు

● పెంచి కొనుగోలు చేయాలి ● రాష్ట్రంలో ఇప్పటికే మక్కల దిగుబడి అధికంగా ఉంది ● మార్క్ ఫెడ్ ఎండీకి మంత్రి తుమ్మల ఆదేశం ● జిన్నింగ్ మిల్లర్లు లేవనెత్తిన డిమాండ్స్ సీసీఐ సిఎండీకి వివరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు, మక్కల దిగుబడి అధికంగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు పరిమితి ఎకరానికి 25 క్వింటాళ్లు పెంచి కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ ఎండిని మంత్రి తుమ్మల ఆదేశించారు. జిన్నింగ్ మిల్లర్లు లేవనెత్తిన డిమాండ్స్ ను సీసీఐ సిఎండి కి వివరించిన మంత్రి తుమ్మల ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే పత్తి కొంటామనే నిబంధనను ఎత్తి వేయాలని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సీసీఐ సిఎండి కి **సూచించిన మంత్రి తుమ్మల :** తేమ శాతం స్లాట్ బుకింగ్ పై పత్తి రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా భూమిలో పోషకాల శాతం తెలుస్తుంది రాష్ట్రవ్యాప్తంగా 1,55,000 భూసార పరీక్ష పత్రాల పంపిణీ జిల్లాకు ఒక మండలం చొప్పున 32 మండలాలలోని రైతులకు భూసార పరీక్ష పత్రాల పంపిణీ ఈ సీజన్ లో మక్కల దిగుబడి ఎక్కువగా ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేయడంతో పాటు రైతులు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మక్కల కొనుగోలు పరిమితిని ఎకరాకు18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని మార్క్ ఫెడ్ ఎండిని మంత్రి తుమ్మల ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మక్కల కొనుగోలు కోసం 214 కొనుగోలు సెంటర్లు ప్రతిపాదించగా, 125 సెంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన కొనుగోలు సెంటర్లను కూడా వెంటనే ప్రారంభించి, కొనుగోలు పరిమితిని 18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని అన్నారు. ఇప్పటివరకు 125 సెంటర్ల ద్వారా 23,131 మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందకపోయిన, మార్కెట్ లో రైతుకు మద్దతు ధర లభించక పోవడంతో, మక్క రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వమే మక్కలను కొనుగోలు చేసేందుకు సిద్ధమయిందని ఈ సందర్భంగా మంత్రిగారు అన్నారు. మొత్తం 2500 కోట్ల ఖర్చుతో మక్కలను కొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రిగారు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరక్టర్ బి. గోపి, ఉద్యాన శాఖ డైరక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, మార్కెటింగ్ శాఖ డైరక్టర్ శ్రీమతి లక్ష్మి బాయి, మరియు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలతోనే అంతర్జాతీయ క్రీడా పోటీలు

● తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025
● బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉంది" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు.పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది

● ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ● రెండేళ్లలో కేసీఆర్ వస్తారు అనే కేటీఆర్ మాటలు అర్థరహితం ● ఫాం హౌస్ నుండే వస్తలేడు..అధికారంలోకి ఎలా వస్తాడు


తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ డివిజన్, పీజేఆర్ టెంపుల్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల మేలు కోరే కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లిహిల్స్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... "కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం పూర్తి చేశారు, కానీ రాష్ట్రంలో మరో పెద్ద ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు" అని గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను విమర్శించారు."కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఈ మూడు సంవత్సరాలు కాదు, రాబోయే ఐదేళ్లు కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు."పేరుకే జూబ్లీహిల్స్ కానీ ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారు. వారందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని చెప్పారు.అలాగే బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను వ్యంగ్యంగా ఎత్తిచూపుతూ, "కేటీఆర్ చెబుతున్నట్టు రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం మారుతుందట, కానీ కేసీఆర్ ఇప్పుడు ఫార్మ్హౌస్ లోకి వెళ్లి బయటకు రారు" అని వ్యాఖ్యానించారు. ప్రజలు,బుద్ధిజీవులు,మేధావులు ఆలోచన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు.



జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు బాలు నాయక్,వేముల వీరేశం,పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా హైదరాబాద్

● రీసెర్చ్, బ్రేక్త్రూ ఐడియాలకు ప్లాట్ఫామ్గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" ● 'డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి రూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ను ప్రారంభించబోతున్నట్లుగా వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్త్రూ ఐడియాలకు ప్లాట్ఫామ్గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/ సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డుకుంటే తిరగబడతాం

● బీసీల హక్కులను హరిస్తే సహించం
● బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి
● బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించుకుందాం : బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హరిస్తే సహించేది లేదని బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు 42% రిజర్వేషన్ల సాధనకై ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కలశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్ష కార్యక్రమంలో నూకల మధు యాదవ్ సభాధ్యక్షన హాజరైన ముఖ్య అతిథి బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్.కృష్ణయ గారు,మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంత రావు గారు,బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం గారు నారగోని, మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ ఇరావత్ అనిల్ పాల్గొని, విద్యార్థులకు పూల మాల వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన హక్కుల తెలంగాణలో ఉన్న బీసీలు అందరు ఒక్కటై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని,రాబోయే రోజులో విద్యార్థులు విద్యా,ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ల కొరకు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని,42% రిజర్వేషన్ల అమలు చేసే స్థానిక సంస్థల ఎన్నికలు,ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని లేకుండా ప్రభుత్వాలకు ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.దీక్షను ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కొండా నాగేశ్వర్,ప్రొఫెసర్ భీనవేణి రాం షెఫర్డ్,నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ గౌరవ అధ్యక్షులు డా..జంపాల రాజేష్,చైర్మెన్ కొమ్మనబోయిన సైదులు,వైస్ చైర్మన్ బారీ అశోక్,అధ్యక్షులు చేరాల వంశీ,వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రవికుమార్,కార్యదర్శి కాడారి రమేష్ యాదవ్ ,సంతోష్,వెంకట్,భూషణ్,మహిళా నాయకురాలు దాసోజు లలిత,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ లింగం,రాంబాబు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అరుణ్, బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్,భీమ్ డ్రమ్ వెంకట్,వేదాంత్ మౌర్య,హై కోర్టు అడ్వకేట్ వంశి కృష్ణ,అమృత్ కళ్యాణ్,హరీష్,రాజు నేత,మానవ హక్కుల పోరం బాలరాజు,యాదవ విద్యార్థి నాయకులు సిద్దు యాదవ్ వివిధ విద్యార్థి,కూల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలులో నిబంధనలను తొలగించాలి

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పత్తి కొనుగోలులో నిబంధనలను తొలగించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ మంగళవారం వికారాబాద్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ఆద్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా మాత్రమే ఉంటుంది. రైతులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యేశం. గత ఏడాది వరకు ఎకరాకు 11 క్వింటాల వరకు పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది దానిని 7 క్వింటాళ్ళకు తగ్గించారు. ఈ నిర్ణయం వలన పత్తి పండించే రైతులకు నష్టం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఎకరాకు 13 క్వింటాల వరకు కొనుగోలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా ఎల్1, ఎల్2, ఎల్3 అనే సిస్టం తీసివేసి రైతులు ఏ మిల్లుకు అయినా తీసుకుని వెళ్ళి అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడంతో పత్తిలో తేమ శాతం పెరిగింది. సీసీఐ నిబంధనలలో ప్రస్తుతం ఉన్న తేమశాతం నిబంధన 8 నుండి 12 ను తీసీవేసి 16 శాతం వరకు తేమ ఉన్నా రైతుల నుండి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి ఎంపీ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. తెలంగాణ పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, మా విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకుని మీరందరూ ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పత్తి రైతులను కాపాడాలని కోరారు.

శిక్షణలో రాటు తేలండి...

# చట్టంపై పట్టు సాధించండి

ఎక్సైజ్ అకాడమీలో ఏఎస్సై, ఎస్సైలకు శిక్షణ ప్రారంబిస్తూ మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉన్నత చదువులు చదివి, కష్టపడి గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మీరు, ఇప్పుడు ఎక్సైజ్ శిక్షణలోనూ రాటుదేలాలి ఎక్సైజ్ చట్టంపై పట్టు సాధించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఎక్సైజ్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-1 ద్వారా ఎంపికైన ఏఈఎస్లు, గ్రూప్-2 ద్వారా ఎంపికైన 84 మంది ఎస్సైలకు శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, ఫ్యూరియస్ లిక్కర్ వంటి వాటిని అరికట్టడంలో ఎక్సైజ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలి. గత బ్యాచ్లకు లభించని ప్రత్యేక అవకాశంగా, ఈసారి మీకు వెపన్ ట్రైనింగ్ను కూడా ఇవ్వనున్నట్లు " తెలిపారు . శిక్షణలో ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి యాక్సలరీ ప్రమోషన్లు అందజేస్తామని వెల్లడించారు. "తల్లిదండ్రుల కలలను వమ్ము చేయకుండా నిజాయితీగా పనిచేయండి" అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్రావు మాట్లాడుతూ, "ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయాన్ని సమకూర్చే విభాగంగా కాకుండా, చట్ట అమలులో నైపుణ్యం(స్కిల్)పై దృష్టి పెట్టాలి" అన్నారు. కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకుంటూ డ్రగ్స్, ఫ్యూరియస్ లిక్కర్ను అరికట్టడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలి. శిక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలు, స్పోర్ట్స్ సదుపాయాలు కూడా కల్పిస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ జాయింట్ డైరెక్టర్ శశిధర్రెడ్డి, రంగారెడ్డి డీసీ దశరథ్, ఏఈఎస్లు కృష్ణప్రియ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీకి జనసేన మద్దతు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి జనసేన పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి లతో హైదరాబాద్లోని సాగర్ సొసైటీలో భేటీ అయ్యారు.ఈ సమావేశంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహా ఇరుపార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని విజయవంతం చేయడానికి జనసేన పార్టీ పూర్తిస్థాయి సహకారం అందించనున్నట్లు శంకర్ గౌడ్ తెలిపారు. రేపు రెండు పార్టీల నాయకులు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించి, తమ సంయుక్త ప్రచార కార్యాచరణ వివరాలను వెల్లడించనున్నారు. ఈ నిర్ణయం జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## బీసీ రిజర్వేషన్ల అమలుకు సహకరించండి


కేంద్ర మంత్రి జి, కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావులకు విజ్ఞప్తి చేసిన ఓయూ బీసీ జేఏసీ నేతలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్ సాధన కై ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ఒగ్గుగనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును కలిశారు.ఈ సందర్భంగా ఓయూ బీసీ జేఏసీ నేతలు వారితో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ల కోసం కృషి చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది గడిచిన 78 సంవత్సరాల భారత దేశంలో బీసీ కులాలకు రిజర్వేషన్ లేక చట్ట సభలలోకి వెళ్లే అవకాశం లేకుండా పోయింది, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరిగింది, వెనుక బడిన కులాల జనాభా ఉండి రాజకీయ ప్రాతి నిధ్యం లేక చరిత్ర లో కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ వర్గాల అభ్యున్నతి కోసం జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించే బాధ్యత అధికారంలో ఉన్న పాలకులపై ఉంది..కలిసిన వారి లో డాక్టర్ దేశగాని సాంబశివ గౌడ్, డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్, మాలిగా లింగస్వామి, శివరాత్రి ప్రశాంత్, మాసంపల్లి అరుణ్ కుమార్‌లు ఉన్నారు.



"మీరు ఏమి చేయగలరో లేదా కలలు కంటున్నారో, దాన్ని ప్రారంభించండి."
- జోహాన్ వోల్ఫ్యాంగ్ వాన్ గోథే



"మీరు ఏమి చేయగలరో లేదా చేయలేరని మీరు అనుకున్నా - మీరు చెప్పింది నిజమే."
- హెన్రీ ఫోర్డ్



"మోసం సమయంలో నిజం చెప్పడం ఒక విప్లవాత్మక చర్య."
- జార్జ్ ఆర్వెల్

# ఇదేనా విద్యకు పెద్ద పీఠ

- కాలేజిలు ముసివేస్తే కుడా ప్రభుత్వానికి పట్టింపు లేదా!.
- వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి
- లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- ముఖ్యమంత్రికి బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారని జాతీయ బేసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీ ఆర్ కృష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేక రాశారు కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా? స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 6 వేల కాలేజీలలో వివిధ కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో రెండు రోజులుగా కాలేజీలు మూసివేస్తే ప్రభుత్వానికి పట్టింపులేదని కృష్ణయ్య ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఈ మేరకు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించాడు.గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం, గత సంవత్సరం కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా నిరవదికంగా బంద్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది. పడుతున్నాడు.ఫీజుల బకాయిలు చెల్లించాలని నిన్నటి నుంచి రాష్ట్రంలో 6వేల కాలేజీలు నిరవధికంగా మూసివేసి సమ్మె జరుగుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అని ప్రశ్నించారు. బీసీలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. పీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బీసీలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించాడు.ఈ పీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ పీజులు కట్టాలని కాలది. విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిని వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు.అఖిల పక్షం ఏర్పాటు చేయండిఫీజుల సమస్యలు చర్చించడానికి అఖిల పక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసాడు.విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు SC/ST/BC లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశాపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో యుందని ఇతర స్కీములకు 2 లక్షల 50వేల కోట్ల అప్పు తెచ్చారు. ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా SC/ST.లకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.

## సీఎం రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మంగళవారం నాడు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి ప్రతినిధి బృందం ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎంతో చర్చించారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం.స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్ , ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అజారుద్దీన్‌కు శాఖలు కేటాయింపు

- మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖలు
- ఇప్పటి వరకు మంత్రి అడ్లూరి వద్ద ఉన్న మైనారిటీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ : ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహ్మద్ అజారుద్దీన్కు తెలంగాణ ప్రభుత్వం శాఖలు కేటాయించింది. పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, మైనార్టీల సంక్షేమం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మైనార్టీ శాఖ ఇప్పటి వరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఉంది. ఇప్పుడు ఆ శాఖను అజారుద్దీన్కు కేటాయించారు. మంత్రిగా గత నెల 31న అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. రేపు లేదా గురువారం సచివాలయంలో ఆయనకు ఛాంబర్ను కేటాయించనున్నారు. రాజ్భవన్లోని దర్బార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. అయితే చట్టసభల్లో సభ్యుడు కాకుండా నేరుగా మంత్రి పదవి చేపడితే 6 నెలలలోపు శాసనసభ గానీ శాసన మండలి నుంచి సభ్యత్వం పొందాలి. అలా జరగకపోతే మంత్రి పదవి రద్దవుతుంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనార్టీ వర్గాలకు అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నాయకత్వం భావించింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వారు ఒక్కరూ విజయం సాధించకపోవడంతో ఆ సామాజిక వర్గానికి పదవి ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మహ్మద్ అజారుద్దీన్కు తిరిగి అక్కడ జరిగే ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం వచ్చింది.ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తేనే : గతంలో 16 వేల ఓట్ల తేడాతో ఓడిమి చెందిన అజారుద్దీన్తో తిరిగి పోటీ చేయించడం కంటే, గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు అజారుద్దీన్తో పాటు తెలంగాణ జనసమితి అధ్యక్షుడు (టీజేఎస్) ప్రొఫెసర్ కోదండరామ్ను గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. అందుకు సంబంధించి గవర్నర్కు ప్రతిపాదనలు కూడా పంపారు. కానీ గవర్నర్ వాటిని ఇంకా ఆమోదించలేదు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కింద అజారుద్దీన్ ఎంపిక విషయంలో ఏదైనా సాంకేతికపరమైన ఇబ్బంది తలెత్తితే వచ్చే ఏడాదిలో ఖాళీ కానున్న శాసనమండలిలో ఇతర కోటా కింద ఎంపిక చేసేందుకు అవకాశం ఉందని అంచనా వేసిన ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది. మైనారిటీ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయావకాశాలు మరింత కలిసి వస్తాయని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది.హైదరాబాద్లో 1963 ఫిబ్రవరి 8న అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆయన నిజాం కళాశాలలో బీకాం కోర్సు చదవారు. తన మేనమామ



జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అజారుద్దీన్ అంతర్జాతీయ క్రికెట్లో రంగప్రవేశం చేసి క్రికెటర్గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అప్పట్లో తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించిన ఆటగాడిగా పేరుపొందారు.క్రికెట్ కెప్టెన్ టు క్యాబినెట్ మినిస్టర్ : 1989లో టీమ్ ఇండియా కెప్టెన్గా అజారుద్దీన్ భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల సుదీర్ఘమైన తన క్రికెట్ కెరీర్లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19వ తేదీన అప్పుడు కేంద్రంలో అధికారంలోని కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే ఏడాది యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి పోటీచేసి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆయన నియమకం అయ్యారు. తాజాగా మైనార్టీ, ప్రభుత్వరంగ సంస్థల మంత్రిగా బాధ్యతలను నిర్వహించబోతున్నారు.

# టిప్పర్ డ్రైవర్‌దే తప్పు

- ఓవర్ స్పీడ్‌తో రైట్ సైడ్‌కి వెళ్లి బస్సును ఢీకొట్టాడు
- ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్న డీజీపీ శివధర్ రెడ్డి
- ఘటనా స్థలం పరిశీలన, పీఎంఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ
- వచ్చేనెలలో పెద్ద ఎత్తున రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపడుతామని ప్రకటన



రంగారెడ్డి/చేవెళ్ల మేజర్ న్యూస్ : చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్‌దే తప్పని, ఈ మేరకు ప్రాథమిక అంచనాకు వచ్చామని డీజీపీ శివధర్ వెల్లడించారు. ఓవర్ స్పీడ్, ఓవర్ కంకర లోడ్ తో రైట్ సైడ్ కు వెళ్లి బస్సును ఢీకొట్టాడని, దాదాపు 40 మీటర్లు లాక్కెళ్లతో ప్రమాద తీవ్రత పెరిగిందని తెలిపారు. మంగళవారం అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, సీపీ అవినాశ్ మహంతితో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, మలుపు ఉన్నా ప్రమాదం జరిగేంత లేదని తీవ్రత లేదని చెప్పారు. బస్సు రైట్ సైడ్ ఉన్నవాళ్లే ఎక్కువగా ఇంపాక్ట్ అయ్యారని తెలిపారు. టిప్పర్ కండీషన్ ను మెకానిక్ ద్వారా చెక్ చేయిస్తున్నామని, టిప్పర్ ఓనర్ లక్ష్మణ్ నాయక్ కూడా ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే అన్ని విషయాలు బయటపడతాయని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ సమస్య కోణంలో కాకుండా సమాజ బాధ్యత చూడాలని సూచించారు.

**డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలి**

రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారుతున్నాయని, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే డ్రైవర్లు డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, రోడ్డు కండిషన్ అంచనా వేసి డ్రైవ్ చేయాలని కోరారు. రోడ్డు సేఫ్టీకి సంబంధించి వచ్చే నెల నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకుంటున్నామని ప్రకటించారు. స్కూల్స్, కాలేజీలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వామ్యం చేసి ముందుకెళ్తామని చెప్పారు. పోలీస్, ఆర్ అండ్ బీతో పాటు అన్ని శాఖలు, సంస్థలు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సహాయక చర్యల్లో గాయపడి చికిత్స పొందుతున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ను పరామర్శించారు. ఈ తర్వాత పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 14 మందిని పరామర్శించి ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదాన్ని సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర హెచ్‌ఆర్సీ

**నివేదికలు పంపాలని అధికారులకు ఆదేశం**



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా విచారణకు స్వీకరించింది. డిసెంబర్ 15లోపు నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఎస్హెచ్ఆర్సీ ఆదేశించింది. కార్యదర్శులకు ఆదేశాలు : ఈ ప్రమాదం ఎన్హెచ్-163 లో మౌలిక సదుపాయాల నిర్లక్ష్యం, నియంత్రణ వైఫల్యం కారణంగా జరిగినట్లు ఉందని ఇంకా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున్న దీనిని విచారణకు స్వీకరించినట్లు కమిషన్ పేర్కొంది. ఘటనపై ఎన్హెచ్-163 నిర్వహణ, రవాణా భద్రతకు తీసకుంటున్న చర్యలపై రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిని, కేసు దర్యాప్తు, బీజాపూర్ రహదారిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు తీసుకుంటున్న చర్యలపై హోంశాఖ ముఖ్య కార్యదర్శిని, క్వారీలు, గ్రవెల్ క్వారీలు, వాటి రవాణ అనుమతులు, ఓవర్ లోడ్లపై తీసుకుంటున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని భూగర్భ గనులు శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది.ఆర్టీసీ ఎండీకు ఆదేశం : ఎన్హెచ్-163 ప్రస్తుత పరిస్థితి, విస్తరణ పనులు, మీర్జాగూడ-చేవెళ్ల-తాండూర్ మార్గంలో తీసుకుంటున్న రహదారి భద్రత చర్యలపై నివేదిక ఇవ్వాలని జాతీయ రహదారులు ప్రాతీయ అధికారిని ఆదేశించింది. క్షతగాత్రులకు చికిత్స, పరిహారం చెల్లింపుల స్థితికి సంబంధించిన వివరాలు నివేదించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ను ఆదేశించింది. బస్సుల్లో అధికంగా ప్రయాణికులను ఎక్కించడం, వాహనాల నిర్వహణతో పాటు శాఖాపరమైన విచారణపై నివేదిక ఇవ్వాలని ఆర్టీసీ ఎండీని ఆదేశించింది. నివేదికలను డిసెంబర్ 15లోపు పంపాలని ఆదేశాలు జారీ చేసింది.ఆర్టీసీ అధికారులు వివరణ : చేవెళ్ల బస్సు దుర్ఘటనపై తెలంగాణ ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. సోమవారం ఉదయం మీర్జాగూడ గేట్ వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందగా, 24మంది గాయాలపాలయ్యారు. కాగా వారి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొంది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ఈ ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్సు డ్రైవర్ గానీ కారణం కాదని స్పష్టం చేసింది.డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్టు తేలింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తెల్లవారుజామున 4.40 గంటలకు తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ (పి.హెచ్.బి) ఎక్స్ప్రెస్ బస్సును కంకర లోడుతో ఎదురుగా వచ్చిన టిప్పర్ బలంగా ఢీకొట్టింది.ఢీ కొట్టిన టిప్పర్, బస్సువైపు ఒరిగిపోయి అందులోని కంకర ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక ఎక్కువ మంది ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్ దస్తగిరి మృతి చెందారు. ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రో షా ఖాన్, ఇంఛార్జి (ఆపరేషన్స్) ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేశారు" ఆర్టీసీ పేర్కొంది.

# ఆవిష్కరణ - ఆధారిత ఆర్థిక వ్యవస్థ

- నిర్మించడంలో విద్యార్థులు అలోచన కీలకం
- అలా ఆలోచించేలా శక్తివంతం చేయడం ముఖ్యం
- ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ రామ్ వెంకటేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇటీవల ముగిసిన హైదరాబాద్ ఎంట్రప్రెన్యూర్షిప్ సమ్మిట్ (హెచ్ఈఎస్ 2025)లో టీఐఈ యూ రీజినల్ ఫైనల్ విజేతలను ప్రకటించారు. టీఐఈ యూ అనేది కాలేజియల్ వ్యవస్థాపకుల వినూత్న ఆలోచనలను మార్కెట్-రెడీ వెంచర్లలోకి వేగంగా మార్చడానికి రూపొందించబడిన 6 నెలల కార్యక్రమం.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థి వ్యవస్థాపకులు టీఐఈ యూ పిచింగ్ పోటీ యొక్క ప్రాంతీయ ఫైనల్స్లో తమ సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలు స్మార్ట్ సినర్జీలు , విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరం విజేత ఈ బృందంలో గుండ నాగమణిదీప్, కాట్రు సుధీర్ జార్జ్, కుడిపూడి ధనుంజయ, చోళంగి భరత్ సాయి, పల్లపు సత్య ఆనందరాజు ఉన్నారు. మెంటర్: రాజ్ సమల, టీఐఈ హైదరాబాద్ చార్టర్ సభ్యుడు ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ నుండి మింద్రిప్ జట్టు ఉత్తమ మొదటి రన్నరప్గా ఎంపికైంది. ఈ జట్టులో జి. రిషి కృష్ణ గౌడ్ మరియు ఎం. ప్రీతం రాయ్ ఉన్నారు. కాగా మెంటర్: డాక్టర్ భాను ప్రకాష్ రెడ్డి వర్ల, టై హైదరాబాద్ చార్టర్ సభ్యుడు . డ్రగ్వారడిగ్మ్ , కేఎంఐటీ హైదరాబాద్, రెండవ రన్నరప్గా నిలిచింది. ఈ బృందంలో కావడి వర్షిత్ రెడ్డి, గుత్తుల సాయి లహరి, సింగం సుహాస్ రెడ్డి, బిజ్జుల ధరణి ఉన్నారు. గురువు : గౌరవ్ మాథుర్, టై హైదరాబాద్ చార్టర్ సభ్యుడు ఐఐటీ హైదరాబాద్కు చెందిన పికాపూల్ , ఉత్తమ ఎలివేటర్ పిచ్ అవార్డును గెలుచుకుంది. ఈ బృందంలో ప్రణదీపన్ సాహూ, సృజన్ షాహి మరియు కృష్ణ సూర్యవంశీ ఉన్నారు. విజేత జట్టు, స్మార్ట్ సినర్జీస్, జనవరి 4%-%6, 2026 వరకు రాజస్థాన్లోని జైపూర్లో జరగనున్నటై గ్లోబల్ సమ్మిట్ 2025 లో టై హైదరాబాద్కు ప్రాతినిధ్యం వహిస్తుంది, అక్కడ వారు ప్రతిష్టాత్మకమైన టై గ్లోబల్ టైటిల్ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి విద్యార్థి స్టార్టప్లతో పోటీ పడతారు. 2016లో టై హైదరాబాద్లో జన్మించిన టై యూ చొరవ, ఖండాల్లోని క్యాంపస్ వ్యవస్థాపకులకు స్ఫూర్తినిస్తూ, విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రపంచ వేదికగా ఎదిగింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ (డాక్టర్) రామ్ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. తన విభాగం పరిధిలోని అన్ని కళాశాలలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించడంపై ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. "భారతదేశం యొక్క ఆవిష్కరణ-ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో విద్యార్థులు వ్యవస్థాపకంగా ఆలోచించేలా సాధికారత




కల్పించడం కీలకం" అని ఆయన అన్నారు, యువ వ్యవస్థాపకులను పెంచినందుకు టై హైదరాబాద్ నాయకత్వ బృందాన్ని అభినందిస్తున్నారు.టీఈ హైదరాబాద్ అధ్యక్షులు రాజేష్ పగడాల, వైస్ ప్రెసిడెంట్ మురళీ కాకర్ల ఆధ్వర్యంలో డాక్టర్ భాను ప్రకాష్ రెడ్డి వర్ల (చైర్) , రఘుబాబు గుంటూరు, గౌరవ్ మాథుర్, నందితా సేథి, శ్రీనివాస్ తీర్థాల, సిద్ధార్థ మొహంతి (సహాధ్యక్షులు) ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. సీనియర్ డైరెక్టర్ శాంతలా వీగాస్ మరియు అసిస్టెంట్ మేనేజర్ గౌతమ్ మొత్తం ప్రక్రియను సమన్వయం చేశారు.

విశిష్ట జ్యూరీ - సునీల్ కుమార్ సవరం , డాక్టర్ విజయ్ కుమార్ దేవరకొండ , మణి గొర్తి , డాక్టర్ శివ మహేష్ టంగుటూరు మరియు సరిత - టాప్ టెన్ ఫైనలిస్టును విశ్లేషించి విజేతలను ప్రకటించారు. "ఈ యువ మనసులు వ్యవస్థాపకత యొక్క భవిష్యత్తును ప్రతిబింబిస్తాయి. వారి శక్తి మరియు సృజనాత్మకత తరగతి గదులలోనే ఆవిష్కరణ ప్రారంభమవుతుందనే టై హైదరాబాద్ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తాయి" అని టై హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ పగడాల అన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయండి

- ఫీజుల కోసం పోరు నడుపుతున్న కళాశాల యజమాన్యాలకు,విద్యార్థులకు బీసీల మద్దతు
- బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి,బడి పిల్లల స్కాలర్షిప్‌లు తక్షణమే విడుదల చేయాలి
- ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పు ఈ ప్రభుత్వం చేయొద్దు
- ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి విడుదల చేయకుంటే వారం రోజులలో సచివాలయం ముట్టడిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది పేద బడుగు బలహీన వర్గాలను విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు, ఈ మేరకు జాజుల సీఎంకు లేఖ రాశారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు గత నాలుగు సంవత్సరాలుగా విడుదల కాకపోవడంతో అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇతర ప్రొఫెషనల్ కళాశాల యజమాన్యాలు మూడో తేదీ నుండి కాలేజీలకు తాళాలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను, కళాశాల యజమాన్యాల ను వేధించినట్టు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ పని చేయకుండా తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని కళాశాల యజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను దశలవారీగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ భూములు అమ్మిన, వైన్ షాపులకు టెండర్లు వేసిన డబ్బులను బడా కాంట్రాక్టర్లకు, పారిశ్రామికవేత్తలకు ఇవ్వకుండా, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్షిప్ ల మీదనే ఆధారపడి చదువుకుంటున్న లక్షలాదిమంది జీవితాలను రోడ్డున పడేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల బకాయిలను విడుదల చేసి విద్యారంగం పట్ల తమ చిత్తశుద్ధిని ప్రభుత్వం చాటుకోవాలని ఆయన కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం గత రెండు రోజులు కళాశాలలకు తాళాలు వేసి, విద్యార్థులతో సహా రోడ్లమీదికి వచ్చి నిరసన తెలుపుతున్న ప్రైవేటు కళాశాల యజమాన్య సంఘాలకు, విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంద న్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ విషయంలో ఇక ఎలాంటి ఆలస్యం లేకుండా ఫీజు బకాయిలను దశలవారీగా విడుదల చేయాలని, లేకుంటే వారం రోజులు వేచి చూసి అ తరువాత వేలాదిమంది విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడింస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

**ఫారమ్ నం URC-02**

**చట్టంలోని అధ్యాయం XXలోని పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటన ఇస్తున్న ప్రకటన**

**[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల రూల్ 4(1) (రిజిస్టర్ చేయడానికి అధికారం) రూల్స్, 2014 ప్రకారం]**

(1) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, పదిహేను రోజుల తర్వాత కానీ ముప్పై రోజుల గడువు ముగిసేలోపు హైదరాబాద్ 2ND ఫ్లోర్, కార్పొరేట్ భవన్, GSI పోస్ట్, నాగోల్, బండ్ల 00, హైదరాబాద్, బండ్ల 06, హైదరాబాద్‌లోని రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయాలని ప్రతిపాదించబడిందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. బయోజెనెసిస్ ఇండియా LLP (LLPIN: ACL-3637), LLP కంపెనీల చట్టం 2013 యొక్క XXI అధ్యాయం యొక్క పార్ట్ I కింద నమోదు చేయబడవచ్చు, బయోజెనెసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా

(2) ప్రతిపాదిత కంపెనీ ప్రాంతాల యొక్క ప్రధాన వస్తువులు సహజ శాస్త్రాలు మరియు ఇంజనీరింగ్‌పై పరిశోధన మరియు ప్రయోగాత్మక అభివృద్ధి, వృత్తిపరమైన, శాస్త్రీయ మరియు సాంకేతిక కార్యకలాపాలతో నీటి సేకరణ, శుద్ధి మరియు సరఫరా మరియు వ్యర్థాల చికిత్స.

(3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క కాపీని HOUSE NO వద్ద కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు. 11-20-364/1, పద్మ నగర్, కాశీబుగ్గ, వరంగల్, పోలీస్ స్టేషన్ మిల్స్ కాలనీ, వరంగల్- 506002, తెలంగాణ, భారతదేశం.

(4) ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్ (IICA) ప్లాట్ నెం 6,7,8 సెక్టార్ 5, IMT మనేసర్ జిల్లా గుర్గావ్ (హర్యానా)లోని రిజిస్ట్రార్‌కు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి కాపీతో.

తేదీ- 05.11.25

బయోజెనెసిస్ ఇండియా LLP కోసం
నవ భారత్ ఎ మంతేనా
డిపిఐఎన్: 09831189

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**

మూసాపేట్ సర్కిల్-23,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**నిట్ నెం.36/GHMC/MPT/EE/2025-26,** **తేది: 03-11-2025**

**పని పేరు:** సివిల్ పనుల సంఖ్య: (02) **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 06-11-2025 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 14-11-2025 ఉ॥ 10.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ ఇ.యు. రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్ - 23, సెల్ నెం. 9949994029. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్-23, GHMC

DIPR.RO.No.10169-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-11-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**

EE - సర్కిల్-12 (KZ), 2వ అంతస్తు, ఖైరతాబాద్ జోనల్ ఆఫీస్, GHMC
కొటేషన్ నోటీసు

**నిట్ నెం.03/EE/CIR-12/KZ/GHMC/2025-26,** **తేది: 04-11-2025**

కింది వస్తువుల ధరల ఆవిష్కరణ కోసం SoR కాని వస్తువులకు కోట్‌లు ఆహ్వానించబడ్డాయి క్రమ సంఖ్య: 1 నుండి 3 వరకు. వస్తువు యొక్క వివరణ: 1) రెడ్ హిల్స్ వార్డ్-75, సర్కిల్-12, కెజెడ్, జిహెచ్ఎంసి పరిధిలోని రెడ్ హిల్స్ పార్క్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు ఫుట్‌బాల్ గ్రౌండ్ పునరుద్ధరణకు ఆర్కిటెక్చరల్ మరియు స్ట్రక్చరల్ డిజైన్ సేవలను అందించడం. 2) మల్లేపల్లి, వార్డ్-76, సర్కిల్-12, కెజెడ్, జిహెచ్ఎంసి పరిధిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్ ఆధునీకరణ కోసం ఆర్కిటెక్చరల్ మరియు స్ట్రక్చరల్ డిజైన్ సేవలను అందించడం. 3) మల్లేపల్లి-76లో శిథిలావస్థలో ఉన్న జాకీర్ హుస్సేన్ కమ్యూనిటీ హాల్ స్థానంలో, సర్కిల్-12, కెజెడ్, జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని మౌలిక సదుపాయాలతో బహుళార్థసాధక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఆర్కిటెక్చరల్ మరియు స్ట్రక్చరల్ డిజైన్ సేవలను అందించడం - **అంచనా వ్యయం వరుసగా రూ. లక్షలలో : 490.00, 486.00, 590.00 లక్షలు.** యూనిట్స్: 1 నుండి 5. ( వివరణాత్మక వివరణ కోసం దయచేసి కార్యాలయ చిరునామాను సంప్రదించండి) కోట్స్ స్వీకరణ ప్రారంభ తేదీ: 05.11.2025 ఉదయం 11:30 గం॥ల నుండి. కొటేషన్స్ స్వీకరణ ఆఖరి తేదీ 10.11.2025 ఉదయం 11:30 గం॥ల వరకు. ప్రముఖ తయారీదారులు / అధీకృత డీలర్లు / రిజిస్టర్డ్ ఏజెన్సీల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. ఏదైనా అదనపు సమాచారం మరియు సీల్డ్ కొటేషన్ కవర్లను ఈ క్రింది చిరునామాలో ఉంచవచ్చు: - పేర మరియు చిరునామా అధికారి సెల్ నం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్ - 12, (కెజెడ్) జిహెచ్ఎంసి, 2వ అంతస్తు ఖైరతాబాద్, హైదరాబాద్ ఫోన్ నంబర్. 9492067578.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-12, (కెజెడ్)GHMC

DIPR.RO.No.10257-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-11-2025

సూర్య
హైదరాబాద్
బుధవారం
5 నవంబర్ 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## అప్రమత్తతే భారత్ కి రక్ష!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రపంచ అణు భద్రతపై కొత్త ఆందోళనలను రేకెత్తించాయి. పాకిస్థాన్,ఉత్తర కొరియా, చైనా, రష్యా దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, కాబట్టి అమెరికా కూడా తన అణు పరీక్షలను పునఃప్రారంభించాలని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటన అంతర్జాతీయంగా తీవ్ర చర్చ నీయాంశమైంది. ఒకవైపు ప్రపంచ దేశాలు అణ్వస్త్రాల నివారణ కోసం కృషి చేస్తుంటే, ట్రంప్ లాంటి అగ్ర నాయకుడి నుంచి వచ్చిన ఈ వ్యాఖ్యలు ప్రపంచంలో మరో సారి అణ్వస్త్ర పోటీకి తెరలేపే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నాలుగు దేశాల పేర్లు ప్రస్తావించడం, అందులోనూ భారతదేశానికి అత్యంత సన్నిహితంగా ఉండే చైనా, పాకిస్థాన్ ఉండటం భారత భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశంగా మారింది.ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో, భారతదేశం తన భద్రత విషయంలో అత్యంత అప్రమత్తత పాటించాల్సిన అవసరం ఉంది. మన సరిహద్దులో ఉన్న చైనా తన అణ్వా యుధ సామర్థ్యాన్ని గత కొన్నేళ్లుగా రెట్టింపు చేసుకుంటూ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇక పాకిస్థాన్, తన సాంప్రదాయ సైనిక శక్తిని ఎదుర్కోవడానికి నిరంతరం తన అణ్వా యుధాలను ఆధునీకరిస్తున్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. ఈ రెండు దేశాలు రహస్యంగా అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయన్న ట్రంప్ ఆరోపణలు, భారతదే శంపై పెరిగే అణు ముప్పును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇప్పటికే చైనా-భారత్ మధ్య సరిహద్దు వివాదాలు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో, ఈ అణు సమీకరణ మరింత ఆందోళనకరంగా మారింది. ఈ పరిస్థితుల్లో, భారతదేశం కేవలం దౌత్య మార్గాలపై ఆధారపడకుండా, తన స్వయం రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవడం చాలాముఖ్యం. అగ్ని-5వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు, అణుశక్తితో నడిచే జలాంత ర్గాముల తయారీ వంటి స్వదేశీ రక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలి. అదే సమయంలో, పొరుగు దేశాల అణు కార్యక్రమాలపై నిరంతర నిఘా ఉంచడానికి గూఢ చార, నిఘా వ్యవస్థలను మెరుగుపరచాలి. అంతర్జాతీయ వేదికలపై అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాల బలోపేతం కోసం గట్టిగా వాదించాలి. భారత్ అనుసరిస్తున్న 'ముందుగా వాడకం లేదు' అనే విధానానికి కట్టుబడి ఉంటూనే, మారిన భౌగోళిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికలను సమీక్షించుకోవాలి. ప్రపంచంలో మళ్లీ ప్రారంభమవుతున్న ఈ అణ్వాయుధ పోటీ మధ్య, భారతదేశం తన జాతీయ భద్రత మరియు రక్షణ సంసిద్ధతను అత్యున్నత స్థాయిలో నిర్వహించడం తక్షణ కర్తవ్యం.అణు శక్తి రంగంలో భారతదేశ పురోగతి ఇతర ప్రధాన అణు దేశాలైన రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్థాన్‌తో పోలిస్తే కొంత మందకొడిగా ఉందని చెప్పవచ్చు. భారతదేశం ప్రాథమికంగా అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల (అణు విద్యుత్ ఉత్పత్తి) కోసం వినియోగించేందుకు కట్టుబడి ఉంది, కానీ దీని అమలులో అనేక సవాళ్లను ఎదుర్కొం టోంది. దేశ అణు కార్యక్రమం మందగించడానికి ప్రధాన కారణాలు యురేనియం వంటి అణు ఇంధనం కొరత, దేశీయంగా యురేనియం నిల్వలు తక్కువగా ఉండటం వలన దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుంది. అలాగే, అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించే ప్రతిపాదనలు ఎదుర్కొంటున్న ప్రజా నిరసనలు మరియు పర్యావరణ ఆందోళనలు ప్రాజెక్టుల ఆలస్యానికి దారితీస్తున్నాయి (ఉదాహరణకు జైతాపూర్, కూడంకుళం). అంతే కాకుండా, అంతర్జాతీయంగా సరఫరాదారులను నిరుత్సాహపరిచే అణు బాధ్యత చట్టం వంటి క్లిష్టమైన చట్టపరమైన అంశాలు విదేశీ సహకారాన్ని పరిమితం చేస్తున్నాయి. అయినప్పటికీ, భారత్ థోరియం ఆధారిత మూడు దశల అణు కార్యక్రమం (థోరియం నిల్వలు భారత్‌లో అధికంగా ఉన్నాయి) ద్వారా దీర్ఘకాలికంగా ఇంధన భద్రతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.మరోవైపు, రష్యా, చైనా తమ అణు కార్యక్రమాలను వేగంగా మరియు విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నాయి. వీటికి కారణాలు ప్రధానంగా పటిష్టమైన ప్రభుత్వ మద్దతు మరియు భారీ ఆర్థిక వనరులు ఉండటం. చైనా తన అణ్వాయుధాలను పెద్ద సంఖ్యలో పెంచుకుంటోంది, మరియు దాని క్షిపణి వ్యవస్థల సాంకేతికతను ఆధునీకరిస్తోంది. చైనా, రష్యాలు తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలను సాధించడానికి మరియు అమెరికా వంటి అగ్రరాజ్యాలకు దీటుగా నిలవడానికి అణ్వాయుధ సామర్థ్యాన్ని ఒక ప్రధాన వ్యూహాత్మక సాధనంగా ఉపయోగిస్తున్నాయి. ఈ దేశాలు అణు పరీక్షలను రహస్యంగా నిర్వహిస్తున్నాయని ఆరోపణలు ఉన్నప్పటికీ, వాటి అణు అభివృద్ధి నిస్సందేహంగా దూకుడుగా ఉంది. రష్యా వంటి దేశాలు అణు శక్తితో నడిచే డ్రోన్లు, హైపర్‌సోనిక్ క్షిపణుల వంటి అధునాతన వ్యవస్థలను కూడాపరీక్షించడం వారి సాంకేతిక పురోగతిని సూచిస్తోంది.ఉత్తర కొరియా, పాకిస్థాన్ కూడా అణు రంగంలో చురుకుగా పురోగమిస్తున్నాయి. ఉత్తర కొరియా తన అణు కార్యక్రమాన్ని దేశ సార్వభౌమాధికారం మరియు భద్రతకు కీలక అంశంగా ప్రకటిస్తూ, అంతర్జాతీయ ఆంక్షలను ధిక్కరిస్తూ నిరంతరం క్షిపణి మరియు అణు పరీక్షలు నిర్వహిస్తోంది. దీనికి కారణం, అంతర్జా తీయంగా తమకు ఉన్న ముప్పును ఎదుర్కోవడానికి ఏకైక మార్గంగా అణ్వాయుధాలను చూడటమే. ఇక పాకిస్థాన్, ముఖ్యంగా చైనా నుంచి ఆర్థికంగా, సాంకేతికంగా భారీ సహాయాన్ని పొందుతూ తన అణ్వాయుధాలను ఆధునీకరిస్తోంది. భారతదేశం నుంచి సాంప్రదాయ సైనిక ముప్పును ఎదుర్కోవడానికి మరియు తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి పాకిస్థాన్ అణ్వాయుధాలను ఒక నిరోధక శక్తిగా బలంగా నమ్ముతోంది. ఈదేశాలు ప్రధానంగా తమ సైనిక వ్యూహాల కోసం అణు సాంకేతికతను ముందుకు తీసుకెళ్తున్నాయి, దీనికి విరుద్ధంగా భారతదేశం ఎక్కువ దృష్టిని పౌర అణుశక్తి (విద్యుత్) పై పెట్టింది.అగ్రరాజ్యాలు తిరిగి అణు పరీక్షల బాట పట్టడం, చైనా మరియు పాకిస్థాన్‌ల నుండి పెరుగుతున్న అణు ముప్పు నేపథ్యంలో భారతదేశం తన జాతీయ భద్రతా విధానంలో బహుముఖ మరియు దూకుడుగా ఉండే చర్యలను చేపట్టాల్సిన అవసరం ఉంది. కేవలం పౌర అణు కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా, వ్యూహాత్మక అణు నిరోధక శక్తి ని మరింత బలోపేతం చేసుకోవడం తక్షణ కర్తవ్యం.

భూమి, గాలి, మరియు నీటి అడుగున నుంచి అణ్వాయుధాలను ప్రయోగించే సామర్థ్యాన్ని కలిగి ఉండటం అత్యవసరం. దీనిలో అత్యంత ముఖ్యమైన భాగమైన అణుశక్తితో నడిచే జలాంతర్గాముల నిర్మాణాన్ని, జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధిని వేగవంతం చేయాలి. ఇది శత్రువుల తొలి దాడి నుంచి తప్పించుకుని, ఎదురుదాడి చేసే సామర్థ్యాన్ని భారతదేశానికి అందిస్తుంది, తద్వారా నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.అగ్ని-5 వంటి మధ్యంతర శ్రేణి క్షిపణులు మరియు బ్రహ్మోస్ వంటి క్రూయిజ్ క్షిపణుల సామర్థ్యాన్ని మెరుగుపరచాలి. అలాగే, హైపర్‌సోనిక్ ఆయుధ సాంకేతికతపై పరిశోధన మరియు అభివృద్ధిని ముమ్మరం చేయాలి, ఇది శత్రువుల గగనతల రక్షణ వ్యవస్థలను ఛేదించడానికి కీలకం.భారత్ అనుసరిస్తున్న 'తొలి వాడకం లేదు' అనే విధానానికి కట్టుబడి ఉన్నప్పటికీ, మారిన భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, ఈ విధానం యొక్క నిబంధనలు మరియు ప్రతిస్పందన వ్యూహాలను రహస్యంగా సమీక్షించుకోవాలి. ముఖ్యంగా పాకిస్థాన్ తన అణ్వాయుధాలను వ్యూహాత్మక ఆయుధాలుగా ఉపయోగిస్తే ప్రతిస్పందన ఎలా ఉండాలనే దానిపై స్పష్టత అవసరం.అమెరికా అణు పరీక్షల పునఃప్రారంభంపై అంతర్జాతీయ వేదికలపై (ఐక్యరాజ్యసమితి వంటివి) తన ఆందోళనను గట్టిగా వ్యక్తం చేయాలి. ప్రపంచ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాల బలోపేతం కోసం మరియు అణ్వాయుధ పోటీని నిరోధించడానికి ఇతర దేశాలతో కలిసి పనిచేయాలి.ఫ్రాన్స్, అమెరికా వంటి వ్యూహాత్మక భాగస్వాములతో అణు సాంకేతికత, భద్రత, మరియు గూఢచార సమాచార పంచుకోవడం కోసం సహకారాన్ని పెంచుకోవాలి. ముఖ్యంగా, చైనా-పాకిస్థాన్‌ల అణు సాంకేతిక సహకారంపై నిరంతరం నిఘా ఉంచాలి.భారత్‌కు పుష్కలంగా ఉన్న థోరియం ఆధారిత మూడో దశ అణు కార్యక్రమం అమలును వేగవంతం చేయాలి. ఇది దీర్ఘకాలంలో యురేనియం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది మరియు దేశ ఇంధన భద్రతను పెంచుతుంది.అణు కార్యక్రమానికి అవసరమైన కీలక సాంకేతికతలు, ముడి పదార్థాలు మరియు రియాక్టర్ల నిర్మాణంలో స్వయం సమృద్ధి సాధించడానికి పరిశోధన మరియు అభివృద్ధిలో పెట్టుబడులను పెంచాలి. అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో ఎదురయ్యే ప్రజా వ్యతిరేకతను తగ్గించడానికి పారదర్శకత మరియు స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా చర్యలను అమలు చేయాలి.ఈ విధంగా, భారతదేశం ఒకవైపు తన అణు నిరోధక శక్తిని పెంచుకుంటూనే, మరోవైపు అంతర్జాతీయ దౌత్యం ద్వారా అణు పోటీని తగ్గించడానికి కృషి చేయాలి.ట్రంప్ వ్యాఖ్యలు మరియు చైనా, పాకిస్తాన్, రష్యా, ఉత్తర కొరియా వంటి దేశాలలో పెరుగుతున్న అణు కార్యకలాపాల నేపథ్యంలో, భారతదేశం తక్షణమే అప్రమత్తమై, సమగ్రమైన వ్యూహాన్ని అనుసరించాలి. శాంతి మరియు స్థిరత్వానికి కట్టుబడి ఉన్నప్పటికీ, సరిహద్దుల్లోని అణు ముప్పును దృష్టిలో ఉంచుకుని భద్రతను బలోపేతం చేసుకోవడం అత్యవసరం. ఈ ప్రపంచ అణు పోటీ వాతావరణంలో, భారత్ తన సొంత అణు సామర్థ్యాల నిర్వహణ, ఆధునికీకరణపై దృష్టి సారించాలి, అదే సమయంలో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాలపై అంతర్జాతీయ వేదికలపై తన గళాన్ని బలంగా వినిపించాలి. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి, దేశం తన రక్షణ మరియు వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని పటిష్టం చేసుకుంటూ, దౌత్య మార్గాల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించడానికి చొరవ తీసుకోవడం పరిస్థితికి అత్యంత కీలకం.



# నకి'లీలలు' ఇంతంత కాదయా

- మొలకల చెరువు, విజయవాడలలోనే కాదు గోవాలోనూ నకిలీ దందాలు
- బ్రాండెడ్ మద్యానికి ధీటుగా లేబుళ్ల తయారీలోనూ నకిలీ లేఖలు
- ఇప్పటికే కదులుతున్న డొంకలతో అరెస్టులు ముమ్మరం
- జోగి బ్రదర్స్ అరెస్టుతో కేసు పరాకాష్ఠకు చేరిన వైనం
- నకిలీ మద్యం గుర్తించేలా సరికొత్త యాప్ తీసుకొచ్చిన ప్రభుత్వం

-ఎం. రామ్ గోపాల్
హైదరాబాద్

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు మోసపూరిత చర్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కలకలం రేపుతున్న నకిలీ మద్యం (కల్తీ లిక్కర్) కేసు జోగి రమేష్ అరెస్టుతో ఆగేటట్టు లేదు. ఎందుకంటే ఈ కేసులో ఏ20 నిందితుడిగా ఉన్న విజయవాడ వ్యాపారి మనోజ్ కొఠారి వైసీపీ ముఖ్య నేతకు బినామీ అని తెలుస్తోంది. జగన్ తో అత్యంత సన్నిహితంగా తిరిగిన మనోజ్ తాడేపల్లి ప్యాలెస్ పెద్దల అండతోనే కల్తీ లిక్కర్ వ్యాపారం చేశాడని జనం చెప్పుకుంటున్నారన్నది కూడా వాస్తవం .

మరొవైపు గోవాలో నకిలీ మద్యం కేంద్రాన్ని సిట్ అధికారులు గుర్తించడంతె పాటు వైసీపీ హయాంలో జనార్ధన్రావుతో కలిసి కేరళకు చెందిన జినేష్ అనే వ్యక్తి గోవాలోఈ కల్తీ లిక్కర్ డంప్ ఏర్పాటు చేసినట్టు వార్తలందుతున్నాయి. ప్రధానంగా గోవా వేదికగా ఉన్న లిక్కర్ కు దేశంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. ధరల విషయంలో కానీ నాణ్యత విషయంలో కానీ పేరెన్నిక గన్నవే అనటంలో సందేహం లేదు. ఈ నమ్మకాన్నే సొమ్ములుగా మార్చుకునే ప్రయత్నం అటు కేరళలోకాన, ఇటు ఏపీలో కానీ జరిగిందన్నది నిజం ఏపీలో పలు జిల్లాలలో నకిలీ మద్యం అమ్మకాలు జరిగినట్టు తెలుస్తుండా అటు సౌత్ గోవా, నార్త్ గోవా, పనాజీ, మార్గావ్లో కల్తీ లిక్కర్ విక్రయాలు జరిపినట్లు కనిపిస్తోంది. . మరోవైపు నకిలీ మద్యం కేసు దర్యాప్తులో పలువురి పాత్రపై ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి.

ఇక ఏపీ పకిలీ మద్యం కేసుకు సంబంధించిన విషయానికి వస్తే... . ప్రస్తుతం నిందితుల సంఖ్య 23కు చేరింది. వీరిని విచారించి, అరెస్టు చేసేందుకు ఎక్సైజ్, సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. నిందితులు అద్దేపల్లి జనార్ధ్రావు, జగన్మోహ్రావులకు వీరు పలురకాలుగా సాయం చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేయటం చెప్పుకోదగ్గది. గత 20 రోజులుగా నకిలీ మద్యం విసయంలో బీరాలు పలుకుతున్న జోగి రమేష్కు అనూహ్యంగా షాకిచ్చారు పోలీసులు ఇప్పటికే జోగి రమేష్, జనార్ధ్రావుల మధ్య సాగిన వాట్సప్ సంభాషణలు, అద్దేపల్లి సోదరులు జోగి రమేష్తో కలిసి ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి కూడా.

అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ విచ్చలవిడిగా వ్యవహరించారు. వైసీపీ హయాంలో యధేచ్ఛగా నకిలీ మద్యం విక్రయించారు. ఎన్ని జిల్లాల్లో వీరి వ్యాపారం సాగిందనేది విచారణలో వెల్లడి కానుంది. తాను చేసిన తప్పుడు వ్యాపారాలను కూటమి ప్రభుత్వానికి అంటించడానికి ఆయన చేసిన కుట్ర.. ఆయన పాత వ్యాపారాలు వెలుగులోకి రానున్నాయి. గతంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడితో పాటు అగ్రిగోల్డ్ స్థలాలను కాజేయడం వరకూ జోగి రమేష్పై పలు కేసులు ఉన్నాయి. కానీ ఆయనను అరెస్టు చేసే వరకూ పోలీసులు వెళ్లలేదు. ఇదే అలుసుగా చేసుకుని ఆయన తన నకిలీ మద్యం వ్యాపారాన్ని కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి వాడుకున్నారు. వైసీపీ హయాంలో నకిలీ మద్యం తయారు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మకిలిని దానికి అంటగట్టేందుకు అద్దేపల్లి జనార్దన్ రావు సోదరుల్ని పావులుగా వాడి జోగి పెద్ద కుట్ర చేశారు. అయితే పోలీసులు తీగ లాగడంతో అసలు విషయం బయటపడిరది. తనను బలిపశువును చేయడంతో అద్దేపల్లి జనార్ధన రావు మొత్తం విషయం బయట పెట్టారన్నది ప్రధాన అంశగా తెలుస్తోంది. . జోగి రమేషే అసలు కుట్రదారు అని వెల్లడించడం గమనార్హం.

నకిలీ మద్యం కేసులో దొరికిపోవడంతో.. జోగి రమేష్ డ్రామాలు ప్రారంభించినట్టే కనిపిసంతోంది. ప్రధానంగా . వైసీపీ అనుకూల మీడియాలో కూర్చుని మేధావుల మని చెప్పుకునేవారి కూడా సవాళ్లు చేయడం ప్రారంభించారు. తర్వాత గుడిలో ప్రమాణం డ్రామా ను జోగి రక్తి కట్టించారు. సిఎం చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ను తనతో పాటు ప్రమాణం చేయాలని సవాళ్లు విసిరారు. చేతిలో ఆకులు పెట్టి దానిలో ప్రమిద ఉంచి కర్పూరం ఉంచిన చేసిన ప్రమాణం సామాజిక మాధ్యమాలలో ట్రోల్ అంశం గా నిలచిందనే చెప్పాలి. దీనికి తోడు కేసును సీబీఐకి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ కూడా వేసిన అవేమీ ఆయనను అరెస్టు నుంచి తప్పించలేకపోయాయి. వైసీపీ హయాంలో కల్తీ లిక్కర్ దందా చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి మసిపుయ్యడానికి కుట్రపన్ని తెగించడం జోగి రమేష్ స్వయంకృతం. అడ్డంగా సాక్ష్యాలతో దొరికిపోవడం విధి. పాత కర్మ అనుభవించేలా పాపం పండిరది. ఇందులో సానుభూతి వెతుక్కుంటేనో.. కులం కార్డు చూపిస్తేనో ప్రజలు జాలి చూపించరు. అయితే జోగి సత్య ప్రమానాలు తనకు నచ్చినట్టు చేసినందునే కొండపై అమ్మవారు ఆగ్రమంచిందని కొందరంటే... అసలు హిందువే కాని జోగి కుటుబం, ప్రతి సోమవారం కాపరి కూటమికి వెళ్తారంటూ మరికొందరు బాంబు పేల్చడం కొంత అయోమయానికి గురిచేస్తోందన్నది నిజం.

ఇక నకిలీ మద్యం రూపకల్పన ఒక తీరైతే... అసలు మద్యం బాటీళ్లకు ధీటుగా సీసాలకు లేబుళ్ల డిజైన్ రూపొందించడం మరో చర్చకు దారి తీసింది. ఇందుకు అనుగునంగానే సిట్ అధికారులు తమ దృష్టి సారించారు. నకిలీ లేఖలతో నిజమైన కంపెనీల పేర్లు వినియోగించి, మద్యం బ్రాండ్లు తమవే అన్న నమ్మకాన్ని కల్పించి లేబుళ్ల ముద్రణ జరిపించినట్లు విచారణలో తేలింది. వీటి ముద్రణ కోసం హైదరాబాద్లోని డిజైనర్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులను మోసం చేశారన్నది సుస్పష్టమైంది. మద్యం తయారీకి అవసరమైన సీసాల తయారీ కోసం కృష్ణా జిల్లా గన్నవరంలోని సూరంపల్లి పారిశ్రామికవాడలో ఉన్న ఫ్యాక్టరీ యజమాని శ్రీనివాసరెడ్డిని (ఏ-11) కూడా ఇదే విధంగా మోసం చేశారు. సీసాల సరఫరా కోసం ఆర్డర్ ఇవ్వగా, జీఎస్టీ లైసెన్స్ వివరాలు ఇవ్వమన్నప్పుడు మరొకరి నంబరును ఉపయోగించారు. అక్కడే ఒంగోలు ప్రాంతానికి చెందిన తాండ్ర రమేష్బాబు 'వర్ధిని ఎడిటింగ్ పాయింట్' పేరుతో ఫొటో స్టూడియో నిర్వహించేవారు. ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి, లేబుల్స్ డిజైన్ చేసే వ్యక్తుల గురించి చర్చ జరిగింది. 2024 నవంబరులో శ్రీనివాసరావు లేబుల్స్ తయారీ కోసం ఆర్డర్ ఇవ్వగా, రమేష్బాబు షేక్ అల్లాబక్ష్ పేరును సూచించారు. అనుమతి లేకుండా లేబుళ్ల ముద్రణ: లేబుల్స్ తయారీకి అనుమతి అవసరమని అల్లాబక్ష్ చెప్పడంతో, శ్రీనివాసరావు నకిలీ లేఖ తెచ్చి అందించారు. అదే ఆధారంగా లేబుల్స్ ముద్రించారు. తయారీకి అడ్వాన్సా శ్రీనివాసరావు రూ.20,000 ఫోన్పే ద్వారా రమేష్బాబుకు పంపారు. రమేష్ తన కమీషన్ తీసుకుని మిగిలిన మొత్తాన్ని అల్లాబక్ష్ ఖాతాకు బదిలీ చేశాడు. శ్రీనివాసరావు పంపిన లిక్కర్ లేబుల్స్ నమూనాలను నకిలీ లేఖలను రమేష్బాబు అల్లాబక్ష్కు అందజేశారు. ఈ లేఖలు నిజమైనవే అని నమ్మిన డిజైనర్ రమేష్బాబు, ముద్రణకారుడు అల్లాబక్ష్ వాటిని ముద్రించారు. అయితే తరువాత శ్రీనివాసరావు నేరుగా అల్లాబక్ష్తోనే లావాదేవీలు ప్రారంభించి, లేబుల్ను తిరిగి డిజైన్ చేయించి బ్యాచ్ నంబర్లు మార్చి ముద్రించారు. హైదరాబాద్లోని లక్డీకాపుల్లో కృష్ణారెడ్డి నిర్వహిస్తున్న శ్రీసాయి ప్రింటర్స్లో ఈ లేబుల్స్ ముద్రించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమాని అనుమతి లేఖ కోరగా, అక్కడ కూడా నకిలీ పత్రం చూపించారని విచారణలో తేలింది. దీంతో ఎక్సైజ్ అధికారులు నకిలీ లేబుల్స్ తయారీ, తప్పుడు పత్రాల వాడకంపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రక్రియలో అనేక ఫోన్పే లావాదేవీలు చోటుచేసు కున్నాయని అధికారులు గుర్తించారు.

లేబుల్స్ డిజైన్, ముద్రణలో సహకరించిన తాండ్ర రమేష్బాబు (ఏ-15), షేక్ అల్లాబక్ష్ (ఏ-16) చివరకు ఎక్సైజ్ పోలీసుల ఎదుట విజయవాడలో లొంగిపోయారు. వారిని విచారించిన అనంతరం, ఈ నెల 27 వరకు రిమాండ్ విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి లెనిన్బాబు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి, వారిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. ఎక్సైజ్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో అనేక కీలక వివరాలు ఉన్నా యని సమాచారం.మద్యం దుకాణాల్లో లెక్కకు మించిన బాటిళ్లు వివిధ రకాల లేబుళ్లతో దర్శనమిస్తుంటాయి. కొన్ని సీసాలు ఆకర్షణీయంగా కనిపించినా అందులో ఉంది నాసి రకమా!, నకిలీ మద్యమా? అనేది ఎవరూ కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం వెలుగుచూసిన నేపథ్యంలో మద్యం బాబులకు గుబులు పట్టుకుంది. ఏది నకిలీ మద్యం ఎలా గుర్తించాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో నకిలీ సరకును ఇట్టే గుర్తుపట్టేలా ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ అందుబాటులోకి తెచ్చింది. . ఈ యాప్ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ ద్వారా దుకాణాల్లో కొనుగోలు చేసిన మద్యం సీసా మూత స్టిక్కర్పై క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే చాలు! తయారీ సంస్థ, బ్యాచ్ నంబర్, ధర, ఏ డిపో నుంచి ఏ దుకాణానికి సరఫరా చేశారో ఇలా మొత్తం సమాచారాన్ని తెలుసుకోవచ్చు. అంతేగాకుండా సమాచారాన్ని సీసా లేబుల్పై పేర్కొన్న వివరాలతోనూ సరిపోల్చుకోవచ్చు. క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి సమాచారం రాకపోతే అది నాసిరకం, కల్తీ మద్యంగా గుర్తించవచ్చు.

రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు ఉండగా ఒక్కో దుకాణంలో నిత్యం సగటున రూ.2 లక్షల విలువైన సరకు విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ బ్రాండ్ విక్రయించకుండా, ఏ దశలోనూ అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసింది.ప్రతి దుకాణం వద్ద మద్యం నిల్వ వివరాలు వెల్లడిస్తూ బోర్డులు ప్రదర్శించాలి. నాసిరకం సరకు, అధిక ధరలకు సంబంధించి ఫిర్యాదులు వస్తే లైసెన్సుదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేల నకిలీ మద్యం విక్రయిస్తున్నారని వినియోగదారులు గుర్తిస్తే వెంటనే 14405 టోల్ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని, బాధ్యులపై 24 గంటల్లో చర్యలు తీసుకుంటామని పశ్చిమ గోదావరి జిల్లా ఎక్సైజ్ శాఖ డీఎం రంగారెడ్డి తెలిపారు. భవిష్యత్తులో దుకాణాల్లోనే ప్రతి సీసాను "ఎక్సైజ్ సురక్ష" యాప్ ద్వారా తనిఖీ చేసి విక్రయించే విధానం అమలులోకి తీసుకురానున్నామని వెల్లడించారు. ఎక్కడో జరిగిన ఘటనలు మార్ఫింగ్ చేస్తూ నకిలీ మద్యం పేరిట సామాజిక మాధ్యమాల్లో వదంతులు, అసత్య ప్రచారాలు చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని ఆబ్కారీ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేశామని స్పష్టం చేశారు.

ఇక ఏపీ నకిలీ మద్యం కేసుకు తోడు అక్రమ మద్యంతో ముడుపుల కేసుకూడా కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. ఇప్పటికే మాజీ ఎంపీలు, మాజీ శాసనసభ్యులతో పాటు పలువురు ఉన్నత అధికారులు, మాజీ సిఎం ఓఎస్డిలుగా వ్యవహరించిన వ్యక్తులు అరెస్టు కావటం ముడుపులు ఏమేరకు అందాయో ఇట్టే చెపుతున్నాయి. మరి రానున్న రోజులలో ఈ రెండు కేసులు పూర్తయితే ఏ మేరకు ప్రజా ధన్యం లూటీ జరిగిందో, ప్రజల ఆరోగ్యాన్ని పనంగా పెట్టి ఎంత సంపాదించారో వెల్లడి కావాల్సి ఉంటుంది. అంతవరకు మనం వేచి చూడాక తప్పదు మరి.

# చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన హార్మన్ ప్రీత్ కౌర్ సేన!

గతంలో 2005,2017 లలో సైతం మన భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ప్రవేశించినప్పటికి ఆస్ట్రేలియా,ఇంగ్లాండ్ జట్ల చేతిలో అన్యూహంగా పరాజయాలను మూటగట్టుకున్న మన టీం ఇండియా ఎట్టకేలకు తన మూడో ప్రయత్నంలో హార్మన్ ప్రీత్ సేన సమిష్టిగా రాణించి 2025 వన్డే వరల్డ్ కప్ ను కైవసం చేసుకోవడం ఎంతైనా హర్షణీయమైన విషయం.పైగా ఈ వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో అత్యంత పటిష్టమైన సౌతాఫ్రికా జట్టును 52 పరుగుల తేడాతో హార్మన్ ప్రీత్ కౌర్ సేన ఓడించి వన్డే వరల్డ్ కప్ ను హస్తగతం చేసుకోవడాన్ని కనులారా వీక్షించిన కోట్లాదిమంది భారత మహిళల క్రికెట్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అంతేకాదు యావత్ భారత జాతి ఈ భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన ఈ అఖండ విజయాన్ని చూసి ఎంతో గర్విస్తున్నది అనే మాట సత్యదూరం కాదు.ఇక ఈ వన్డే ప్రపంచకప్ ఫైనల్లో టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన హార్మన్ ప్రీత్ కౌర్ సేన 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది.ముఖ్యంగా ఓపెనర్ షఫాలీ వర్మ ( 78 బంతుల్లో 87,7 ఫోర్లు,2 సిక్స్ లు ), దీప్తి శర్మ ( 56 బంతుల్లో 58,3 ఫోర్లు,1 సిక్స్ )అర్ధ సెంచరీలు సాధించడం,స్మృతి మంధానా ( 58 బంతుల్లో 45,8 ఫోర్లు ) సైతం విలువైన పరుగులు సాధించడంతో మన భారత మహిళల క్రికెట్ జట్టు 298 పరుగుల ఛాలెంజింగ్ స్కోరును దక్షిణాఫ్రికా జట్టు ముందు ఉంచగలిగింది.ఇక ఆ తర్వాత 298 పరుగుల అత్యంత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా మహిళల జట్టు మన భారత మహిళల క్రికెట్ జట్టు బౌలర్ల దాటికి 45.3 ఓవర్లలో కేవలం 246 పరుగులు మాత్రమే సాధించి 52 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుంది. అదేవాదిరి బ్యాటింగ్ లో విశేషంగా రాణించిన షఫాలీ వర్మ,దీప్తి శర్మలు బౌలింగ్ లో సైతం తమ వాడి,వేడిని ప్రదర్శించి ఇరువురు కలిసి 7 గురు దక్షిణాఫ్రికా బ్యాట్స్ మ్యాన్ లను అవుట్ చేయడంతో ఇక భారత మహిళల క్రికెట్ జట్టు విజయం నల్లేరు మీద నడకే అయ్యింది.అంతేకాదు బ్యాటింగ్ లో 87 పరుగులు,బౌలింగ్లో 2 వికెట్లు సాధించిన షఫాలీ వర్మ కు 'ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్ మ్యాచ్ పురస్కారం,అలాగే బ్యాటింగ్ లో 58 పరుగులు,బౌలింగ్ లో 5 వికెట్లు సాధించిన దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ ' అవార్డు వరించడం ఎంతైనా అభినందనీయం.అన్నింటికి మించి వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీ చరణి తన పదునైన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలింగ్ తో ఈ వన్డే విశ్వకప్ టోర్నీలో 9 మ్యాచ్ లలో 27.64 సగటుతో 14 వికెట్లు పడగొట్టి మరీ భారత మహిళల జట్టు తరపున రెండో అత్యుత్తమ బౌలర్ గా నిలవడమే కాదు ఈ భారత మహిళ క్రికెట్ జట్టు సాధించిన వన్డే విశ్వకప్ లో తన వంతు పాత్రను సైతం అమోఘంగా పోషించడం మన ఆంధ్రప్రదేశ్ వాసులందరికి కూడా ఎంతో గర్వకారణం అనే మాట అక్షర సత్యం.

ఏదిఏమైన ఇంతకాలం అందని ద్రాక్షగా ఊరిస్తూ వస్తున్న ఈ మహిళల వన్డే ప్రపంచకప్ ను ఎట్టకేలకు హార్మన్ ప్రీత్ కౌర్ సేన సమిష్టి కృషితో,ఓ మంచి టీం స్పిరిట్ తో ఇటు బ్యాటింగ్,అటు బౌలింగ్,ఫీల్డింగ్ ఇలా మూడు విభాగాలలో కూడా అత్యద్భుత ప్రతిభ కనబరచి ఓ చిరస్మరణీయమైన, వెలకట్టలేని విజయానికి నాంది పలుకడంతో యావత్ భారతదేశ అశేష,కోట్లాది మంది క్రికెట్ అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి అనే మాట అక్షర సత్యం.అన్నింటికి మించి ముంబైకి చెందిన ఒకప్పటి ఫస్ట్ క్లాస్ క్రికెటర్ 51 ఏళ్ల మజూందార్ మన భారత మహిళల క్రికెట్ జట్టు కోచ్ గా తన బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించడమే కాదు,జట్టును అభేధ్యమైన,ఓ మంచి ప్రతిభావంతమైన జట్టుగా తీర్చిదిద్దడంలో నూటికి నూరుపాళ్ళు సఫలీకృత్యులు అయ్యారు కాబట్టే ఈ అపురూప విజయంతో ఆయన పాత్ర కూడా ఏ మాత్రం తీసివేయలేనిది కూడా.ఏమైనా ఈ అసాధారణ విజయం తర్వాత భారత మహిళల క్రికెట్ టీం కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమే అని,మున్ముందు ఇలాంటి అద్భుత,అమోఘమైన విజయాలను మేమంతా ఓ అలవాటుగా మార్చుకోవాలనుకుంటున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద టోర్నీలలో ఆడవలసి ఉందని,వాటిల్లో సైతం ఇదే దూకుడును,జోరును తమ జట్టు కొనసాగిస్తుందని ఆమె గారు చెప్పడాన్ని బట్టి ఈ అసాధారణ విజయం మన భారత మహిళల క్రికెట్ జట్టులో ఎంతటి జోష్ ను,ఆత్మవిశ్వాసాన్ని నింపిందో మనం ఇట్టే ఊహించవచ్చు.జయ జయహెూ భారత మహిళల క్రికెట్ జట్టు! హ్యాట్సాఫ్ టూ హార్మన్ ప్రీత్ కౌర్ సేన! జైహింద్! మేరా హిందూస్తాన్ మహాన్!

- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660



# కేరళ స్ఫూర్తి ... భారత్ కి కొత్త దిశ!

- పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించామని సిఎం అధికారిక ప్రకటన
- ఆర్థికంగా, సామాజికంగా ఈ అద్భుతమైన విజయం సాధించిన కేరళ
- ఉన్నత స్థాయి అభివృద్ధి బలమైన సామాజిక న్యాయ వ్యవస్థకు గట్టి నిదర్శనం
- 2021 లో ప్రారంభించిన 'తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్ట్' కృషితోనే సాధ్యం
- ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన చేసామన్న సర్కారు ఉన్నత స్థాయి

తేజస్వి
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

ఈ లోతట్టు ప్రాంతాలు నీటి కొరత, నాణ్యత లేని భూములు మరియు పెరుగుతున్న వ్యవసాయ సంక్షోభం కారణంగా వెనుకబడి ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సరిపడా పారిశ్రామికీకరణ లేకపోవడంతో, ఉపాధి అవకాశాల కోసం యువత పట్టణ కేంద్రాలకు వలస వెళ్లక తప్పడం లేదు. రాష్ట్ర స్థాయిలో అక్షరాస్యత మరియు ఆరోగ్య సూచికలు మెరుగ్గా ఉన్నప్పటికీ, మారుమూల గ్రామాలు మరియు గిరిజన ప్రాంతాలు ఇప్పటికీ ప్రాథమిక విద్య మరియు ఆరోగ్య సదుపాయాల కొరతతో బాధపడుతూ, అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోతున్నాయి.ఈ ప్రాంతీయ అసమానతలు భారతదేశంలో సమ్మిళిత వృద్ధి ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి. ఆర్థిక వృద్ధి యొక్క ప్రయోజనాలు అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలకు చేరినప్పుడే, పేదరికం నుండి పూర్తిగా విముక్తి పొంది, స్థిరమైన మరియు బలంగా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించగలుగుతుంది.


భారతదేశ ఆర్థిక మరియు సామాజిక అసమానతల చర్చలో, కేంద్రపాలిత ప్రాంతాలు ఎదుర్కొంటున్న సవాళ్లు తరచుగా ప్రత్యేకంగా పరిగణించవలసి ఉంటుంది. ఈ ప్రాంతాలు భౌగోళికంగా, జనాభా పరంగా మరియు పరిపాలనా పరంగా విభిన్నంగా ఉంటాయి. ఢిల్లీ లేదా చండీగఢ్ వంటివి అధిక తలసరి ఆదాయం, పట్టణ మౌలిక సదుపాయాలతో ఆర్థికంగా ముందున్నా, అండమాన్ నికోబార్ లేదా లక్షద్వీప్ వంటి దీవుల సమూహాలు తమదైన ప్రత్యేక సమస్యలతో పోరాడుతున్నాయి. ఈ దీవుల ప్రధాన సమస్య భౌగోళిక ఒంటరితనం. రవాణా, కమ్యూనికేషన్, మరియు వస్తువుల సరఫరా చాలా ఖర్చుతో కూడుకున్నవి మరియు సమయం తీసుకుంటాయి. దీనివల్ల ఇక్కడ పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం కాదు, ఉపాధి అవకాశాలు పరిమితమై, స్థానికులు ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు లేదా పర్యాటక రంగంపై ఆధారపడవలసి వస్తుంది. అలాగే, పారిశ్రామికీకరణ చేయాలనుకున్నా, బలహీనమైన రవాణా మౌలిక సదుపాయాలు మరియు పరిమిత వనరుల లభ్యత జీడీపీ వృద్ధిని పరిమితం చేస్తాయి.

మరో ప్రధాన సమస్య పరిపాలనా స్వయంప్రతిపత్తి లేకపోవడం. పుదుచ్చేరి, ఢిల్లీ వంటి చోట్ల శాసనసభలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం యొక్క జోక్యం ఎక్కువగా ఉండటం వలన స్థానిక ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆర్థిక నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయి. ఇది సంక్షేమ పథకాల అమలులో మరియు దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల ప్రణాళికల్లో ఆలస్యానికి, వైఫల్యాలకు దారితీస్తుంది. దీనికి అదనంగా, డామన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ వంటి ప్రాంతాలు చిన్నవి కావడంతో, వాటి ఆర్థిక వ్యవస్థలు పక్కనే ఉన్న పెద్ద రాష్ట్రాలపై ఆధార పడి ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు కేంద్రీకృతం కాకపోవడం వల్ల, స్థానిక యువతకు మెరుగైన విద్య మరియు ఉపాధి అవకాశాలు లభించక, మెరుగైన జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లవలసి వస్తుంది. చివరగా, ప్రకృతి వనరులు మరియు పర్యావరణపరమైన సున్నితత్వం ఉన్న ప్రాంతాలలో (దీవులు), స్థిరమైన అభివృద్ధి సాధించడం ఒక పెద్ద సవాలుగా మిగులుతోంది. ఈ కారణాలన్నీ కేంద్రపాలిత ప్రాంతాల స్థానిక సమస్యలకు అనుగుణంగా ప్రత్యేకమైన, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు అవసరమని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశంలో ఆర్థిక అసమానతలకు అద్దం పడుతున్న ఉత్తర రాష్ట్రాలు మరియు మౌలిక సదుపాయాల కొరతతో బాధపడుతున్న కేంద్రపాలిత ప్రాంతా లు కేరళ సాధించిన సామాజిక అభివృద్ధి విజయాల నుండి ఎన్నో విలువైన పాఠాలను నేర్చుకోవచ్చు. కేరళ మోడల్ యొక్క ప్రధాన లక్ష్యం స్థూల జాతీయో త్పత్తి వృద్ధి కంటే మానవ అభివృద్ధి సూచికలు మెరుగుపరచడం. ఇది ఇతర ప్రాంతాలకు, ఆర్థిక వృద్ధికి సామాజిక న్యాయం మరియు మానవ అభివృద్ధిని పునాదిగా చూడటం ద్వారా దీర్ఘకాలిక, స్థిరమైన వృద్ధిని సాధించవచ్చని నిరూపించింది. ఈ విజయానికి మూలం ప్రధానంగా విద్య, ఆరోగ్య రంగాలకు బడ్జెట్లో సింహభాగాన్ని కేటాయించడంలో ఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి అధిక జనాభా గల రాష్ట్రాలలో పేదరికం తగ్గాలంటే, కేరళ మాదిరిగా ప్రభుత్వాలు నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నిరంతర పెట్టుబడి పెట్టాలి. దీని ద్వారా అక్షరాస్యత, ఆరోగ్య సూచికలు మెరుగుపడతాయి, కార్మిక శక్తి యొక్క ఉత్పాదకత పెరుగుతుంది, ఇది చివరికి పారిశ్రామిక, సేవల ంగాలకు నైపుణ్యం గల కార్మికులను సృష్టించడానికి తోడ్పడుతుంది.కేరళ మోడల్ యొక్క మరొక కీలకమైన అంశం అధికార వికేంద్రీకరణ మరి యు ప్రజా భాగస్వామ్యం. ఇక్కడ స్థానిక సంస్థలు (పంచాయతీలు) అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పంచాయతీలు, మునిసిపాలి టీలకు నిధులు మరియు అధికారాలను బదిలీ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి. దీనివల్ల స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు రూపొందుతాయి, నిధుల దుర్వినియోగం తగ్గి, అభివృద్ధి ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయి. ఉదాహరణకు, ఢిల్లీ లేదా చండీగఢ్ వంటి కేంద్ర పాలిత ప్రాంతాల్లో, స్థానిక సంస్థలకు మరిన్ని ఆర్థిక అధికారాలు ఇవ్వడం ద్వారా, పట్టణ మౌలిక సదుపాయాల సమస్యలను త్వరితగతిన పరిష్క రించవచ్చు. అలాగే, వలస కార్మికులకు సామాజిక భద్రతా వలయం కల్పించ డంలో కేరళ విధానం చాలా కీలకం. ఇతర రాష్ట్రాలు వలస కార్మికులకు సరైన వేతనాలు, ఆరోగ్య బీమా మరియు నివాస వసతి కల్పించేలా చట్టాలను పటిష్టం చేయడం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించాలి. అండమాన్ నికోబార్ లేదా లక్షద్వీప్ వంటి కేంద్రపాలిత దీవులకు కేరళ మోడల్ యొక్క పర్యాటక రంగంపై ఆధారపడిన అభివృద్ధి వ్యూహం ఒక మార్గదర్శి కావచ్చు. అయితే, ఈప్రాంతాలు పర్యావరణ సున్నితత్వాన్ని పరిరక్షి స్తూ, స్థానికుల భాగస్వామ్యంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి. అలాగే, భౌగో ళిక ఒంటరితనాన్ని అధిగమించడానికి, సాంకేతికత మరియు అంతర్జాల కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలి. స్థిరమైన అభివృద్ధి సాధించడానికి, కేరళ నమూనాను పూర్తిగా కాపీ చేయకుండా, ఆయా ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవడం అవసరం. ఈ తరహా సమ్మిళిత విధానాలు అమలు చేస్తేనే, భారతదేశం మరింత బలమైన మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారినప్పుడు, ఆ విజయాన్ని దేశంలోని ప్రతి పౌరుడు సమానంగా అనుభవించగలుగుతాడు.

కేరళ అభివృద్ధి నమూనా నుండి నేర్చుకున్న పాఠాలను -%ముఖ్యంగా మానవ మూలధనంపై పెట్టుబడి, అధికార వికేంద్రీకరణ, మరియు సామాజిక భద్రత - ఉత్తర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు తమ ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకుని అమలు చేస్తే, భారతదేశం యొక్క వృద్ధి కేవలం స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) సంఖ్యలలోనే కాకుండా, ప్రతి పౌరుడి జీవన నాణ్యతలోనూ ప్రతిబింబిస్తుంది. ఆర్థిక అసమానతలను, ప్రాంతీయ పేదరికాన్ని నిర్మూలించడం ద్వారానే మనం స్థిరమైన, సమ్మిళిత వృద్ధిని సాధించగలుగుతాం. అప్పుడే భారతదేశం కేవలం ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా, మానవ అభివృద్ధిలోనూ ప్రపంచ అగ్రగామిగా నిలిచి, అభివృద్ధి చెందిన దేశంగా తన లక్ష్యాన్ని చేరుకోగలు గుతుంది. ఈ సామాజిక పునాది లేకుండా, కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే భారతదేశాన్ని ఎప్పటికీ "అభివృద్ధి చెందుతున్న" దేశాల జాబితా నుండి "అభివృద్ధి చెందిన దేశాల" జాబితాలో ఉంచుతుంది.

# బిజినెస్

## ప్రజలు వినియోగించే గూగుల్ "వేర్ ఈజ్ మై ట్రైన్" యాప్.. ఇకపై అందుబాటులోకి ఐఓఎస్ యూజర్లకు..




గూగుల్ సంస్థ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన "వేర్ ఈజ్ మై ట్రైన్" యాప్‌ను ఐఫోన్ వినియోగదారుల కోసం విడుదల చేసింది. ఈ యాప్ రియల్‌టైమ్ ట్రైన్ లొకేషన్, అంచనా సమయాలు మరియు రైలు షెడ్యూల్‌లను తక్షణమే అందిస్తుంది. ఆండ్రాయిడ్ వినియోగదారులలో ఇప్పటికే మిలియన్ల మందికి విశ్వాసం పొందిన ఈ యాప్ ఇప్పుడు ఐఫోన్ వినియోగదారులకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ %iOS% వెర్షన్ ప్రత్యేకంగా భారతీయ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడింది. వినియోగదారులు ఆఫ్‌లైన్‌లో కూడా రైలు షెడ్యూల్‌లను తెలుసుకోవచ్చు. ఎల్లప్పుడూ అప్‌డేట్ అయిన ప్లాట్‌ఫామ్ నంబర్లు, తక్కువ డేటా మరియు బ్యాటరీ వినియోగంతో యాప్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుంది. తక్కువ కాంతి వాతావరణంలో డార్క్ మోడ్ ద్వారా కళ్లకు సౌకర్యం కల్పిస్తుంది. గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి ప్రకారం, ఈ యాప్ వినియోగదారుల ప్రయాణాలను సులభతరం చేయడం మాత్రమే కాక, వారికి మనశ్శాంతిని కూడా అందిస్తుంది. భారతదేశం అంతటా మరింత మంది ప్రజలకు రైలు ప్రయాణాన్ని సులభతరం చేయడానికి ఈ ఆవిష్కరణ ముఖ్యంగా తోడ్పడుతుంది. ఈ యాప్ దేశవ్యాప్తంగా అత్యుత్తమ ట్రావెల్ యాప్‌లలో త్వరగా తన స్థానాన్ని సంపాదించుకుంది.

ఐఓఎస్‌లోని "వేర్ ఈజ్ మై ట్రైన్" అప్లికేషన్ కీలక లక్షణాలు:

లైవ్ ట్రైన్ ట్రాకింగ్: రైలు యొక్క కచ్చితమైన స్థానాన్ని రియల్-టైమ్‌లో తక్షణమే తెలుసుకోండి. అంతేకాకుండా, అంచనా వేసిన రాక సమయాలు, రైలు ఆలస్యం గురించిన సమాచారాన్ని కూడా మీరు కచ్చితంగా పొందవచ్చు. ఆఫ్‌లైన్‌లో పనిచేసే సౌకర్యం: ఇంటర్నెట్ కనెక్షన్ లేదా జీపీఎస్ అవసరం లేకుండానే పూర్తి రైలు షెడ్యూల్‌లు, స్టేషన్ల జాబితాలు మరియు మార్గాల సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. ప్లాట్‌ఫామ్ నంబర్లు: సరైన, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయబడిన ప్లాట్‌ఫామ్ నంబర్లను అందించడం ద్వారా, ప్రయాణికులు రైలు ఎక్కే ప్రక్రియను చాలా సులభతరం చేయవచ్చు. తక్కువ డేటా మరియు బ్యాటరీ వినియోగం: ఈ అప్లికేషన్ మొబైల్ వనరులపై తక్కువ భారం పడేలా ప్రత్యేకంగా ఆప్టిమైజ్ చేయబడింది.

## తాజ్‌జీవీకే హోటల్స్ రెండో త్రైమాసిక ఫలితాలు వెలువడ్డాయి

హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రం కలిగిన తాజ్‌జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ సంస్థ 2025–26 ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికం మరియు అర్ధవార్షిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో సంస్థ రూ.109 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసి, 12 శాతం ఈబిట్డా వృద్ధితో 33 శాతం మార్జిన్ సాధించింది. పన్నుల అనంతర లాభం రూ.23.5 కోట్లుగా ఉంది. మొత్తం అర్ధవార్షికంగా సంస్థ రూ.60 కోట్ల లాభాన్ని, 37 శాతం ఈబిట్డా మార్జిన్‌తో సాధించింది. సంస్థ అధ్యక్షుడు డా.జీవీకే రెడ్డి మాట్లాడుతూ, సంవత్సరం రెండో భాగంలో కూడా బలమైన డిమాండ్ కొనసాగుతుందని తెలిపారు. బెంగళూరులో యెలహంకా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 256 గదుల తాజ్ హోటల్ త్వరలో ప్రారంభం కానుందని వెల్లడించారు. గ్రీన్‌వుడ్స్ ప్యాలేస్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంయుక్త సంస్థ నిర్వహిస్తున్న తాజ్ సాంటాక్రూజ్ ముంబై హోటల్ రూ.50 కోట్ల ఆదాయం, రూ.18 కోట్ల ఈబిట్డా తో త్రైమాసిక ఫలితాలు సాధించింది. భారత హోటల్ సంస్థ ఐహెచ్‌సిఎల్‌కు చెందిన తాజ్ బ్రాండ్ భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన బ్రాండ్‌గా, ప్రపంచ స్థాయిలో అగ్రస్థాయి హోటల్ బ్రాండ్‌గా బ్రాండ్ ఫైనాన్స్ యుకె గుర్తింపు ఇచ్చింది. తాజ్‌జీవీకేకు తాజ్ బ్రాండ్ కింద ఐదు హోటళ్లు ఉన్నాయి.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ సులైమానియా విమాన సేవలు పునఃప్రారంభం



ప్రపంచంలో అత్యధిక దేశాలకు విమాన సేవలు అందించే టర్కిష్ ఎయిర్‌లైన్స్, 2023 ఏప్రిల్‌లో నిలిపివేసిన ఇస్తాంబుల్%–%సులైమానియా విమానాలను తిరిగి ప్రారంభించింది. ఇప్పటికే బగ్దాద్, బాస్రా, ఎర్బిల్, కిర్కుక్, నజాఫ్ నగరాలకు సేవలు అందిస్తున్న ఈ జాతీయ వాహక సంస్థ, ఇప్పుడు ఇరాక్‌లో ఆరు ప్రధాన నగరాలను ప్రపంచంతో కలుపుతోంది. 2025 నవంబర్ 2 నుండి ఇస్తాంబుల్ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు సులైమానియా అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య వారానికి నాలుగు సార్లు ం సోమవారం, గురువారం, శుక్రవారం, ఆదివారం రోజుల్లో విమానాలు నడపనున్నారు. 2026 మార్చి 27 నుండి ఈ సర్వీసులు రోజువారీగా పెంచబడతాయి. సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ అహ్మెత్ బోలాత్ మాట్లాడుతూ, సాంస్కృతికంగా సమృద్ధిగా ఉన్న సులైమానియాను టర్కిష్ ఎయిర్‌లైన్స్ సౌకర్యం మరియు ఆతిథ్యంతో ప్రపంచానికి మళ్లీ అనుసంధానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ మార్గం టర్కీ మరియు ఇరాక్ మధ్య వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ప్రయాణికులు ఇస్తాంబుల్%–%సులైమానియా మధ్య కేవలం 325 అమెరికన్ డాలర్లకు ప్రయాణించే అవకాశం పొందుతారు, తద్వారా 131 దేశాలలోని 355 గమ్యస్థానాలకు విస్తరించిన టర్కిష్ ఎయిర్‌లైన్స్ గ్లోబల్ నెట్‌వర్క్‌ను అనుభవించగలరు.

## రిలయన్స్ జనరల్ కొత్త ష్యూరిటీ బిడ్ బాండ్ ప్రారంభం

ముంబైలో రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ "ష్యూరిటీ ఇన్సూరెన్స్ బిడ్ బాండ్" అనే కొత్త ఉత్పత్తిని ప్రకటించింది. ఇది బ్యాంక్ గ్యారంటీలకు ప్రత్యామ్నాయంగా తక్కువ మూలధనంతో, వేగవంతంగా, ఎలాంటి తాకట్టు అవసరం లేకుండా కాంట్రాక్టర్లకు ప్రాజెక్ట్ బిడ్డింగ్‌లో సహకరించే వినూత్న పరిష్కారంగా నిలుస్తోంది. కాంట్రాక్టర్, ప్రాజెక్ట్ యజమాని మరియు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ మధ్య జరిగే ఈ త్రైపాక్షిక ఒప్పందం కాంట్రాక్టర్ బిడ్ షరతులను పాటించి, కాంట్రాక్ట్ అమలు చేయడాన్ని హామీ ఇస్తుంది. సంస్థ సీఈఓ రాకేష్ జైన్ మాట్లాడుతూ, ఈ ఉత్పత్తి భారత కాంట్రాక్టర్లకు బ్యాంక్ గ్యారంటీలపై ఆధారాన్ని తగ్గించి, వర్కింగ్ క్యాపిటల్‌ను స్వేచ్ఛగా ఉపయోగించుకునే అవకాశం ఇస్తుందని, వ్యాపార సౌలభ్యాన్ని పెంచి, మౌలిక వసతుల అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. రహదారులు, వంతెనలు, హైవేలు వంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, పునరుత్పాదక ఇంధన రంగం, ట్రాన్స్మిషన్, ఈపీసీ ఒప్పందాలు, ప్రభుత్వ టెండర్లు వంటి విభాగాలు ఈ బిడ్ బాండ్ ద్వారా సమయపాలన, ఆర్థిక సౌలభ్యం, పారదర్శకతను పొందగలవు. ఈ కొత్త పరిష్కారం ద్వారా రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ భారత కాంట్రాక్టర్లకు ఆర్థిక చాతుర్యాన్ని అందించడమే కాకుండా, దేశ మౌలిక వసతుల వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతోంది.

## అమెరికన్ టూరిస్టర్ నాసిక్ గర్వం ప్రపంచానికి అంకితం




ముంబైలో ప్రకటించిన "మేడ్ ఇన్ నాసిక్, ఫర్ ద వరల్డ్" ప్రచారంతో అమెరికన్ టూరిస్టర్ తన బ్రాండ్ వెనుక ఉన్న నాసిక్ నగరాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. నాసిక్‌లో ఉన్న సంస్థ యొక్క అతి పెద్ద ఫ్యాక్టరీలో నైపుణ్యం, కళ, కృషి కలిసి ప్రతి ఉత్పత్తిని ప్రపంచ స్థాయిలో నిలబెడుతున్నాయి. ఈ టెలివిజన్ ప్రచార చిత్రం నాసిక్ కార్మికుల దృష్టికోణంలో రూపొందించబడింది, నగరంలోని నదీతీరాలు, బజార్లు, ఢోల తాళాలు, పైఠాణి అందాలు వంటి సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తూ నాసిక్ ఆత్మను చూపిస్తుంది. ప్రతీ కార్మికుడు తన నైపుణ్యం, అభిరుచి, శ్రమతో ప్రతీ బ్యాగ్‌ను ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది వినియోగదారుల ప్రయాణానికి సిద్ధం చేస్తారు. సుమారు 25,000 కుటుంబాలు ఈ బ్రాండ్‌తో అనుబంధంగా ఉండగా, ఇది నాసిక్ సమాజం మొత్తం గర్వించదగ్గ కృషిగా నిలుస్తోంది. సంవత్సరానికి 60 లక్షలకుపైగా ఉత్పత్తులు తయారవుతున్న ఈ ఫ్యాక్టరీ సమ్సోనైట్‌కి చెందిన ఇతర బ్రాండ్లను కూడా తయారు చేస్తూ, భారతీయ నైపుణ్యాన్ని గ్లోబల్ ట్రావెల్ స్వప్నాలతో కలిపే కేంద్రంగా నిలిచింది. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుశ్రీ టైన్వాలా మాట్లాడుతూ, "అమెరికన్ టూరిస్టర్ కేవలం లగేజ్ కాదు, ఇది నాసిక్ నైపుణ్యం ప్రపంచాన్ని ముందుకు నడిపించే గర్వ చిహ్నం" అని పేర్కొన్నారు. దేవాలయాలు, సంగీతం, సినిమా వారసత్వానికి ప్రసిద్ధి చెందిన నాసిక్ ఇప్పుడు ప్రపంచ ప్రయాణానికి శక్తినిస్తూ, "నాసిక్ కదిలితే ప్రపంచం కదులుతుంది" అనే భావనను ప్రతిబింబిస్తోంది.

## సామ్‌సంగ్ వాలెట్‌లో కొత్త డిజిటల్ చెల్లింపు విప్లవం




గురుగ్రామ్‌లో సామ్‌సంగ్ ఇండియా తన సామ్‌సంగ్ వాలెట్‌కు విప్లవాత్మక ఫీచర్లను ప్రకటించింది, ఇవి డిజిటల్ చెల్లింపుల విధానాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తున్నాయి. యూపీఐ ఆన్‌బోర్డింగ్‌ను కొత్త గెలాక్సీ డివైస్ సెటప్‌లోనే సమీకరించడం ద్వారా సామ్‌సంగ్ యూజర్లు తమ ఫోన్ ఆన్ చేసిన వెంటనే చెల్లింపులకు సిద్ధంగా ఉండగలరు, దీని ద్వారా భారత్‌లో యూపీఐ వినియోగం వేగంగా పెరుగుతుంది. పిన్ అవసరం లేకుండా ఫింగర్‌ప్రింట్ లేదా ముఖ గుర్తింపుతో బయోమెట్రిక్ ఆథెంటికేషన్ సౌకర్యం అందించబడింది, ఇది భద్రతను పెంచడంతో పాటు వినియోగదారులకు అత్యధిక సౌలభ్యాన్ని ఇస్తుంది. అంతేకాకుండా, సామ్‌సంగ్ వాలెట్‌లో నిల్వ ఉన్న క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయోగించి ప్రధాన ఆన్‌లైన్ వ్యాపారుల్లో నేరుగా చెల్లింపులు చేసే సదుపాయం కూడా అందుబాటులోకి రానుంది. అంతర్జాతీయ ప్రయాణికుల కోసం ఫారెక్స్ కార్డులతో ట్యాప్ అండ్ పే సేవను వుఎస్ఎఫ్ఎక్స్ గ్లోబల్ పే భాగస్వామ్యంతో ప్రారంభించింది, అలాగే ఎ.యు. బ్యాంక్ కార్డులను కూడా తన నెట్‌వర్క్‌లో చేర్చింది. సామ్‌సంగ్ ఇండియా సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది మాట్లాడుతూ, "ఈ కొత్త ఫీచర్లతో సామ్‌సంగ్ వాలెట్ కేవలం డిజిటల్ వాలెట్ మాత్రమే కాదు, డిజిటల్ జీవనానికి భద్రతాత్మక గేట్వేగా మారింది" అని తెలిపారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్ స్టాక్స్ సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్ల మేర క్షీణించగా.. నిఫ్టీ 25,600 స్థాయికంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఈ ఉదయం 84,000.64 పాయింట్ల (క్రితం ముగింపు 83,978.49) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,412.77 – 84,068.01 మధ్య కదలాడింది. చివరికి 519 పాయింట్లు నష్టపోయి 83,459.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 165.70 పాయింట్లు తగ్గి 25,597.65కి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.66గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్ గ్రిడ్, ఎటెర్నల్, టీఎంపీవీ, టాటా స్టీల్, మారుతీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3994 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.


# నోబెల్ డైలాగ్ 2025 భారతీయ యువతకు ప్రేరణ



నోబెల్ ప్రైజ్ డైలాగ్ 2025, టాటా ట్రస్ట్స్ తో ప్రత్యేక భాగస్వామ్యంతో, బెంగుళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జరగింది. ఈ కార్యక్రమంలో నోబెల్ లాయూరేయేట్లు, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశీలకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. 'మనం కోరుకునే భవిష్యత్తు' అనే అంశంపై సుదూర చర్చలు, జ్ఞానం, సమానత్వం, స్థిరత్వం మరియు ఆశాపూర్వక సంకల్పాలను ప్రేరేపించాయి. టాటా ట్రస్ట్స్ సీఈఓ సిద్ధార్థ్ శర్మ చెప్పారు, భారతదేశ మేధోశక్తి ప్రజలలోనే ఉంది. యువతను శక్తివంతం చేసి, ప్రజలకు అత్యవసరమైన సమస్యలను పరిష్కరించే సమాజాన్ని నిర్మించడానికి జ్ఞానాన్ని ఉపయోగించాలి. నోబెల్ ప్రైజ్ అవుట్రీచ్ తో భాగస్వామ్యం, ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఒక ప్రామాణిక మార్గం అని ఆయన అభిప్రాయపడ్డారు. నోబెల్ లాయూరేయేట్ డేవిడ్ మాక్మిల్లన్, ఆర్గనోకాటలిసిస్ పై మాట్లాడుతూ, పెద్ద ఆలోచనల శక్తిని వివరించారు. భారతదేశం యొక్క ప్రగతిశీల ఆశయాలను చూసి ఆయన ఆకట్టుకున్నారు. జేమ్స్ రాబిన్సన్, సమాజాల అభివృద్ధి కోసం భావనల మార్పిడి అవసరాన్ని చెప్పారు. యువతకు భవిష్యత్తును పునరావిష్కరించుకునే అవకాశాన్ని ఇవ్వాలన్నది టొలుల్లా ఒని అభిప్రాయం.

వైద్య శాస్త్రవేత్త గగన్దీప్ కాంగ్, ప్రపంచ ఆరోగ్య సమస్యల పరిష్కారాలపై వివరించారు. మాక్మిల్లన్, కాంగ్, కుశ్ పర్మార్ చర్చలో శాస్త్రం, సాంకేతికత ద్వారా మానవతకు మరియు పర్యావరణానికి ప్రయోజనం చర్చించబడింది. హన్నా స్టార్నే, పరస్పర జ్ఞాన మార్పిడి, సవాళ్లను ఎదుర్కోవడం ద్వారా మార్పును సృష్టించగలమని ఉద్దేశించారు. కార్యక్రమంలో బాలల కలలతో సృష్టించిన పారాగ్ ఆర్ట్ వాల్ ప్రదర్శన, సంగీత కళాకారులు ల. సుబ్రమణ్యం, కవిత కృష్ణమూర్తి ప్రదర్శనలు భారతీయ కళాసంపదను ప్రతిబింబించాయి.

# మేక్ మై ట్రిప్ 'ట్రావెల్ కా ముహూరత్' విజయం




మేక్ మై ట్రిప్ ప్రారంభించిన 'ట్రావెల్ కా ముహూరత్'(అక్టోబర్ 29%–%నవంబర్ 03) ఆరు రోజుల ట్రెండ్స్ ప్రకారం, ప్రయాణికులు ముందస్తు విమానాలు బుక్ చేసుకోవడం, విస్తృత గమ్యస్థానాలను అన్వేషించడం, ప్రీమియం నివాసాలను ఎంచుకోవడం వంటి అలవాట్లను చూపిస్తున్నారు. సంవత్సరం చివరి విమానాల బుకింగ్‌లు గడచిన కేటగిరీకి సరియైన సూచికగా ఉన్నప్పటికీ, నివాసాల బుకింగ్‌లు తర్వాతి దశలో ఎక్కువగా ఉంటాయి. ప్రీమియం ఉంటాడు మరియు విభిన్న కేటగిరీల విస్తరణ ప్రధానంగా గమనించదగ్గ అంశాలుగా ఉన్నాయి.

మొదటి ఆరు రోజులలో బుకింగ్స్ వైవిధ్యం దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో కనిపించింది. దేశీయంగా ప్రయాణికులు విభిన్న నగరాలకు విమానాలు బుక్ చేసుకున్నారు. అంతర్జాతీయంగా, 115 దేశాల 362 విమానాశ్రయాల్లో 113 ఎయిర్‌లైన్స్ ద్వారా విమానాలు బుక్ అయ్యాయి. నివాసాల విషయానికి వస్తే, అంతర్జాతీయంగా 834 నగరాల్లో 7,911 ప్రత్యేక స్థలాలు బుక్ అయ్యాయి, దేశీయంగా 1,441 భారతీయ నగరాల్లో 40,038 ప్రత్యేక స్థలాలు బుక్ అయ్యాయి, వీటిలో 603 స్థలాలు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలంలో మొదటిసారి బుక్ అయ్యాయి.

ప్రీమియం ఉంటాడు ప్రధాన ధోరణిగా కొనసాగినప్పటికీ, ప్రయాణికులు విలువ కోసం జాగ్రత్తగా ఉండటం కొనసాగించారు. దేశీయ హోటల్స్‌లో ప్రతి మూడవ బుకింగ్ 4- లేదా 5-స్టార్ హోటల్‌కు, అంతర్జాతీయంగా 64.5% బుకింగ్స్ 4- లేదా 5-స్టార్ ఉంటాడు. దేశీయంగా 96% బుకర్స్ డిస్కౌంట్ కూపన్లను ఉపయోగించి, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, యాక్సిస్ బ్యాంక్‌ల ఆఫర్లు, వీసా మరియు రుపే భాగస్వామ్యాలను పొందారు. గోవా, జైపూర్, ఉదయపూర్, లొనావాలా ప్రధానంగా దేశీయ ఫ్రెజర్ గమ్యస్థానాలుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా, దుబాయ్, పటాయ, బ్యాంకాక్, ఫుకెట్, సింగపూర్, కౌలాలంపూర్, బాలి, లండన్, క్రాబి, లాంగ్‌కావీ అత్యధికంగా బుక్ అయ్యాయి.

సమయానికి ప్రత్యేక ఆఫర్లు మరియు పరిమిత ఇన్‌స్టోరీ డీల్స్ కూడా ప్రయాణికుల చేరికను ప్రేరేపించాయి. ప్రతి రోజు సాయంత్రం 6:00%–%రాత్రి 9:00 మధ్య లైట్నింగ్ డ్రాప్‌లు అత్యధిక పాల్గొనడం సాధించాయి. మేక్ మై ట్రిప్ వ్యవస్థాపకులు రజేష్ మాగో, "ప్రారంభ దశలోనే ప్రయాణికులు ముందస్తుగా బుకింగ్ చేయడం, చింతనాత్మక ఎంపికలు చేయడం సానుకూల సంకేతం.

ఈ కార్యక్రమం ద్వారా ప్రణాళిక, విలువ, మరియు డిమాండ్ అంచనా ప్రకారం ప్రయోజనం అందించే ప్లాట్‌ఫాం రూపొందించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ ప్రచారం నవంబర్ మొత్తం కొనసాగనుంది.

# క్రికెట్ విరామంలో సౌరభం, కోకా-కోలా స్ఫూర్తి



నవీ ముంబైలో జరిగిన ఐసిసి మహిళల క్రికెట్ వరల్డ్ కప్ సెమీఫైనల్‌లో కోకా–కోలా హాఫ్‌టైమ్ క్యాంపెయిన్ ప్రేక్షకులను కొత్త ఉత్సాహంతో సుసంభరించింది. మ్యాచ్ విరామ సమయంలో పాటలు, సంగీతం, ప్రేరణతో స్టేడియంలో ఉల్లాసం లేచింది. కోక్ స్టూడియో భారత్ సంగీతం, చల్లటి కోకా–కోలా ఫిజ్ తో హాఫ్‌టైమ్ పర్వం మ్యాచ్‌తో సమానంగా ఉల్లాసభరితంగా మారింది.

అదిత్య గాధవి హాఫ్‌టైమ్‌లో కేంద్రంగా ఖలసి మరియు మీఠా ఖారా పాటలను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులై చేశారు. కోక్ స్టూడియో భారత్, భారతీయ ప్రాంతీయ కళను గ్లోబల్ స్టేజీకి చేరవేస్తూ, స్థానిక సంగీతానికి ప్రాముఖ్యత ఇస్తూ, దేశీయ ప్రతిభను ప్రతిబింబిస్తుంది. ఈ వేదిక ద్వారా సంగీతాన్ని ప్రజలకు చేరవేస్తూ, సాంస్కృతిక విలువలను ప్రోత్సహించింది.

అదిత్య గాధవి, ఐసిసి క్రికెట్ వరల్డ్ కప్ వేదికపై ప్రదర్శించటం గొప్ప అవకాశం అని, తన సంగీతాన్ని క్రికెట్ అభిమానులకు చేరవేయడం ఆనందంగా ఉందని చెప్పారు. కోకా–కోలా ఐఎంఎక్స్ నేత శాంతనూ గంగనే, క్రీడ, సంగీతం, సాంస్కృతిక అనుభవాలను సమన్వయం చేయడం ద్వారా ప్రేక్షకుల లోతైన అనుభూతిని సృష్టిస్తున్నారని తెలిపారు. ఐసిసి యొక్క అనురాగ్ దహియ, ఈ భాగస్వామ్యం ద్వారా క్రికెట్ క్రీడను మరింత సమగ్రంగా, ప్రేరణాత్మకంగా, ప్రేక్షకులకు ప్రాసంగికంగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు.

హాఫ్‌టైమ్ ప్రదర్శన స్టేడియంతో పాటు, ప్రసార వీక్షకులకూ చేరింది. బ్లింకిట్ ద్వారా కోక్ ఆఫర్ ద్వారా హాఫ్‌టైమ్ అనుభవం వాస్తవికతగా మారింది. కోకా–కోలా మరియు ఐసిసి మహిళల క్రికెట్ వరల్డ్ కప్ కలసి క్రీడకు కొత్త కొలతను ఇచ్చి, స్కోరు మాత్రమే కాకుండా, సంగీతం, విరామం, అభిమానుల ఉత్సాహంలో కూడా ఆట జీవించేలా చేశాయి.

# 2047 వరకు వికసిత్ భారత్ కోసం ఫిట్‌నెస్ అవసరం




ముంబైలో జరిగిన నేషనల్ ఫిట్‌నెస్ %&% వెల్‌నెస్ కాన్క్లేవ్ 2025లో కేంద్ర యువజన వ్యవహారాలు%&% క్రీడల మంత్రి డా. మన్సుఖ్ మాండవియా ప్రసంగిస్తూ, ఫిట్‌నెస్ ను 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి కీలకంగా పేర్కొన్నారు. ఫిట్‌నెస్, ఆర్థిక అభివృద్ధి మరియు యువత సామర్థ్యాల మధ్య ఉన్న అనుబంధాన్ని ఆయన వివరించారు. రాష్ట్ర క్రీడా ఉపమంత్రి రక్షా నిఖిల్ ఖాడ్సే ఆరోగ్యవంతమైన భారత్ కోసం అందరిని కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కాన్క్లేవ్‌లో రోహిత్ శెట్టి, హర్భజన్ సింగ్, సైనా నెహ్వాల్ తదితర ప్రముఖులను ఫిట్ ఇండియా ఐకాన్‌లుగా సత్కరించారు. ఫిట్ ఇండియా మిషన్ కింద దేశంలోని ఫిట్‌నెస్ ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఫిట్ ఇండియా అంబాసిడర్లుగా కరణ్ ట్యాకర్, విశ్వాస్ పాటిల్, కృష్ణ ప్రకాష్ లను సన్మానిస్తూ ప్రజల్లో ఫిట్‌నెస్ కిరణాన్ని ప్రసారం చేయడం లక్ష్యం అని డా. మాండవియా అన్నారు. ప్రత్యేకంగా, ఫిట్‌నెస్ కేవలం ఆరోగ్యమే కాదు, వ్యాపార మరియు క్రీడా పరిశ్రమలోనూ విస్తృత ప్రభావం చూపుతుందని మంత్రి వివరించారు. సరిగ్గా వ్యాయామం, పోషకాహారం, విశ్రాంతితో దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని, మధ్యతరగతి ప్రజల ఫిట్‌నెస్ ప్రాధాన్యతను పెంచితే దేశ ఆర్థిక వృద్ధి మరింత వేగంగా సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

ప్రసిద్ధులు కూడా ఫిట్‌నెస్ ప్రాధాన్యతను సమర్థించారు. రోహిత్ శెట్టి సోషల్ మీడియా ద్వారా తప్పు ఫిట్‌నెస్ సూచనలను హెచ్చరించగా, సైనా నెహ్వాల్ ఫిట్‌నెస్ క్రీడా సంస్కృతికి కీలకమని, పిల్లలు ఓపికగా శారీరక అభ్యాసంలో పాల్గొనాలి అని సూచించారు. హర్భజన్ సింగ్ ఫిట్‌నెస్ వల్ల భారత క్రికెట్ విజయాలను సాధించగలుగుతుందని, సరిగ్గా తినడం, వ్యాయామం, విశ్రాంతి తీసుకోవడం తేడాను చూపుతుందని ప్రస్తావించారు.


# ప్రో రెజ్లింగ్ లీగ్ 2026: భారత రెజ్లింగ్‌కు అంతర్జాతీయ వేదిక

నవంబర్ 3, 2025: భారత క్రీడా రంగంలో మరో కీలక మలుపు. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ప్రో రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) తిరిగి ప్రారంభమై 2026 జనవరిలో 'ప్రో రెజ్లింగ్ లీగ్ 2026'గా ప్రారంభమవుతోందని ప్రకటించింది. 2019లో చివరిసారిగా నిర్వహించబడిన ఈ లీగ్, భారత రెజ్లర్లకు ప్రపంచ స్థాయి వేదికను అందించడంతో పాటు, ఒలింపిక్ కలలను సాకారం చేయడం, భారత రెజ్లింగ్‌లో మహిళా సామర్థ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ముఖ్య అతిథి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మాట్లాడుతూ, "రెజ్లింగ్ మన వారసత్వం, మన సంస్కృతిలో మిళితమైన క్రీడ. యువ ప్రతిభకు సరైన వేదిక లేకపోవడం గమనించాం. ప్రో రెజ్లింగ్ లీగ్ ఈ లోపాన్ని పూర్తి చేస్తుంది. స్థానిక అఖాడాల నుంచి అంతర్జాతీయ వేదికకు వెళ్ళే మార్గాన్ని అందిస్తుంది" అన్నారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు సంజయ్ కుమార్ సింగ్, "ఐపీఎల్ వంటి ఫ్రాంచైజీ ఆధారిత వేదిక దేశీయ ప్రతిభను వెలికితీస్తుంది. ప్రో రెజ్లింగ్ లీగ్ 2026, ఒలింపిక్స్, ఆసియా క్రీడలు మరియు ఇతర అంతర్జాతీయ పోటీల కోసం యువ రెజ్లర్లను తయారు చేస్తుంది. మహిళా రెజ్లర్లకు సమాన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది" అని తెలిపారు.

లీగ్ అంతర్జాతీయతను కూడా ప్రోత్సహిస్తుంది. రష్యా, కజకిస్తాన్ వంటి దేశాల అగ్రశ్రేణి రెజ్లర్లు భారత ఫ్రాంచైజీలలో పోటీ పడతారు. ఛైర్మన్ దయాన్ ఫరూఖీ ఫ్రాంచైజీ ఆధారిత వ్యవస్థను ఉద్దేశించి పెట్టుబడిదారులు జట్లు సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అఖిల్ గుప్తా, రెజ్లర్లకు ఆర్థిక స్థిరత్వం అందించడమే లక్ష్యమని, వారు కేవలం భారతదేశం కోసం పతకాలు గెలవడంపై దృష్టి పెట్టేలా చూస్తామని వివరించారు.





లీగ్ అంతర్జాతీయతను కూడా ప్రోత్సహిస్తుంది. రష్యా, కజకిస్తాన్ వంటి దేశాల అగ్రశ్రేణి రెజ్లర్లు భారత ఫ్రాంచైజీలలో పోటీ పడతారు. ఛైర్మన్ దయాన్ ఫరూఖీ ఫ్రాంచైజీ ఆధారిత వ్యవస్థను ఉద్దేశించి పెట్టుబడిదారులు జట్లు సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఫ్రాంచైజీలు, ప్రాయోజకుల వివరాలు, పూర్తి షెడ్యూల్ తదితర వివరాలను రాబోయే నెలల్లో లీగ్ ప్రకటించనుంది.

## ఎఫ్‌ఏఐ చైర్మన్‌గా కోరమాండల్ అధినేత శంకరసుబ్రహ్మణియన్



నవంబర్ 4, 2025న న్యూ ఢిల్లీలో ఎరువుల సంఘం ఆఫ్ ఇండియా బోర్డు సమావేశంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ శ్రీ ఎస్. శంకరసుబ్రహ్మణియన్‌ను కొత్త చైర్మన్‌గా ఎన్నుకుంది. ఇప్పటి వరకు కో–చైర్మన్‌గా ఉన్న డాక్టర్ సిబ ప్రసాద్ మొహంతీ ఇకపై ఏకైక కో–చైర్మన్‌గా కొనసాగనున్నారు. ఎరువుల రంగంలో మూడు దశాబ్దాలకుపైగా అనుభవం కలిగిన శంకరసుబ్రహ్మణియన్, ముఖ్యంగా ఫాస్ఫాటిక్ మరియు పోటాషిక్ విభాగాల్లో ప్రావీణ్యం కలిగినవారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎఫ్‌ఏఐ దేశంలో ఆత్మనిర్భర్ ఎరువుల రంగాన్ని సాధించడానికి నూతన ఆవిష్కరణలు, సస్టైనబిలిటీ మరియు సమతుల్య పోషక వినియోగంపై దృష్టి సారిస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగ ప్రాధాన్యతలకు అనుగుణంగా పరిశ్రమ లక్ష్యాలను సమన్వయం చేయడం ద్వారా దీర్ఘకాలిక ఆహార భద్రత మరియు అభివృద్ధిని పెంపొందించడం ఎఫ్‌ఏఐ లక్ష్యమని అన్నారు. 1955లో స్థాపించబడిన ఎఫ్‌ఏఐ, ఎరువుల తయారీదారులు, దిగుమతిదారులు, పరికర తయారీదారులు, పరిశోధనా సంస్థలు మరియు సరఫరాదారులను ప్రాతినిధ్యం వహించే లాభాపేక్షలేని సంస్థగా కొనసాగుతోంది. గత చైర్మన్ శైలేష్ సి. మెహతా నాయకత్వానికి బోర్డు కృతజ్ఞతలు తెలిపింది.

## దీపావళిలో 500 మందికి ఉచిత నేత్ర చికిత్స సేవలు



హైదరాబాద్‌లో ఏఎస్‌జీ ఐ హాస్పిటల్ మరియు వాసన్ ఐ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత నేత్ర ట్రామా కేర్ కార్యక్రమం ద్వారా దీపావళి కాలంలో 500 మందికి పైగా, ముఖ్యంగా పిల్లలు, ఉచిత చికిత్స పొందారు. అక్టోబర్ 15 నుండి 24 వరకు సాగిన ఈ కార్యక్రమం ఉద్దేశం పండుగ సమయంలో అత్యవసర నేత్ర చికిత్స అవసరమైన పిల్లలు ఎవరూ వెనుకబడకుండా చూసుకోవడం. వైద్యులు చిన్న గాయాలు, కార్నియా గీతలు నుండి తీవ్రమైన కంటి గాయాల వరకు విభిన్న కేసులను పరీక్షించి, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా నిర్వహించారు. సమయానికి చికిత్స అందించడం వల్ల అనేక మంది దృష్టిని కాపాడగలిగారు. అధిక శక్తి గల పటాకుల వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశాన్ని గుర్తించి, ప్రజల్లో మరింత అవగాహన అవసరమని వైద్యులు సూచించారు. ఏఎస్‌జీ ఐ హాస్పిటల్ గ్రూప్ సీఓఓ డాక్టర్ వికాస్ జైన్ మాట్లాడుతూ, "ప్రతి చిన్నారి తక్షణ సేవలు పొందేలా మా బృందం రాత్రింబవళ్లు కృషి చేసింది, సమయానికి స్పందించడంతో వారి చూపును కాపాడగలిగాం" అని తెలిపారు. ఈ రెండు సంస్థలు భారతవ్యాప్తంగా అందరికీ నాణ్యమైన నేత్ర వైద్యం అందించాలనే లక్ష్యంతో, భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు పేర్కొన్నాయి.

## ఐసీఐసీఐ ప్రు లైఫ్ వినియోగదారులకు జీఎస్టీ మినహాయింపు లాభం


భారత ప్రభుత్వం ఇటీవల అన్ని బీమా పాలసీలపై జీఎస్టీని రద్దు చేయడంతో, బీమా ప్రీమియాలు మరింత చవకగా మారాయి. ఇంతకుముందు పాలసీదారులు ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు ఆ భారాన్ని పూర్తిగా తొలగించడంతో, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆ లాభాన్ని పూర్తిగా తమ కస్టమర్లకు అందించింది. ఉదాహరణకు, 30 సంవత్సరాల వయస్సు గల పురుషుడు, నాన్–స్మోకర్, రూ.1 కోటి లైఫ్ కవర్ కోసం గతంలో నెలకు రూ.825 చెల్లించాల్సి వచ్చేది, ఇప్పుడు అదే పాలసీకి కేవలం రూ.699 మాత్రమే చెల్లించాలి. మహిళా పాలసీదారులకైతే రూ.697 బదులు రూ.594 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ వికాస్ గుప్తా మాట్లాడుతూ, "మా వినియోగదారుల ప్రయోజనమే మా నిజమైన విలువ. ప్రతి ఆదా కస్టమర్‌కు తిరిగి ఇవ్వడం ద్వారా నమ్మకాన్ని పెంపొందిస్తూ, బీమా సులభతను అందరికీ చేరువ చేస్తున్నాం" అన్నారు. ఈ జీఎస్టీ మినహాయింపు మరియు తగ్గిన ప్రీమియాలు భారతీయ కుటుంబాలకు రక్షణ ఉత్పత్తులను మరింత చవకగా, అందుబాటులోకి తీసుకువస్తూ, బీమా విస్తరణకు దోహదపడుతున్నాయి.

## ఇటాలియన్ ఫ్రిగోసిస్టమ్ చెన్నైలో తొలి ఫ్యాక్టరీ ప్రారంభం



చెన్నైలో ఇటలీకి చెందిన ప్రముఖ పారిశ్రామిక చిల్లర్ తయారీదారు ఫ్రిగోసిస్టమ్ ఎస్.ఆర్.ఎల్ తన తొలి యూరప్ వెలుపల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. ఆ1 మిలియన్ ప్రాథమిక పెట్టుబడితో స్థాపించబడిన ఈ ఫ్యాక్టరీ భారతదేశం మరియు ఆగ్నేయ ఆసియా మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా అధునాతన ఇండస్ట్రియల్ చిల్లర్స్, థర్మోరెగ్యులేటర్లు మరియు అడియాబాటిక్ కూలింగ్ ఎనర్జీ సిస్టమ్స్ ఉత్పత్తి చేయనుంది. 1970 నుండి ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్, ఏరోనాటిక్స్, ప్యాకేజింగ్, లోహ తయారీ వంటి రంగాల్లో సేవలందిస్తున్న ఫ్రిగోసిస్టమ్, ఈ పెట్టుబడిని ఆసియా వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌లో కీలకమైన అడుగుగా చూస్తోంది. సంస్థ సీఈఓ అలెస్సాండ్రో గ్రాస్సీ మాట్లాడుతూ, "ఇది ఇటలీ వెలుపల మా మొదటి తయారీ కేంద్రం, భారత పరిశ్రమ సామర్థ్యంతో ఇటాలియన్ ఇంజనీరింగ్‌ను కలిపి కస్టమర్లకు వేగవంతమైన, స్థానిక పరిష్కారాలను అందించడమే మా లక్ష్యం" అన్నారు. డైరెక్టర్ థంగపాండి సరవణన్ ప్రకారం, ఈ పెట్టుబడి ప్రాంతీయంగా నేరుగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రెసిషన్ కూలింగ్ టెక్నాలజీలో స్థానిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. ఫ్రిగోసిస్టమ్ పర్యావరణహిత ఉత్పత్తి పద్ధతులను అనుసరించి, ఎనర్జీ సేవింగ్ టెక్నాలజీలు, పునర్వినియోగ శీతలీకరణ వ్యవస్థలను ఉపయోగించి సుస్థిర తయారీకి కట్టుబడి ఉంది. జనరల్ మేనేజర్ మిరియం ఒలివి మాట్లాడుతూ, "భారత తయారీ రంగంలో ఉన్న ప్రతిభను వినియోగించి, మహిళలను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించడం ద్వారా సమగ్ర వృద్ధి సాధిస్తాం" అన్నారు. ఈ కొత్త యూనిట్‌తో ఫ్రిగోసిస్టమ్ ఆసియా వ్యాప్తంగా నాణ్యమైన, సుస్థిర శీతలీకరణ పరిష్కారాలను అందించాలనే తన కట్టుబాటును మరింత బలపరుస్తోంది.

## మళ్లీ మార్కెట్లోకి అమృతాంజన్ ప్రసిద్ధ యెల్లో బామ్




130 సంవత్సరాల నమ్మకం, సంరక్షణకు చిహ్నమైన అమృతాంజన్ యెల్లో బామ్‌ను అమృతాంజన్ హెల్త్‌కేర్ లిమిటెడ్ మళ్లీ ఆవిష్కరించింది. మచిలీపట్నం జన్మస్థలమైన స్వాతంత్ర్య సమరయోధుడు, జర్నలిస్టు మరియు సామాజిక సంస్కర్త అయిన శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారు 1893లో దీన్ని మొదటగా పరిచయం చేశారు. ఆయన దీన్ని భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాల్లో ప్రజలకు సహజమైన నొప్పి నివారణగా అందించి, తరువాత ఆంధ్రపత్రిక పత్రికను స్థాపించి జాతీయ చైతన్యానికి పునాది వేశారు. ఈ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇప్పుడు యెల్లో బామ్‌ను క్లాసిక్ గ్లాస్ బాటిల్‌లో తిరిగి తీసుకొచ్చి, 25% అదనపు బామ్‌తో వినియోగదారులకు మరింత విలువ అందిస్తోంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత దిశగా ఇది ఒక అడుగు. "హర్ దర్ద్ మిటాయే" అనే కొత్త ప్రచార కార్యక్రమం కింద, రెండు టీవీ ప్రకటనలు నొప్పితో రోజువారీ జీవితంలో కలిగే అంతరాయాలను చూపిస్తూ, అమృతాంజన్ ఇచ్చే వేగవంతమైన సహజ ఉపశమనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. కంపెనీ చైర్మన్ శ్రీ ఎస్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ, "ఈ రీ–లాంచ్ మా వినియోగదారుల నమ్మక బంధాన్ని పునరుద్ధరించే ప్రయత్నం" అన్నారు. సిఎమ్‌ఓ మణి భాగవతీశ్వరణ్ మాట్లాడుతూ, "యెల్లో బామ్ కేవలం ఔషధం కాదు, ప్రతి కుటుంబం భావోద్వేగంగా అనుబంధమైన భాగం" అని పేర్కొన్నారు. ఈ పునఃప్రారంభంతో అమృతాంజన్ తన శతాబ్దాల వారసత్వాన్ని కొత్త తరాలకు చేరవేస్తూ, ప్రతి భారతీయ గృహంలో ఉపశమనానికి ప్రతీకగా కొనసాగుతోంది.

# ఆయన ప్రధాని ఈయన సీఎం కాలేరు

- లాలూ కొడుకు , సోనియా కుమారుడులపై కేంద్ర హెూం మంత్రి ఘాటు వ్యాఖ్యలు
- వారసత్వ రాజకీయాలపై అమిత్‌షా విమర్శలు-కమలం గుర్తుకే ఓటు వేయాలని పిలుపు
- బిహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా



పట్నా: బిహార్లో ఎన్నికల ప్రచారంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యావద్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా కుమారుడు ప్రధాని కాలేరని విమర్శించారు. బిహార్లో తిరిగి ఆర్జేడీ 'జంగల్రాజ్' ఏర్పడకుండా కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం దర్భంగా జిల్లాలో వరుసగా జరిగిన వేర్వేరు ప్రచారసభల్లో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ప్రజల కంటే కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. లాలూ-రాబ్రీ తమ కుమారుడిని ముఖ్యమంత్రిగా, సోనియా గాంధీ తన కుమారుడిని ప్రధానమంత్రిగా చేయాలనుకుంటున్నారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరని నేను చెబుతున్నా. బిహార్లో సీఎంగా నీతీశ్ కుమార్ ఉంటే, దిల్లీలో ప్రధాని కుర్చీలో నరేంద్ర మోదీ ఉన్నారు' అని అమిత్ షా పేర్కొన్నారు.నవంబర్ 6న తప్పు చేస్తే బిహార్లో హత్యలు, లూటీలు, అపహరణలు, బెదిరింపులు నిత్యకృత్యమవుతాయని అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని మోదీ సారథ్యంలో మాత్రమే బిహార్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే బిహార్ ప్రజలు వైద్యం కోసం దిల్లీ, పట్నాకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, దర్భంగాలోనే నాణ్యమైన వైద్యసేవలు పొందవచ్చని అమిత్షా తెలిపారు. అలాగే ఎన్డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే రానున్న 5 సంవత్సరాల్లో ప్రతి జిల్లాకు ఒక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీ వస్తాయని తెలిపారు.

కిసాన్ సమ్మాన్ నిధి పెంపు ప్రకటన :ఎన్డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.6వేలు సహాయాన్ని అందిస్తున్నారు. బిహార్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మొత్తాన్ని రూ.9వేలకు పెంచుతాం. మోదీ ప్రభుత్వం వరికి రూ.2,369, మక్కజొన్నకు రూ.2,400, గోధుమకు రూ.2,600 కనీస మద్దతు ధర నిర్ణయించింది. అలాగే బిహార్ రైతుల కోసం ఈ పంటలను ఎంఎస్పీ ధరలకే కొనుగోలు చేయడం కూడా ప్రారంభించింది.

**'ఈసారి అలాంటి పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్'**

రాష్ట్రంలో రోడ్లు నిర్మించడం లాలూ సిద్ధాంతం కాదని అమిత్ షా విమర్శించారు. రోడ్లు నిర్మించకపోతే పోలీసులు నేరస్థులను దగ్గరికి చేరుకోలేరనేది లాలూ సిద్దాంతమని అన్నారు. కానీ తమ ప్రభుత్వం రోడ్లు నిర్మించిందని, ఇప్పుడు పోలీసులు ఆ జంగిల్ రాజ్ నేరస్థులను జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఇక ప్రధాని మోదీని, ఆయన తల్లిని ఆర్జేడీ-కాంగ్రెస్ అవమానించిందని అమిత్ షా పునరుద్ఘాటించారు. రానున్న ఎన్నికల్లో అటువంటి రాజకీయ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. బిహార్ ప్రజలు ఈ అవమానికి ప్రతీకారం తీర్చుకుంటారని అన్నారు.బీహార్లోని 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 6 మరియు 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది.

## 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తాం

- బిహార్‌లో ఎన్డీఏ విజయం ఖాయం
- ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారు
- ఢిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఛాతీ మైయాను అవమానించాడు
- నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడిన ప్రధాని మోదీ



పట్నా : గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏకు విజయం అందించేలా బిహార్ ప్రజలు సిద్ధమయ్యారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జంగిల్ రాజ్కు కారణమైన వారు ఘోరంగా ఓడిపోనున్నారని జోస్యం చెప్పారు. బిహార్ అభివృద్ధి బిహార్ తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనున్న వేళ నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడారు. బిహార్లో ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారన్న ఆయన, ఢిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఏకంగా ఛాతీ మైయాను సైతం అవమానించారని దుయ్యబట్టారు."నేను ఈ ఎన్నికలను చాలా దగ్గరి నుంచి పరిశీలిస్తున్నాను. ఇందులో ఎన్డీఏ భారీ మెజారిటీతో గెలుస్తుందని మాత్రం స్పష్టంగా చెప్పగలను. ఎన్డీఏ విజయం విషయంలో నాకు ఎలాంటి అనుమానం లేదు. గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది. ఇప్పటికే బిహార్ ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారు. జంగిల్ రాజ్ సృష్టించిన వారు ఘోరంగా ఓడిపోతున్నారు. బిహార్ అభివృద్ధి కేవలం ఎన్డీఏతోనే సాధ్యం అవుతుంది." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# బిహార్ యువతను లేబర్లుగా మార్చేసారు

- రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్
- పరీక్ష పత్రాలు లీక్ చేసి సంపన్నుల విద్యార్థులకు లబ్ధి కల్గిస్తున్నారు
- ఇండియా కూటమి తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ప్రభుత్వం
- బీహార్ ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



పట్నా : నీతీశ్కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోందని లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్గాంధీ ఆరోపించారు. యువత ప్రశ్నించకుండా ఉండేందుకు సోషల్ మీడియా రీల్స్ మోజులో ముంచాలని ప్రధాని నరేంద్ర మోదీ చూస్తున్నారని ఆక్షేపించారు. ఔరంగబాద్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. బిహార్లో పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల సంపన్నుల విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని ఆరోపించారు. బిహార్లో ఎన్డీఏ గెలవదని తెలిసి మోదీ, అమిత్ షా ఓటు చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపించారు.బిహార్లో ఇండియా కూటమి గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి సంబంధిత సమస్యల గురించి యువత ప్రశ్నలు లేవనెత్తకుండా ఉండటానికి, సోషల్ మీడియాలో రీల్స్ తయారు చేయడంలో బిజీగా ఉండాలని మోదీ కోరుకుంటున్నట్లు రాహుల్ ఆరోపించారు. యువతలో సోషల్ మీడియా వ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వారు రీల్స్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ తయారీకి బానిస కావాలని కోరుకుంటున్నారన్నారని విమర్శించారు.బిహార్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలవదని మోదీకి, అమిత్ షాకు తెలుసు. ఓట్లను దొంగిలించడం, వారు గెలవడానికి ఒకే ఒక మార్గం. 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'. వారు మహారాష్ట్ర, హరియాణాలో ఓట్లను దొంగిలించారు. లోక్సభ ఎన్నికలనూ దొంగిలించారు. ఇప్పుడు బిహార్లో ఓట్ల చోరీకి ప్రయత్నిస్తున్నారు. కానీ బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు. వారి నుంచి ఓట్లను ఎవరూ దొంగిలించలేరు.రాహుల్గాంధీ, లోక్సభ ప్రతిపక్షనేత.

**బిహార్ యువతను దేశ కార్మిక శక్తిగా మార్చారు!**

"గత 20 సంవత్సరాలుగా నీతీశ్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు కానీ అది అభివృద్ధి చెందడం లేదు. నేను భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో పర్యటిస్తున్నాను. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్, అసోం, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ఇలా నేను ఎక్కడికి వెళ్ళినా, బిహార్ యువతను నేను గమనిస్తున్నాను. మీరందరూ కష్టపడి పనిచేస్తారు. భారీ భవనాలు, మౌలిక సదుపాయాలు, వంతెనలు, సొరంగాలు వాటిని ఎవరు నిర్మిచేంది బిహార్ యువతే. నీతీశ్ మిమ్మల్ని దేశ కార్మిక శక్తిగా మార్చారు. మీరు ఎక్కడికి వెళ్ళినా కార్మికులుగా పనిచేయాలి. మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా? మీ జీవితాంతం శ్రమతో గడపాలనుకుంటున్నారా?" అని రాహుల్ యువతను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేద రైతుల నుంచి భూమిని లాక్కొని అదానీకి ఎకరానికి రూపాయి ధరకు ఇచ్చినట్లు రాహుల్ ఆరోపించారు. 'బిహార్లో ఫ్యాక్టరీ నిర్మించడానికి భూమి అందుబాటులో ఉండదు, కానీ అదానీకి ఇవ్వడానికి మాత్రం ఉందా?' అని రాహుల్ మండిపడ్డారు.

**ప్రశ్నించిన వారిపై దేశద్రోహులుగా ముద్ర వేస్తారు!**

ఇదిలా ఉండగా బిహార్లో నవంబరు 6న తొలిదశ పోలింగ్ జరగనుంది. మొదటి విడతకు మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ నేపథ్యంలో నేతల ప్రచార జోరు హెూరందుకుంది. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారం చేపడితే బిహార్లో మళ్లీ జంగిల్ రాజ్ పాలన వస్తుందని ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు దుయ్యబడుతున్నారు. ఈ విమర్శలకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చినా, నీతీశ్కుమార్ను మాత్రం మళ్లీ ముఖ్యమంత్రిని చేయదని ఖర్గే ఆరోపించారు. ప్రధాని మోదీని ఎవరైనా ధైర్యంగా ప్రశ్నించడానికి సాహసం చేస్తే వారిపై దేశద్రోహులుగా ముద్ర వేస్తారని మండిపడ్డారు.

## గూడ్స్- పాసింజర్ ఢీ

- చత్తీస్‌ఘడ్ బిలాస్‌పూర్ జిల్లాలో ఘటన
- ప్రమాదంలో పదిమంది మృతి - 25 మందికి పైగా గాయాలు
- స్థలానికి చేరుకున్న రైల్వే సిబ్బంది. పోలీసులు సహాయక చర్యలు
- సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలే ప్రమాదానికి కారణమని ప్రాథమిక నివేదిక



బిలాస్పూర్: ఛత్తీస్గఢ్లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. బిలాస్పూర్ జిల్లాలోని లాలా?దన్ సమీపంలో మంగళవారం ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఢీకొన్నాయి. దీంతో అనేక బోగీలు పట్టాలు తప్పాయి. ప్యాసింజర్, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్న ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. రైల్వే అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయచర్యల్లో నిమగ్నమయ్యారు. అయితే, ప్రమాదానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. . అయితే అధికారులు ఇంకా ఖచ్చితమైన సంఖ్యలను నిర్ధారించలేదు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే రైల్వే అధికారులు, పోలీసులు సమాచారం ఇచ్చారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే సిబ్బంది. పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను వెలికి తీసి అంబులెన్స్ ద్వారా సమీప హాస్పిటల్కు తరలించారు. గాయాపడిన వారిని కూడా హాస్పిటల్కు తరలిస్తున్నారు. అలాగే ట్రైన్లోని ప్రయాణికులను రోడ్డు మార్గానా గమ్య స్థానాలకు చేర్చేందుకు రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రమాదం కారణంగా ఆరూట్లో నడిచే రైళ్ల రాకపోకలను ఇతర రూట్లో మళ్లించనున్నట్టు తెలిపారు.ప్రమాదం ఎప్పుడు జరిగింది. ఎలా జరిగింది.బిలాస్పూర్ రైల్వే డివిజన్ పరిధిలోని లాలా?దన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఈ హృదయ విదారకమైన రైలు ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ప్యాసింజర్ రైలు హౌరా వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైలు ముందు కోచ్ పూర్తిగా ధ్వంసమైంది, అలాగే గూడ్స్ రైలు ఇంజిన్ కూడా తీవ్రంగా దెబ్బతింది. రైలు ఢీకొట్టిన తీవ్రతకు ప్యాసింజర్ ట్రైన్లోని చాలా వరకు కోచ్లు పట్టాలు తప్పాయి. దీంతో చుట్టుపక్కల ప్రాంతం మొత్తం యుద్ధభూమిగా మారిపోయింది.

# భారత విద్యార్థి వీసాలను భారీగా తిరస్కరించిన కెనడా

- ప్రతి నలుగురిలో ముగ్గురివి రిజెక్ట్
- ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణ



న్యూఢిల్లీ : కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నత విద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురైనట్లు కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్మెంట్ గణాంకాలు పేర్కొన్నాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా మిగతా దేశాల సగటు రేటు 40 శాతం ఉంది. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తున్న తరుణంలో వీసా తిరస్కరణలు భారీగా పెరిగాయి.మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 2022లో భారతీయ విద్యార్థులకు అమెరికా (19శాతం), కెనడా (18శాతం)లు ప్రధాన గమ్యస్థానాలుగా ఉన్నట్లు ఎడ్టెక్ కంపెనీ అప్గ్రాడ్ పేర్కొంది. అయితే, 2023లో అమెరికాకు భారీగా దరఖాస్తులు పెరిగినప్పటికీ, ఆ తర్వాత పరిస్థితుల కారణంగా ప్రత్యామ్నాయాలవైపు విద్యార్థులు చూస్తున్నట్లు వివరించింది. ఫలితంగా కెనడాకు కూడా 2022లో 18శాతం దరఖాస్తులు రాగా, 2025కు వచ్చేసరికి ఈ సంఖ్య 9శాతానికి తగ్గిందని వెల్లడించింది.అయితే, భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఈ పరిణామంతో విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజులపైనే ఆధారపడి నడుస్తున్న కెనడాలోని విశ్వవిద్యాలయాలు, కాలేజీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలోనే కొన్నింటిని పెద్ద యూనివర్సిటీల్లో విలీనం చేస్తుండగా, మరికొన్ని మూసివేత ముప్పును ఎదుర్కొంటున్నాయి.

**ప్రత్యామ్నాయంగా జర్మనీ :** మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు ఇటీవల మరో నివేదికలో వెల్లడైంది. అక్కడి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండడంతో పాటు జర్మనీ యూనివర్సిటీలు, కాలేజీలకు సరిపడా ప్రభుత్వ నిధులు అందుతున్నాయి. విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను జర్మనీ సర్కారు ప్రోత్సహాన్ని అందిస్తోంది. ఇంగ్లీష్ వచ్చిన భారతీయ విద్యార్థులకు సులభంగా ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఫలితంగా గత ఐదు సంవత్సరాల్లో జర్మనీ విద్యా సంస్థలలో భారతీయ విద్యార్థుల అడ్మిషన్లు రెట్టింపు అయ్యాయి. 2023లో జర్మనీలో భారతీయ విద్యార్థుల అడ్మిషన్లు 49,500 ఉండగా, ఇవి 2025లో ఇప్పటివరకు దాదాపు 60,000కి పెరిగాయి. ఇంకా కెనడా, అమెరికాలతో పోలిస్తే జర్మనీలో విద్యార్థుల విద్యా వ్యయాలతో పాటు జీవన వ్యయాలు సైతం తక్కువే ఉంటాయి.

## మంచు తుపాన్ విషాదం

ఏడుగురు పర్వతారోహకులు మృతి



న్యూఢిల్లీ : నేపాల్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో మంచు తుపాన్ బీభత్సానికి ఏడుగురు పర్వాతారోహకులు మృతి చెందారు. నేపాల్ లోని 18,471మీటర్ల యాలంగ్రి పర్వతాన్ని అధిరోహిస్తుండగా ఒక్కసారిగా మంచు తుపాన్ విరుచకపడింది. అనూహ్య హిమపాతానికి పర్వాతారోహక బృందంలోని 15 మందిలో ఏడుగురు మృతి చెందారు. మరో నలుగురు గల్లంతయ్యారు. మృతుల్లో ముగ్గురు ఫ్రెంచ్ అధిరోహకులు, ఒక కెనెడియన్, ఒక ఇటాలియన్, ఇద్దరు నేపాలీలు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది, హెలికాప్టర్ ద్వారా సహాయక చర్యలు చేపట్టారు.

## మలేషియాలో యూపీఐ అధికారిక సేవలు





న్యూఢిల్లీః భారతదేశ డిజిటల్ చెల్లింపు వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ప్రపంచ మైలురాయిని సాధించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ విభాగం అయిన ఎన్ఐపిఎల్ మలేషియాలో అధికారికంగా తన సేవలను ప్రారంభించింది. దీంతో సేవలను స్వీకరించిన ప్రపంచంలో తొమ్మిదవ దేశంగా మలేషియా అవతరించింది. ఈ కీలక పరిణామంతో మలేషియాను సందర్శించే లక్షలాది మంది భారతీయ పర్యాటకులకు గణనీయమైన ఉపశమనం, సౌకర్యం లభించనుంది. ఇకపై మలేషియాలో కొనుగోళ్లు చేయడానికి భారతీయులు నగదు లేదా విదేశీ కరెన్సీపై మాత్రమే ఆధారపడవలసిన అవసరం లేకుండా పోయింది.

**కరెన్సీ ఆందోళనలు తొలగిపోయాయి :** మలేషియాలో ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ తన సేవలను అందిచడానికి ప్రముఖ మలేషియా చెల్లింపు గేట్వే అయిన రేజే ర్ పే తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం మొత్తం వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కొత్త ఫీచర్ ద్వారా మలేషియాకు ప్రయాణించే భారతీయ పౌరులు ఇప్పుడు తమకు ఇష్టమైన యాప్లను నేరుగా ఆ దేశంలో ఉపయోగించి స్థానిక వ్యాపారులకు చెల్లించగలరు. ఈ ఫీచర్ రోజర్ పే ప్లాట్ఫామ్ ద్వారా కూడా పని చేస్తుంది. పర్యాటకులకు ఇది ఒక విప్లవాత్మక మార్పుగా విశ్లేషకులు చెబుతున్నారు. మలేషియాకు వెళ్లే భారతీయులు ఇకపై పెద్ద మొత్తంలో విదేశీ కరెన్సీ (మలేషియా రింగిట్) కొనుగోలు చేయవలసిన అవసరం లేదు. భారతదేశంలోని టీ దుకాణంలో కోడ్ను స్కాన్ చేసినంత సులభంగా ఈ దేశంలో చెల్లింపు ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కొత్త వ్యవస్థ భారతీయ పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, మలేషియా .

## 43ఏళ్లు జైలు శిక్ష అనుభవించిన భారత సంతతి వ్యక్తికి ఊరట

- జైల్లో గడిపిన సుబ్రహ్మణ్యంను డిపోర్ట్ చేయద్దన్న అమెరికా కోర్టులు
- నిర్దోషిగా తేలినా, పాత కేసులో దేశ బహిష్కరణకు ఇమ్మిగ్రేషన్ అధికారులు యత్నం



వాషింగ్టన్ : చేయని నేరానికి 43 ఏళ్ల పాటు అమెరికాలో జైలు శిక్ష అనుభవించి విడుదలైన భారత సంతతి వ్యక్తి సుబ్రమణ్యం వేదం(64) ఊరట లభించింది. ఆయనను దేశం నుంచి బహిష్కరించవద్దని ఇమిగ్రేషన్ అధికారులకు అమెరికాకు చెందిన రెండు న్యాయమస్థానాలు ఆదేశించాయి. ప్రస్తుతం ఆయన లూసియాలనాలోని ఓ నిర్బంధ కేంద్రంలో ఉన్నారు.సుబ్రహ్మణ్యం వేదంపై నమోదైన మాదకద్రవ్యాల కేసులో ప్రస్తుతం తిరిగి భారత్కు పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సుబ్రహ్మణ్యం డిపోర్టేషన్పై ఇమిగ్రేషన్ జడ్జి స్టే విధించారు. ఆయన కేసును సమీక్షించాలా, వద్దా దానిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అప్పీల్స్ నిర్ణయం తీసుకునే వరకు నిలిపివేయాలని ఆదేశించారు. మరోవైపు పెన్సిల్వేనియాలోని జిల్లా కోర్టు కూడా బహిష్కరణపై స్టే విధించింది. దీంతో దేశం నుంచి బహిష్కరణపై ప్రస్తుతానికి ఆయనకు ఊరట లభించింది.

**43 ఏళ్ల తర్వాత స్నేహితుడి హత్య కేసులో నిర్దోషిగా విడుదల :** 1962లో సుబ్రహ్మణ్యం వేదం కుటుంబం అమెరికాకు చట్టబద్ధంగా వలస వచ్చింది. ఆ సమయంలో ఆయనకు తొమ్మిది నెలలు ఉంటాయి. పెన్సిల్వేనియాలోని స్టేట్ కాలేజీలో స్థిరపడిన సుబ్రహ్మణ్యం కుటుంబానికి అమెరికా పౌరసత్వం కూడా వచ్చింది. 1980లో తన స్నేహితుడు థామస్ కిన్సర్ కనిపించకుండా పోయాడు. తొమ్మిది నెలల తర్వాత శవమై కనిపించాడు. అయితే చివరిసారిగా థామస్తో సుబ్రహ్మణ్యం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు 1982లో అరెస్ట్ చేశారు. సరైన సాక్ష్యాధారాలు లేకుండానే ఆయనపై హత్యా నేరం అభియోగాలు మోపారు. దీంతో 1983లో కోర్టు దోషిగా తేల్చి పెరోల్ లేకుండా జీవితఖైదు విధించింది. దీనిపై ఆయన కుటుంబ సభ్యులు దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశారు. అయితే 2022లో అక్రమంగా జైలు శిక్ష అనుభవిస్తున్న వారికోసం పోరాడుతున్న ఓ స్వచ్ఛంద సంస్థ సుబ్రహ్మణ్యానికి అండగా నిలిచింది. ఈ కేసును సమీక్షించి న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం కొనసాగించింది. చివరకు సరైన ఆధారాలు లేవని తేలడంతో పెన్సిల్వేనియా కోర్టు ఇటీవల అతడిని నిర్దోషిగా ప్రకటించింది. దీంతో అక్టోబర్ 3న జైలు నుంచి విడుదల చేసింది. కానీ అక్కడే సుబ్రహ్మణ్యంను ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

**మాదక ద్రవ్యాల సరఫరి కేసులో దోషి**


అయితే హత్య కేసులో అరెస్టు కొంతకాలం ముందు సుబ్రహ్మణంపై మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు నమోదైంది. ఈ కేసులో ఆయన దోషిగా తేలడంతో చట్టపరంగా దేశ బహిష్కరణ ముప్పు ఎదురైంది. హత్య కేసులో జైల్లో ఉండటంతో దీనికి బ్రేక్లు పడ్డాయి. 43 సంవత్సరాలు తర్వాత జైలు నుంచి విడుదలైన సుబ్రహ్మణ్యంను ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మాదక ద్రవ్యాల కేసును కారణంగా చూపుతూ ఇప్పుడు ఆయన్ను దేశం నుంచి బహిష్కరించాలని ఐసీఈ అధికారులు చూస్తున్నారు.సుబ్రహ్మణ్యం వేదంపై నమోదైన మాదకద్రవ్యాల కేసులో ప్రస్తుతం తిరిగి భారత్కు పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సుబ్రహ్మణ్యం డిపోర్టేషన్పై ఇమిగ్రేషన్ జడ్జి స్టే విధించారు. ఆయన కేసును సమీక్షించాలా, వద్దా దానిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అప్పీల్స్ నిర్ణయం తీసుకునే వరకు నిలిపివేయాలని ఆదేశించారు. మరోవైపు పెన్సిల్వేనియాలోని జిల్లా కోర్టు కూడా బహిష్కరణపై స్టే విధించింది.దీంతో 1983లో కోర్టు దోషిగా తేల్చి పెరోల్ లేకుండా జీవితఖైదు విధించింది. దీనిపై ఆయన కుటుంబ సభ్యులు దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశారు. అయితే 2022లో అక్రమంగా జైలు శిక్ష అనుభవిస్తున్న వారికోసం పోరాడుతున్న ఓ స్వచ్ఛంద సంస్థ సుబ్రహ్మణ్యానికి అండగా నిలిచింది. ఈ కేసును సమీక్షించి న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం కొనసాగించింది. చివరకు సరైన ఆధారాలు లేవని తేలడంతో పెన్సిల్వేనియా కోర్టు ఇటీవల అతడిని నిర్దోషిగా ప్రకటించింది. దీంతో దేశం నుంచి బహిష్కరణపై హత్య కేసులో తీర్పు మారినంత మాత్రాన, డ్రగ్స్ కేసు శిక్ష రద్దు చేయలేదని హెూంల్యాండ్ సెక్యూరిటీ విభాగం వాదిస్తోంది. చేయని నేరానికి 43 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించారని, ఇది డ్రగ్స్ కేసులో విధించే శిక్ష కంటే ఎక్కువేని సుబ్రహ్మణ్యం న్యాయవాదులు, ఆయన సోదరి మళ్లీ న్యాయపోరాటం మొదలుపెట్టారు.

## ఉమర్ ఖలీద్ అమాయకుడు


న్యూఢిల్లీ : 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న ఉమర్ ఖలీద్ గురించి కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఉమర్ ఖలీద్ "నిర్దోషి, అమాయకుడు" అంటూ ఆయన అనడం కొత్త వివాదాన్ని రేపింది. జాతీయ భద్రతలకు ఆందోళన కలిగించే తీవ్రమైన కేసుల్లో ఉన్న వ్యక్తి పట్ల దిగ్విజయ్ సింగ్ సానుభూతి చూపిస్తున్నారంటూ బీజేపీ ఎదురుదాడి చేసింది. దిగ్విజయ్ సింగ్ తన సోషల్ మీడియా పోస్టులో ఈ వ్యాఖ్యలు చేశారు. ఖలీద్ ఐదేళ్లుగా నిర్బంధంలో ఉన్నప్పటికీ న్యాయం దక్కడం లేదని ఆయన అన్నారు."ఉమర్ ఖలీద్ చరిత్రలో డాక్టరేట్ పొందారు. ఆయన ఉన్నత విద్యావంతుడు, సున్నితమైన వ్యక్తి. ఆయనపై ఎలాంటి నేరాలు ఆరోపించబడినా దర్యాప్తు చేసి పరిష్కరించాలి. ఆయన ఐదున్నర సంవత్సరాలుగా జైలులో ఉన్నారు.



"మనస్సు ఏది ఊహించుకోగలిగి నమ్మగలిగిందో, అది సాధించగలదు."
- నెపోలియన్ హిల్



"అందమైన వస్తువు ఎప్పటికీ ఆనందం."
- జాన్ కీట్స్



"పని అంటే ప్రేమ కనిపించడం."
- ఖలీల్ గిబ్రాన్

# ఉన్నత విద్యా మండలి వద్ద ఉద్రిక్తత

### ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో భగ్గుమన్న విద్యార్థులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యార్థి లోకం కన్నెర్ర.. భగ్గుమన్న విద్యార్థులు, వేలాది మంది విద్యార్థులతో దగ్గరిల్లిన ఉన్నత విద్యా మండలి వద్ద తోపులాట, భారీగా మోహరించిన పోలీసులు, తీవ్ర ఉధృతతతో ఎక్కడిది అక్కడ స్తంభించిన ట్రాఫిక్. వేముల రామకృష్ణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో ముట్టడి, ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఫీజుల బకాయిలు విడుదలలో నిర్లక్ష్యం వహిస్తూ చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఆంక్షలు, కోతలతో ఫీజు రియంబర్స్మెంట్ స్కీంను ఎత్తివేసే కుట్ర మానుకోవాలని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు గాలిలో దీపంలా మారిందని వేముల రామకృష్ణ అధ్యక్షుడు తెలంగాణ బీసీ విద్యార్థి సంగం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారి దగ్గర ఉన్న శాఖకే నిధులు కేటాయించకపోతే వేరే శాఖ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 14 లక్షల 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు గాలిలో దీపంగా మారిందని, పెండింగ్లో ఉన్న 9 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ పై ఆంక్షలు, కోతలు విధించడం మానుకోవాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్ల జీతాల్లో కోత విధించాలన్నారు. ఉన్న బడ్జెట్ మొత్తం జీతాలకు, సంక్షేమానికే సరిపోతున్నాయని చెప్పే మంత్రులు మూసి సుందరీకరణకు బడ్జెట్ ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రత్యేక



విద్యా శాఖ మంత్రి లేక విద్యపై పర్యవేక్షణ లేక గాలిలో దీపంగా మారిన విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని, రోజురోజుకి డ్రాప్ అవుట్ల సంఖ్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద గోపాల్, రక్షక దళం ఉదయ్, శివమ్మ, విద్యార్థి నాయకులు రాంబాబు, సాయి వెంకట్, నిఖిల్, రాహుల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ పాత్ర ఫౌండేషన్ మధ్యాహ్న భోజనం



కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఉదయం అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిశారు. 14వ తేదీన కొడంగల్ లో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. గ్రీన్ ఫీల్డ్ కిచెన్ లో వండిన భోజనాన్ని నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అఓయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# విద్యార్థులకు ఓటు హక్కు లేదు అని చిన్న చూపు చూస్తున్నారా ?

● తెలంగాణా ప్రభుత్వం తక్షణమే సగమైనా ఫీజుల బకాయిలు చెల్లించాలి ● ప్రేవేట్ కాలేజి యాజమాన్యం బంద్‌ను విరమించుకోవాలి ● కాలేజి యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకోవాలి ● మొన్న అందరి బిల్లులు చెల్లించారు కానీ - విద్యార్థుల బిల్లులు చెల్లించారా ? ● తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యార్థులకు ఓటు హక్కు లేదని ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నారని తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మధ్య రైల్వే సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే సగమేనా ఫీజుల బకాయిలు చెల్లించాలి. ప్రేవేట్ కాలేజి యాజమాన్యం నేటి నుండి చేస్తున్న బంద్ ను విద్యార్థుల పరీక్షలను మరియు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని కాలేజి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. మొన్న అందరి బిల్లు చెల్లించమని డిప్యూటీ %జవీ% భట్టి విక్రమార్క చెప్పారు. కాంట్రాక్టులకు వేరే వేరే వారుకి చెల్లిస్తారు కాను విద్యార్థుల బిల్లులు చేల్లిన్నారా? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు.

ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు.

## స్త్రీ-శక్తి పథకంతో ఆర్టీసీ సిబ్బంది ఇబ్బందులు పరిష్కరించండి

● స్కీమ్ పొరపాట్లపై తనిఖీ అధికార్లు ఓవర్ యాక్షన్లు
● టిక్కెట్ పంపిణీలో పొరపాట్లపై కండక్టర్లను సస్పెండ్లు సరికాదు
● నేడు జరిగే ఆర్టీసీ బోర్డు సమావేశంలో చర్చించి సమస్యలు పరిష్కరించాలి ● ఆర్టీసీ చైర్మన్‌కు ఇ.యు నాయకుల వినతి



విజయవాడః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి స్కీమ్ భవిష్యత్ లో విజయవంతం అవ్వాలంటే ప్రస్తుతం ఉన్న బస్సులు చాలక,సరిపడే సిబ్బంది లేక కండక్టర్లు/డ్రైవర్లు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కారంపైన,ప్రతి బస్సుల్లో పరిమితికి మించి మహిళా ప్రయాణీకులు ప్రయాణిస్తూ ఒక్కక్క బస్సులో 100 నుండి 150 మంది వరకు ప్రయాణిస్తున్నారు.ఇలాంటి సందర్భాలలో కండక్టర్లు తొందరపాట్లో చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లుపై తణిఖీ అధికార్లు కేసులు రాస్తే డిపోమేనేజర్లు సస్పెండ్లు చేస్తున్న విదానాలు మానుకోవాలని, సుమారు 3000 బస్సులు సంఖ్యను పెంచి, పదివేల మంది సిబ్బందిని నియమిస్తేగాని ఇప్పుడు ఉన్న పరిస్థితులలో భవిష్యత్ లో స్త్రీ-శక్తి పథకాన్ని విజయవంతం చేయడం సాధ్యం కాదు కావున వెంటనే ప్రభుత్వం,ఆర్టీసి అధికార్లు ఆధిశగా చర్యలు తీసుకోవాలని బుదవారం జరుగుతున్న ఆర్టీసి బోర్డు సమావేశంలో కూడా చర్చించి చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్టీసిహౌస్ లో ఆర్టీసి చైర్మన్ కు,ఆర్టీసి విసి%ఎ%యం.డి కి లేఖలు ఇచ్చామని ఏపి పిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ (ఇ.యు)రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ లేఖల్లో ప్రధానంగా ప్రభుత్వ పరిధిలో ఆర్టీసి ఉద్యోగులకు సంబందించి పెండింగులో ఆర్థిక,ఆర్థికేతర సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి ఆర్టీసి చైర్మన్ తీసుకొని వెళ్లాలని,అలాగే ఆర్టీసి సంస్థ పరంగా పరిష్కారించాల్సిన సమస్యలలో విలీనం పేరుతో రద్దుచేసిన యస్.ఆర్.బి.యస్ %ఎ% యస్.బి.టి ట్రస్టులకు సంబందించిన డబ్బులు ఉద్యోగులకు చెల్లించాలని, పెండింగు ఉన్న 46 రోజుల ఓటి డబ్బులు,నైట్ హాల్టు అలవెన్సులు డబ్బులు,ఇపియస్ నుండి సిపియస్ కు మారిన ఉద్యోగులకు చెల్లించాల్సిన ఇపియస్ డబ్బులు చెల్లించాలని, పెండింగు కారుణ్య నియామకాలు చేపట్టాలని, మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇ.హెచ్.యస్ ద్వారా సరైన వైద్యం అందనందున పాతపద్ధతుల్లోనే రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్యసౌకర్యాలు అందించేలా చూడాలని, ఉద్యోగభద్రతపై 2019 లో తెలుగుదేశం హయాంలోనే ఇ.యు గుర్తింపు కాలంలో ఇచ్చిన సర్క్యులర్ నేంః 01/2019 ని అమలు పర్చి పిటిడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తధితర సమస్యలు పరిష్కారించాలని,ఆర్టీసిలో ప్రభుత్వగుర్తింపు సంఘాలుకు ఆఫీసు కేటాయించాలని,గుర్తింపు సంఘాలకు ఇచ్చే అన్ని రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ నాలుగు లేఖలు మంగళవారం ఇచ్చామని ఇ.యు అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు తెలియజేసారు.

# ఔను...అవినీతికి పాల్పడ్డారు

● ఏసీబీలో డీఎస్పీ లంచావతారం ● బినామీల పేరిట వేధించి రూ.20 లక్షల వసూళ్లు ● ఏడుగురు బాధితుల వాంగ్మూలం సేకరణ ● ఏసీబీ డైరెక్టర్‌కు చేరిన నివేదిక ● విచారణ ముగిసింది...చర్యలే మిగిలింది

హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అవినీతిని అరికట్టే శాఖలోనే రూ. కోటి రూపాయల లంచాల పర్వం వెలుగుచూడటం సంచలనం రేపింది. ఓ కేసులో బినామీలంటూ కోటి రూపాయలు డిమాండ్ చేసి తొలివిడత రూ. 20 లక్షలు వసూళ్లకు పాల్పడిన అంశంపై గత నెల 24న బాధితులు నేరుగా ఏసీబీ డైరెక్టర్ చారుసిన్హాకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో నిజాయతీ పరులైన అధికారులతో విచారణ జరిపిస్తే వరంగల్ రేంజ్లో ఏసీబీ అధికారుల అవినీతి, అక్రమాలు, లంచగొండి తనం అన్నీ వెలుగుచూస్తాయని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదుపై రహస్యంగా విచారణ చేపట్టాలని కోరుకుంటున్నామని, ఈ విషయం సదరు అవినీతి అధికారికి తెలిస్తే బాధితులపై మరింత వేధింపులకు గురిచేసే అవకాశం ఉందని ఏసీబీ డైరెక్టర్కు విన్నవించారు. బాధితుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఏసీబీ డైరెక్టర్ జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కోరారు. ఈక్రమంలో నాలుగు రోజుల పాటు ఆరుగురు బాధితుల వాంగ్మూలం సేకరించిన ఏసీబీ అధికారులు విచారణ పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదికను ఏసీబీ డీజీ చారుసిన్హాకు అందజేసినట్లు తెలియవచ్చింది. కాగా రూ. కోటి లంచం మొత్తాలలో రూ. 20 లక్షలు చేతులు మారినట్లు చోటుచేసుకున్న ఆరోపణలపై సదరు అధికారులు పక్కా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. బాధితుల వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలతో పాటు అవినీతి అధికారులు సాక్షాలను తారుమారు చేసిన వైనంపై దర్యాప్తు సాగించారు. ఇందులో భాగంగా ఈ వ్యవహారంలో నగదు తరలింపులో కీలక పాత్ర వహించిన మరో డీఎస్పీ పాత్రపై పక్క ఆధారాలు సేకరించారు. అదేవిధంగా బాధితుల వద్ద ఆడియో రికార్డులను పరిశీలించడంతో పాటు వాటికి సంబంధించిన సీసీ ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. అయితే వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పి లంచావతారం వ్యవహారంలో విచారణ ముగిసిందని, ఇక చర్యలే మిగిలాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

**ఏసీబీకి ఇంటెలిజెన్స్ నివేదిక** : వరంగల్ ఏసీబీ డీఎస్పీ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టిన ఇంటెలిజెన్స్ అధికారులు సైతం ఓ నివేదికను ఏసీబీ డైరెక్టర్కు ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది. అవినీతిని అడ్డుకునే ఏసీబీలోనే ఓ అధికారి లంచాలకు అర్రులు చాచిన వైనం వెలుగు చూసిన వెంటనే ఇంటెలిజెన్స్ చీఫ్ ఆదేశాల మేరకు వరంగల్ ఇంటెలిజెన్స్ అధికారులు విచారణ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా వరంగల్ ఏసీబీ డీఎస్పీ వేధింపులపై ఏసీబీ డీజీ చారు సిన్హాకు ఫిర్యాదు చేసిన బాధితుల నుంచి ఇంటెలిజెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. ముఖ్యంగా రూ. 20 లక్షల లంచం మొత్తాలు ఎవరి నుంచి ఎవరికి చేరాయి, ఈ అవినీతి వెనుక అవినీతికి పాల్పడిన అధికారికి ఎవరు కొమ్ము కాస్తున్నారన్న అంశాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా ఇంటెలిజెన్స్ అధికారుల బృందం ఆగస్టు 29న ఆదాయానికి మించి ఆస్తుల కేసుతో పాటు బాధితులను విచారించి వాంగ్మూలం సేకరించారు. ఈ వ్యవహారంలో సదరు అవినీతి అధికారికి రూ. 20 లక్షలు లంచం మొత్తాలు అందాయని, మిగిలిన రూ. 80 లక్షల కోసం బినామీల పేరిట వేధింపులకు గురిచేసినట్లు తేలినట్లు సమాచారం. కేంద్ర కార్యాలయంలో వరంగల్ ఏసీబీ డీఎస్పీ లంచాల పర్వంపై హైదరాబాద్లోని ఏసీబీ కేంద్ర కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులు ఈ కేసులో బాధితులను పలుమార్లు ప్రశ్నించి వారి వాంగ్మూలం సేకరించారు. మాజీ ఎంఆర్ఓ ఆదాయానికి మించి ఆస్తుల కేసుకు సంబంధించిన మొత్తం ఎంత మందిని వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య విచారించారు, అందులో ఎవరెవరికి నోటీసులు ఇచ్చారన్న సమాచారం సైతం సేకరించారు. అలాగే బినామీల పేరిట వేధించి, ఆపై బెదిరించి నుంచి కోటిన్నర రూపాయలు లంచం ఎవరి ద్వారా అడిగారు, అందులో రూ. 20 లక్షలు ఎవరి చేతుల మీదుగా అక్రమార్కులకు చేరిందన్న కోణంలోనూ దర్యాప్తు సాగించారు. అదేవిధంగా ఈ కేసులో మొత్తం ఎంత లంచం డిమాండ్ చేశారు, ఆయా మొత్తాలలో ఎవరి వాట ఎంత? అన్న విషయాలపైనా దృష్టి కేంద్రీకరించి కీలక సమాచారం సేకరించారు. రూ. 20 లక్షల లంచం మొత్తాల వ్యవహారంలో ఆడియో రికార్డులను ఏసీబీ




ఉన్నతాధికారులకు చేరినట్లు తెలుసుకున్న అక్రమార్కులు ఆయా సాక్షాలను తారుమారు చేసే యత్నాలను విచారణాధికారులు పసిగట్టినట్లు తెలియవచ్చింది. దీంతో అప్రమత్తమైన విచారణాధికారులు హైదరాబాద్కు చెందిన డీఎస్పీ మరో ముగ్గురు కలిసి పిస్తా హౌస్లో భోజనం చేసిన సమయంలో సీసీ ఫుటేజీ, కాల్డేటా సేకరించడంతో పాటు ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వెరసి సెప్టెంబరు 11 రాత్రి హైదరాబాద్కు చెందిన డీఎస్పీ, బాధితులు కలిసి రూ. 20 లక్షల లంచం ఎవరికి చేరిందన్న వ్యవహారంపై పూర్తి స్థాయి నివేదిక ఏసీబీకి డైరెక్టర్కు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

**ఏసీబీ పరువు**

వరంగల్ ఏసీబీలో అవినీతి భాగోతం ఏసీబీ ప్రతిష్టకు మాయని మచ్చని ఏసీబీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రభుత్వ శాఖల్లో అవినీతి పరులను ఏరివేసే విభాగంలో అవినీతి ఏరులై. పారుతుండటంపై ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఏసీబీ చరిత్రలో ఇంత పెద్ద అవినీతి చోటుచేసుకోవడం ఇదే తొలిసారని, ఇకపై ఇలాంటి అక్రమాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు సమాయత్తమౌతున్నారు. అదేవిధంగా వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారి రూ. 20 లక్షల ముడుపుల వ్యవహారంలో అరోపణలు ఎదుర్కొంటున్న వారిపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. ఈ వ్యవహారంలో అక్రమార్కులు అందుకు కొమ్ము కాసిన వారు సైతం ఒకే బ్యాచ్ అధికారులుగా తేలడంతో వారిపై మూకుమ్మడి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. ఏసీబీలో లంచావతారుల వ్యవహారంపై ఏసీబీ డైరెక్టర్ తీసుకునే చర్యలపై ఇటు సామాన్య ప్రజలు, అటు రాష్ట్ర ఏసీబీ వర్గాలలో ఆసక్తికరంగా మారింది.

# మీకు నష్టం రానివ్వం...

● గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ పరిశ్రమలకు అండగా ప్రభుత్వం
● సీనరేజి చెల్లింపు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం ● ప్రభుత్వానికి పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
● కమిటీ ఏర్పాటు, వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి ● రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం
● ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం



ఒంగోలు, సూర్యప్రతినిధి : గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయ్ కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు.

అన్ని గ్రేడ్‌ల ముడి సరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించాలని యూనియన్ నేతలు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంధ్ర సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు.

ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి వసూలు సంస్థ ప్రతినిధి, ప్రతి అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అసోసియేషన్ బృందానికి మంత్రి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థలు జవాబుదారీతనంతో పనిచేయాలి

● శాసనసభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ వెల్లడి ● నిధులు పొందుతున్న ప్రతి ఒక్కరు పక్కాగా ఆడిట్ నిర్వహించాలి ● ఆదాయ, వ్యయ నివేదికలు తయారు చేయాలి ● ఇప్పటివరకు 30 సంస్థల పరిశీలన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గుంటూరు జిల్లాలో రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, కూన రవి కుమార్ అధ్యక్షతన మంగళవారం పర్యటించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్, ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలపై కమిటీ సమీక్షించింది.కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ప్రతి సంస్థ విధిగా గణాంకాలు, ఆడిట్, విత్తం వివరాలు పక్కాగా ఉండాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలోగా తనిఖీలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల పని సామర్థ్యం, జవాబుదారీతనాన్ని పరిశీలిస్తుందని చెప్పారు. సంస్థలు మంచి పనితీరుతో పనిచేయడం వలన ఆదాయం పెరుగుటకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సంస్థ వార్షిక కార్యకలాపాలు, వార్షిక ఆదాయం, వ్యయంపై విధిగా నివేదికలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సంస్థ కార్యకలాపాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. ఆడిట్ అభ్యంతరాలను సైతం సంస్థలు సమర్పించాలని ఆయన చెప్పారు. సంస్థలు నిర్దేశిత కాలంలో సమర్పించక పోవడానికి అంతర్యాలను ఆరా తీసారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ 182 సంస్థల కార్యకలాపాలను విచారణ చేయనుందని, ఇప్పటి వరకు 30 సంస్థలను పరిశీలించామని తెలిపారు. ఎపి అటవీ అభివృద్ధి సంస్థ గత 8 సంవత్సరాలుగా గణాంకాలు నిబంధనల మేరకు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు.రాష్ట్ర వైద్య సేవలు , మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు వార్షిక నివేదికలు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు.ఆడిట్ అభ్యంతరాలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఆడిట్ అభ్యంతరాలకు బాధ్యులైన ఉద్యోగులపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. రాష్ట్రంలో అటవీ అభివృద్ధి సంస్థను మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. అటవీ శాఖ ఎకో టూరిజం ప్రాజెక్టులను పిపిపి పద్ధతిలో నిర్వహణకు సంబంధించిన అవకాశాలను పరిశీలించాలన్నారు.ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ ఆరు సంవత్సరాలుగా ఆడిట్ చేయకపోవడాన్ని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి నివేదికలు తాజా పరచాలని ఆదేశించారు. ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మినహా ఇతర అధికారులు హాజరు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమీక్షను నిర్వహించలేదు.ఎపి అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్.ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే మార్చి మాసంతానికి గణాంకాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా మాట్లాడుతూ సంస్థ చేపట్టిన అంశాలను వివరించారు. 293 పనులను రూ.14,820 కోట్లతో చేస్తుందని, ఇప్పటి వరకు రూ.3947 కోట్ల విలువ గల పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.

ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ



రెండు, మూడు వారాల్లో గణాంకాలు అప్ డేట్ చేస్తామన్నారు. బోర్డు మీటింగ్ సైతం ఈ నెల 27న జరుపనున్నామని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రారంభించుటకు, కర్నూలు ఎయిర్ పోర్ట్ కు మరిన్ని ఎక్కువ విమాన రాకపోకలు పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అదనంగా తొమ్మిది ఎయిర్ పోర్ట్ లు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, కుమార్ రాజా వర్లా, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, బుచ్చిరెడ్డి రామగోపాల రెడ్డి, కాంట్రాక్టర్ ఇషాక్ భాషా, గౌతు శిరీష ఐతబతుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, కమిటీ సహాయ కార్యదర్శి యు.నాగమునయ్య, ప్రిన్సిపాల్ ఆడిట్ అండ్ అకౌంట్స్ జనరల్ కార్యాలయ సీనియర్ ఆడిట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గృహిణుల సేవలు వెలకట్టలేనివి..

● మహిళల శ్రమలో అంతా భాగస్వాములు కావాలి ● కేవీఎస్ సిద్ధార్థ కాలేజీలో ఘనంగా 'జాతీయ గృహిణుల దినోత్సవం'
● ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతీ క్షణం జీవితాన్ని తన కుటుంబం కోసమే ఖర్చు పెడుతూ తాను వెలుగుతూ, కరిగిపోతున్న గృహిణుల త్యాగం కొలవలేమని.. వారి సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. విజయవాడలోని కేవీఎస్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ కళాశాలలో సోమవారం 'జాతీయ గృహిణుల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. మార్పు ట్రస్టు, మహిళా స్టడీసెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిక ఈ కార్యక్రమానికి డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహిణులు వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడి. వారి శ్రమలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉంటూ సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలన్నారు.

ఇంటి వాతావరణంలో తల్లులు తమ పిల్లల్ని పెంచేటప్పుడు అమ్మాయిలను, అబ్బాయిలను లింగ ఆధారంగా అణిచి వేయరాదని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్దపీట వేయాలన్నారు. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు, ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. మహిళల్లో ముఖ్యంగా గృహిణుల్లో చాలామందికి పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుంది అని ఆరోగ్య సర్వే పేర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో ఎక్కువగా వీరికే నష్టం వాటిల్లిందని.. ఇంట్లో తల్లిదండ్రులు, అత్తమామలుల భర్త పిల్లల పోషణలోనే గృహిణుల జీవితం గడిచిపోతుందన్నారు. దీంతో వారి ఆరోగ్యం క్షీణిస్తుందని బాధను వ్యక్తం చేశారు. చదువుకుని, ఉద్యోగం చేస్తున్న గృహిణుల జీవితాల్లో కూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉందని, బాలికలు, మహిళలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వరల్డ్ కప్ కాంపిటీషన్ లో ఇండియా తరఫున ఆడి గెలిచిన ఉమెన్ క్రికెట్ టీమ్ కు కేక్ కటింగ్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పు ట్రస్ట్ అధినేత ఆర్. సూయజ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సుమతి, తదితరులు పాల్గొన్నారు.



# శుభ ప్రదం

# కార్తీక పౌర్ణమి

## పుణ్యఫలం అందించే దేవాలయ సందర్శనం

## ప్రత్యేకత విశిష్టతల హరిహరుల దర్శనం

**కార్తీక మాసం ప్రతీ రోజూ శుభప్రదమైనదే. ఒక్కో రోజుకు ఒక్కో విశిష్టత ఉంది. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి, కార్తీక ఏకాదశి, ద్వాదశి, సోమవారాలు మరింత పవిత్రంగా భావిస్తారు. ఈ రోజుల్లో చేసే పూజలు, ఆచరించే ఉపవాసాలు ఇంకా పవిత్రమైనవిగా విశ్వసిస్తారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజును అత్యంత విశిష్టమైదిగా పూజలు, నోములు ఆచరిస్తారు. ఈ రోజున ఉదయాన్నే నదులు, కాలువలు, బావి వద్ద లేదా ఇంట్లోనే చన్నీటి స్నానం చేసి తులసి కోట నేతిదీపాలు వెలిగిస్తారు. కొందరు ఉసిరి దీపాలు వెలిగిస్తారు. భోళాశంకరుడిని, శ్రీమహావిష్ణువుని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. చాలా మంది కార్తీక పురాణం చదువుతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కార్తీక పౌర్ణమి 2025 తేదీ, తిథి, పూజకు శుభ సమయం వంటి విషయాలు తెలుసుకుందాం**

***కార్తీక పౌర్ణిమ నాడు దీపాలు వెలిగించడం హిందూ మతంలో చాలా ముఖ్యమైనది. హవనము, దానము, గంగా స్నానము మరియు పూజలు ఈ రోజున ప్రత్యేకించి ముఖ్యమైనవి. హిందూ విశ్వాసాలలో కార్తీక పూర్ణిమ అత్యంత ముఖ్యమైన పూర్ణిమగా పరిగణించబడుతుంది, ఇది భగవంతుడిని సంతోషపెట్టడానికి ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. కార్తీక పౌర్ణమికి ఉన్న విశిష్టత చెప్పకుంటే చాలా ఉంది. కార్తీక పౌర్ణమి నాడు భక్తిశ్రద్ధతో వ్రతాలు, నోములు చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అలాగే కార్తీక మాసంలో నది స్నానం, దీపారాధన ఇవన్నీ కూడా విశేష ఫలితాలను తీసుకువస్తాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజున గంగా స్నానాలకు ఎంతో పవిత్రత ఉంది.***

కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. ఈ పవిత్ర దినాన విష్ణు ఆలయంలో స్తంభ దీపం పెట్టినవారు శ్రీమహా విష్ణువుకి ప్రీతివంతులవుతారు. ఈ దీపాన్ని చూసినవారి పాపాలు పటాపంచలవుతాయని విశ్వసిస్తారు. స్తంభ దీపం పెట్టని పిత్రు దేవతలకు నరక విముక్తి కలగదంటారు. నదీ తీరాల్లో దీపాలు వెలిగించే వారు అరటి దొప్పల్లో వెలిగించి నదుల్లో వదులుతారు. అలాంటి అవవకాశం లేని వారు ఇంట్లో తులసి చెట్టు దగ్గన అరటి దొప్పల్లో దీపం వెలిగించుకోవచ్చని పండితులు చెబుతున్నారు. కార్తీక పౌర్ణమి రోజున న చేసే దీపారాధన వలన ఇహ లోకంలో సుఖ సౌఖ్యాలు... జీవితానంతరం ముక్తి లభిస్తుందని పండితులు చెబుతున్నారు.హిందూ పంచాంగం ప్రకారం ఈ ఏడాది కార్తీక పౌర్ణమి తిథి నవంబర్ 4 రాత్రి 10.30 గంటలకు ప్రారంభమవుతుంది. అనంతరం నవంబర్ 5వ తేదీ సాయంత్రం కు ముగుస్తుంది. నవంబర్ 5వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం 6.48 గంటల వరకు పౌర్ణమి ఉంటుంది. అంటే ఈ ఏడాది పౌర్ణమి ఘడియల్లోనే సూర్యోదయం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఉదయ తిథి ప్రకారం నవంబర్ 5వ తేదీన కార్తీక పౌర్ణమి 2025 జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు. ఈ కార్తీక పౌర్ణమి రోజు సముద్ర స్నానం లేదా నదీ స్నానం చేసి కుదరకపోతే పవిత్ర స్నానం ఆచరించిన తర్వాత 365 వత్తులతో దీపారాధన చేయడం, ఉపవాసం ఆచరించడం, శివకేశవులను పూజించడం మంచిది. అంతే కాకుండా కార్తీక పౌర్ణమి రోజు కార్తీక నోములు నోచుకుంటే లక్ష్మీ కటాక్షం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

కార్తీక పౌర్ణమి రోజు నదీ స్నానం చేయాలనుకునే వాళ్లు నవంబర్ 5వ తేదీన ఉదయం 4.52 గంటల నుంచి 5.44 గంటల లోపు చేస్తే మంచిదని పండితులు చెబుతున్నారు. ఇక కార్తీక పౌర్ణమి 2025 రోజు పూజ చేయడానికి ఉదయం 7.58 గంటల నుంచి 9.00 గంటల వరకు అనుకూలంగా ఉందట. అలాగే.. సాయంత్రం పూట దీపారాధన చేయడానికి సాయంత్రం 5.15 గంటల నుంచి 7.05 గంటల వరకు అనుకూలంగా ఉంటుందని చెబు తున్నారు. (గమనిక ఆయా ప్రాంతాలు, పద్ధతులు, పరిస్థితులు బట్టి స్వల్ప మార్పులు ఉండొచ్చు). ఈ సమయంలో శివుడికి, శ్రీమహావిష్ణువు పూజ చేసి నక్షత్రం దర్శనం చేసుకున్న తర్వాత ఉపవాసం విరమించవచ్చు

**కార్తీక పౌర్ణమి తిథి ఎప్పుడు?**

పంచాంగం ప్రకారం, పౌర్ణమి తిథి నవంబర్ 4 రాత్రి 10:30 గంటలకు మొదలవుతుంది. ఇది నవంబర్ 5 సాయంత్రం 6:48 వరకు ఉంటుంది. సూర్యోదయం నుంచి సాయంత్రం వరకు తిథి ప్రభావం నవంబర్ 5నే ఎక్కువగా ఉంది కాబట్టి, ఆ రోజునే ఈ వ్రతాన్ని ఆచరించడం శ్రేయస్కరం. ఈ రోజున పవిత్ర నదిలో స్నానం చేసి శివార్చన చేయడం వల్ల పాపాలు తొలగి పుణ్యం దక్కుతుంది.

**ముఖ్య పూజా సమయాలుబీ** భక్తులు ఈ పవిత్ర దినాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అనువైన

**నదీ స్నానం (బ్రహ్మ ముహూర్తం):** నవంబర్ 5 ఉదయం 4:52 నుంచి 5:44 వరకు
పూజా సమయం: ఉదయం 7:58 నుంచి 9:00 వరకు
సాయంత్ర దీపారాధన: సాయంత్రం 5:15 నుంచి 7:05 వరకు

**365 వత్తుల దీపారాధన :** కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులు వెలిగిస్తే, 365 రోజులు దీపారాధన చేసిన ఫలితం దక్కుతుంది. ఉపవాసం ఉండి ఈ దీపారాధన చేస్తే భగవంతుని అనుగ్రహం లభిస్తుంది.

**ఉసిరికాయ దీపం:** సాయంత్రం ఉసిరికాయలో ఆవు నెయ్యి పోసి దీపం వెలిగించడం వల్ల సకల శుభాలు కలుగుతాయి. లక్ష్మీదేవికి ఉసిరికాయ అంటే చాలా ప్రీతి. ఈ ఆచారంతో ధనలాభం, సౌభాగ్యం దక్కుతాయి. ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం కూడా ఈ మాసంలో ఎంతో విశేష ఫలితాన్నిస్తుంది.

**దీపం వెలిగించే సరైన పద్ధతి :** దీపారాధన చేసేటప్పుడు కొన్ని నియమాలు పాటించాలి:

**వెలిగించే విధానం:** అగ్గిపుల్ల, కొవ్వొత్తి వాడకూడదు. అగరబత్తితో మాత్రమే వత్తులను వెలిగించాలి.

**ఎవరు చేయాలి:** ఇంటి యజమాని స్వయంగా ఈ దీపారాధన చేస్తే అత్యుత్తమ ఫలితాలు ఉంటాయి.

**మంత్రం:** వత్తులు వెలిగించిన తర్వాత అక్షింతలు చల్లుతూ "దామోదరం ఆవాహయామి" లేదా "త్రయంబకం ఆవాహయామి" అని ఉచ్చరించాలి. ఈ నియ మాలతో కార్తీక పౌర్ణమిని ఆచరిస్తే శివానుగ్రహం, లక్ష్మీకటాక్షం పొందుతారు.కార్తీక పౌర్ణమి నాడు ఉదయాన్నే నిద్ర లేచి పవిత్ర స్నానం చేసి విష్ణువును, లక్ష్మీదేవిని ఆరాధించాలి.నదిలో దీపాలను దానం చేస్తే మంచిది. అలా కుదరకపోతే ఆలయంలో దీపాన్ని దానం చేయండి. విష్ణు సహస్రనామ పారాయణం చేస్తే ఎంతో మంచి జరుగుతుంది.చంద్రుడికి పచ్చిపాలను నీటిలో కలిపి అర్పిస్తే విశేష ఫలితాలను పొందవచ్చు. గోదానంచేయడం ఎంతో మంచి ఫలితాన్ని ఇస్తుంది.బెల్లం, దుస్తులు వంటి వాటిని పేదలకు దానం చేస్తే మనిషికి శుభం జరుగుతుంది.


### కార్తీక పౌర్ణమి దీపం

#### పెడుతూ చదవాల్సిన శ్లోకం

కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః
జలే స్థలే యే నివసంతి జీవాః!
దృష్ట్వా ప్రదీపం నచ జన్మ భాగినః
భవంతి త్వం శ్వపచాహి



కార్తీక పౌర్ణమి నాడు చేయకూడనివి..
కార్తీక పౌర్ణమి నాడు ఇంట్లో చీకటిగా ఉండకుండా చూసుకోవాలి.



ఇంటికి వచ్చిన పేదలు, నిస్సహాయులను ఖాళీ చేతులతో పంపించడం మంచిది కాదు.
పెద్దవారిని అవమానించడం, అసభ్యకరంగా మాట్లాడడం కూడా మంచిది కాదు.
కార్తీక పౌర్ణమి నాడు ఈ వస్తువులను దానం చేస్తే లక్ష్మీదేవి సంతోషిస్తుంది
కార్తీక పౌర్ణమి నాడు వస్త్రదానం చేస్తే ఎంతో మంచి జరుగుతుంది. అలాగే పేదవారికి, లేని వారికి ఆహారాన్ని దానం చేయడం ఎంతో విశేష ఫలితాలను ఇస్తుంది. కార్తీక పౌర్ణమి నాడు బెల్లాన్ని దానం చేస్తే లక్ష్మీదేవి సంతోషిస్తుంది. ఈ విశేషమైన రోజున తులసి, రావి చెట్ల ముందు దీపదానం చేస్తే సంతోషం, శ్రేయస్సు, శాంతి కలుగుతాయి.

## కార్తీక పౌర్ణమి నాడు అయిదు పనులు



**గంగాస్నానం..** కార్తీక మాసంలో స్నానానికి చాలా ప్రాధాన్యత ఉంది. కార్తీక స్నానాల పేరిటి ఇవి ప్రాచుర్యం పొందాయి కూడా. కార్తీక మాసంలో నదులు, కాలువలు, కుదిరితే సముద్ర స్నానం.. కుదరని వారు కనీసం ఇంట్లోనే జీవనదులను ఆవాహన చేసే మంత్రం చెప్పుకుని ఇంట్లోనే చన్నీటి స్నానం చెయ్యాలని అంటుంటారు. అధికశాతం మంది వీటిని పాటిస్తారు కూడా. కార్తీక పౌర్ణమి రోజు అయినా నదీ స్నానం చేయాలని అంటున్నారు. ఈ స్నానం వల్ల తెలిసో తెలియకో చేసిన పాపాలు శిస్తాయని నమ్ముతారు. గంగాస్నానానికి వెళ్లలేని వారు ఇంట్లోనే గంగాజలాన్ని నీటిలో కలిపి స్నానం చేస్తే మంచిది.

**ఉపవాసం..** కార్తీక పౌర్ణమి రోజు ఉపవాసం ఉండి విష్ణువును పూజించడం మంచిది. చాలామంది కార్తీక మాసం అంటే కేవలం పరమేశ్వరుడికి ప్రీతి కరం అని అనుకుంటారు. కానీ హరిహరులకు ఇద్దరికీ కార్తీక మాసం ప్రీతికరమే.. ముఖ్యంగా విష్ణు సహస్రనామ పారాయణ చేస్తే చాలా మంచిది. కార్తీక పౌర్ణమి రోజు ఉపవాసం ఉండి, విష్ణువును పూజించి, విష్ణు సహస్రనామ పారాయణ చేస్తే ఎంతో పుణ్యం.

**దీపదానం..** కార్తీక మాసంలో దీపాలు వెలిగించడమే కాదు.. దీపదానం చేయడం వల్ల కూడా పుణ్యం వస్తుంది. ఇందుకోసం ఇళ్లలో, ఆలయాలలో, నదీ ఒడ్డున దీపాలు వెలిగించడమే కాకుండా దీపాలు దానం ఇవ్వాలి. బ్రాహ్మణులకు దానం ఇవ్వడం మంచిది. ఇలా చేయడం వల్ల జీవితంలో చీకట్లు తొలగి వెలుగు సంతరించుకుంటుందని చెబుతారు.

**విష్ణువు ఆరాధన..** హరిహరులకు కార్తీక మాసం ప్రీతికరం అని చెప్పుకున్నట్టే.. వాటిని పాటించాల కూడా. విష్ణువును పూజించడం, విష్ణువు ఆలయాన్ని సందర్శించడం, విష్ణు సహస్రనామ పారాయణ గొప్ప ఫలితాన్ని ఇస్తాయి. అలాగే "ఓం నమో భగవతే వాసుదేవాయ" లేదా "ఓం శ్రీ విష్ణవే నమః" వంటి మంత్ర జపం చేయడం వల్ల అంతా మంచే జరుగుతుంది. విష్ణువు ఫొటో లేదా విగ్రహానికి తులసిని సమర్పించడం వల్ల విష్ణువు సంతోషిస్తాడు. తులసి, పువ్వులు, గంధం, అగరొత్తులు.. ఇలా అన్నీ సమర్పించి పూజించాలి.

**దానం..**కార్తీక పౌర్ణమి రోజు చేసే దానం బోలెడు రెట్ల ఫలితాన్ని ఇస్తుంది. ఈ రోజు పేదలకు, బ్రాహ్మణులకు బట్టలు, ధాన్యం, నీరు, ఇతర అవసరమైన వస్తువులు దానం ఇవ్వడం వల్ల మంచి జరుగుతుంది. అలాగే దీపదానం, ఉసిరికాయ దానం వంటివి ఇవ్వడం కూడా మంచిది. ఇవే కాకుండా ఆవులకు ఆహారం పెట్టడం, ధాన్యం తినిపించడం మరింత పుణ్యం.

## పురాణ ప్రాశస్త్యం

. శివునికి, విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున మానవాళికి వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో ప్రాశస్త్యం కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి.

ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే పూజల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి పూజల ఫలితం ఒక్కటీ మరొక ఎత్తు, అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి. వైజ్ఞానిక పరంగా ఆలోచించి చూడగా ఈ కార్తీక దీపాలను వెలిగించే అనేక దీపాల వల్ల వాటి నుండి వచ్చే వాయువుల వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించి, వాతావరణం శుద్ధి అవుతుంది. తద్వారా మనకు ఆరోగ్యం చేకూరుతుంది. ఈ పౌర్ణిమకు త్రిపుర పూర్ణిమ అని మరొకపేరు.

తారకాసురుడి ముగ్గురు కుమారులూ బ్రహ్మను మెప్పించి, ఎక్కడికైనా స్వేచ్ఛగా సంచరించగలిగే మూడు పురాలను వరంగా పొందారు. ఎవరివల్లా మరణం లేకుండా వరంకోరారు. అది సాధ్యం కాదన్నాడు బ్రహ్మ. అలాగైతే రథం కాని రథం మీద, విల్లుకాని విల్లుతో, నారికాని నారి సారించి, బాణంకాని బాణం సంధించి, మూడు నగరాలూ ఒకే సరళ రేఖలోకి వచ్చాక ఒకే బాణంతో ముగ్గురినీ ఏకకాలంలో కొడితేనే మరణం సంభవించేలా వరం కోరారు. ఇవ్వక తప్పలేదు బ్రహ్మకు. ఆ వర బలంతో పట్టణాలతో సహా సంచారం చేస్తూ లోకాలన్నింటా కల్లోలం సృష్టిస్తున్నారు. వివిధ లోకవాసులు బ్రహ్మకు మొర పెట్టుకున్నారు. వరం ఇచ్చింది తానే కాబట్టి ఏమీ చేయలేనన్నాడు. విష్ణువు దగ్గరకెళ్ళమని ఉపాయం చెప్పాడు. విష్ణువు కూడా తనకా శక్తిలేదని, వారిని వెంటపెట్టుకుని శివుడి దగ్గరకు వెళ్లాడు. దేవతలందరూ సహకరిస్తే



తానీపని చేయగలనన్నాడు శివుడు. ఆ మాటతో భూమి రథం కాని రథంగా మారింది. మేరు పర్వతం విల్లుకాని విల్లుగా, ఆదిశేషువు అల్లెతాడు కాని అల్లెతాడుగా, శ్రీమహావిష్ణువు బాణం కాని బాణంగా మారారు. వీరందరి సమాహార శక్తితో శివుడు త్రిపురాసురులను సంహరించాడని, అందువల్ల ఈ పేరు వచ్చిందనీ పురాణ కథనం. ఈరోజు చేసే స్నానం, దీపారాధన, ఉపవాసం లాంటి అన్నింటిలోనూ ఆరోగ్య, ఆధ్యాత్మిక భావనలు అంతర్లీనంగా ఉన్నాయి.ఈ మాసమంతా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయడం వలన ఈ కాలపు వాతావరణపరంగా మనకు ఎంతో ఆరోగ్యప్రదం. ప్రస్తుత కాలంలో ఉద్యోగాల బిజిలో కాని ఇతర ఏ కారణం చేతన్కెనా రోజు దేవుని పూజించి దీపారాధన చేసే సమయం లేనివారు, ఆచరించలేని వారు ఈ పౌర్ణమినాడు ఆచరిస్తే చాలు, నెలంతా చేసిన ఫలితం కలుగుతుంది.

# ‘విశ్వ’విజేతల స్ఫూర్తిదాయక ప్రస్థానాలు

- భారత మహిళల క్రికెట్ జట్టు లోని ప్లేయర్ల ఎమోషనల్ స్టోరీలు
- చాలామంది నిరుపేద కుటుంబాల వారే
- గల్లీ క్రికెట్ నుంచి టీమిండియా దాకా ఎదిగిన వైనాలు




విజయం’ చెప్పుకోవడానికి ఈజీగా, సింపుల్గా ఉంటుంది. కానీ దాని వెనుక చాలా పెద్ద శ్రమ, ఎనలేని త్యాగం దాగి ఉంటాయి. ‘మహిళల క్రికెట్ ప్రపంచ కప్ - 2025’ను సాధించిన టీమ్ఇండియా ప్లేయర్ల జీవితాలను, కెరీర్ ప్రస్థానాన్ని తరచి చూస్తే స్ఫూర్తిదాయక ఘట్టాలు ఎన్నో ఉంటాయి. ఒకప్పుడు వస్త్రాల పీలికల బాల్స్, టెన్నిస్ బాల్తో ప్రాక్టీస్ చేసిన ప్లేయర్లు కూడా జగజ్జేతగా నిలిచిన టీమిండియాలో ఉన్నారు. ఓ ప్లేయర్ అయితే క్రికెట్ కోచింగ్ కోసం అబ్బాయిలా మారువేషం వేసుకొని గ్రౌండ్కు వెళ్లేది. మరో ప్లేయర్ చిన్నప్పటి నుంచి బాయ్స్ టీమ్తో క్రికెట్ ఆడి రాటుదేలింది. ఓ నిరుపేద కార్పెంటర్ కూతురు సైతం మన టీమిండియాలో ఉంది. ఈ ‘విశ్వ’విజేతల స్ఫూర్తిదాయక ప్రస్థానాల నుంచి మనమూ కొంత నేర్చుకుందాం.

**శ్రీ చరణి :** ఆంధ్రప్రదేశ్కు చెందిన శ్రీ చరణి భారత మహిళల క్రికెట్ టీమ్లో అద్భుతమైన స్పిన్నర్. ఈ వరల్డ్ కప్లో ఆమె స్పిన్ మాయాజాలం ఆస్ట్రేలియా ప్లేయర్ల పాలిట పీడకలగా మారింది. శ్రీ చరణి రామచరణ్ ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నారు. తల్లి లక్ష్మీ దేవి గృహిణి. పాఠశాల రోజుల నుంచే ఆమెకు క్రికెట్పై ఆసక్తి ఎక్కువ. తోటి క్లాస్మేట్స్ అందరూ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలకు రెడీ అవుతుంటే, శ్రీ చరణి మాత్రం స్థానిక క్రికెట్ అకాడమీలో ట్రైనింగ్ తీసుకున్నారు. మండే ఎండల్లో అవిశ్రాంతంగా బౌలింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ అంకితభావాన్ని చూసిన తర్వాత తల్లిదండ్రులకు ఆమెపై నమ్మకం పెరిగింది. ఈ నమ్మకాన్ని శ్రీ చరణి నిలబెట్టారు.

**అరుంధతి రెడ్డి :** తెలంగాణకు చెందిన అరుంధతి రెడ్డి తొలుత తిరస్కరణలను ఎదుర్కొన్నారు. ఆమెను వన్డే జట్టులోకి తీసుకోవడానికి ప్రారంభంలో నిరాకరణ ఎదురైంది. చివరకు జట్టులో చోటు లభించాక, అరుంధతి ఆల్ రౌండర్గా రాణించారు. ఈమె తల్లి భాగ్యా రెడ్డి మాజీ వాలీబాల్ ప్లేయర్. సోదరుడు రోహిత్ రెడ్డి స్ఫూర్తితో క్రికెట్లోకి అరుంధతి అడుగుపెట్టారు.

**కాశ్వీ గౌతమ్ :** కాశ్వీ గౌతమ్ చండీగఢ్లో జన్మించారు. వీరిది పేద కుటుంబం. ఆమె ఒకప్పుడు వస్త్రాల పీలికలతో చేసిన బాల్తో బౌలింగ్ ప్రాక్టీస్ చేశారు. క్రికెట్ ఆడే క్రమంలో ధరించడానికి చెప్పులు కూడా కాశ్వీ గౌతమ్కు ఉండేవి కావు. అయితే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ నుంచి ఆమెకు రూ.2 కోట్ల కాంట్రాక్టు లభించింది. ఇక వరల్డ్ కప్లో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు.

క్రాంతి గౌడ్ : మధ్యప్రదేశ్లోని ఓ కుగ్రామానికి చెందిన క్రాంతి గౌడ్ ఒక మాజీ పోలీసు కానిస్టేబుల్ కుమార్తె. అబ్బాయిలు టెన్నిస్ బాల్తో క్రికెట్ ఆడుతుండగా చూసి, ఆమెకు క్రికెట్పై ఆసక్తి కలిగింది. తొలినాళ్లలో టెన్నిస్ బాల్తోనే ఆమె క్రికెట్ ఆడేవారు. కాలక్రమంలో క్రాంతి గౌడ్ అద్భుతమైన పేసర్గా ఎదిగింది.

షెఫాలీ వర్మ : షఫాలీ వర్మ హరియాణాలోని రోహ్తక్ వాస్తవ్యురాలు. స్థానికంగా అబ్బాయిలకు మాత్రమే క్రికెట్ కోచింగ్ ఇచ్చేవారు. దీంతో క్రికెట్ కోచింగ్ కోసం ఆమె అబ్బాయిలా వేషం వేసుకొని గ్రౌండ్కు వెళ్లేది. టీ20 ప్రపంచ కప్ ఆడిన అతి పిన్న వయస్కురాలిగా షఫాలీ వర్మ రికార్డును నెలకొల్పింది. వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ల బ్యాటింగ్ను ఇష్టపడే షెఫాలీ వర్మ వాళ్ల తరహాలోనే అద్భుత బ్యాటింగ్ చేస్తుంది. ప్రతికా రావల్ గాయపడటంతో, ఆమె స్థానంలో షఫాలీ వర్మను చివరి నిమిషంలో టీమ్ఇండియాలోకి తీసుకున్నారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో ఆమెనే టాప్ స్కోరర్. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ను సైతం దక్కించుకుంది.

**హర్మన్ప్రీత్ కౌర్ :** హర్మన్ప్రీత్ కౌర్ పంజాబ్లోని మోగా వాస్తవ్యురాలు. క్రికెట్లో రాటుదేలేందుకు ఆమె బాల్యంలో అబ్బాయిల క్రికెట్ టీమ్లలో ఆడింది. వీరేంద్ర సెహ్వాగ్ బ్యాటింగ్ అంటే ఆమెకు చాలా ఇష్టం. 2017 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్లో ఆమె 171 పరుగులు చేసి నాటౌట్గా నిలిచింది. వరల్డ్ కప్లో 5వసారి ఆడే క్రమంలో ట్రోఫీని ముద్దాడే అవకాశం హర్మన్ప్రీత్ కౌర్కు దక్కింది.

**దీప్తి శర్మ :** ఆగ్రాకు చెందిన దీప్తి శర్మ వరల్డ్ కప్ ఫైనల్లో 50 పరుగులు చేయడంతో పాటు 5 వికెట్లు పడగొట్టింది. దీంతో ఆమెను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వరించింది. దీప్తి శర్మ సోదరుడు సుమిత్కు కూడా క్రికెట్ అంటే బాగా ఇష్టం. కానీ ఆయనకు తగిన ప్రోత్సాహం లభించలేదు. దీంతో ఓ ప్రైవేటు ఉద్యోగంలో చేరారు. అయితే తన ఉద్యోగాన్ని వదిలేసి మరీ సోదరి దీప్తి శర్మకు రెండేళ్ల పాటు క్రికెట్లో కోచింగ్ ఇచ్చారు. ఆయన శ్రమకు ఫలితంగా దీప్తి శర్మకు టీమిండియాలో చోటుదక్కింది.

**అమన్జోత్ కౌర్ :** అమన్జోత్ కౌర్ పంజాబ్లోని మొహాలిలో జన్మించారు. ఆమె తండ్రి భూపిందర్ సింగ్ ఒక చిన్న వడ్రంగి వర్క్షాప్ నడిపేవారు. తల్లి రంజీత్ కౌర్ గృహిణి. అయినా తన కూతురిని క్రికెట్లో భూపిందర్ సింగ్ ప్రోత్సహించారు. తన చిన్నపాటి పొదుపు డబ్బులన్నీ కూతురి కోసం ఖర్చు చేశారు. క్రికెట్ ప్రాక్టీస్కు భంగం కలగకూడదనే ఉద్దేశంతో, ఓసారి అమ్మమ్మ గుండెపోటు వార్తను కూడా అమన్జోత్కు ఆమె తండ్రి చెప్పలేదు. ఆయన శ్రమకు తగిన ఫలితాన్ని అమన్జోత్ కౌర్ సాధించిపెట్టింది. ఈ ప్రపంచ కప్లో ఆల్ రౌండర్గా రాణించింది. ఫైనల్ మ్యాచ్లో లారా వోల్వార్ట్ కీలకమైన క్యాచ్ను పట్టింది.

**రాధా యాదవ్ :** రాధా యాదవ్ తండ్రి పేరు ఓంప్రకాశ్ యాదవ్. ఈయన ముంబయిలోని కాందివలిలో కూరగాయల దుకాణం నడిపేవారు. ఈ సామాన్య కుటుంబం నుంచి స్టార్ క్రికెటర్గా రాధా యాదవ్ ఎదిగారు. ఆమె గొప్ప ఫీల్డర్. ఎడమచేతి వాటం స్పిన్నర్ కూడా.

**రేణుక ఠాకూర్ :** హిమాచల్ ప్రదేశ్కు చెందిన కేహర్ సింగ్ ఠాకూర్కు క్రికెట్ అంటే పిచ్చి. ఆయన తన కూతురు క్రికెటర్ కావాలని కలలు కనేవారు. తండ్రి కలను రేణుక ఠాకూర్ నిజం చేశారు. హిమాచల్లోని ధర్మశాల అకాడమీలో శిక్షణ పొంది టీమ్ఇండియాలో చోటు సంపాదించారు. మన టీమ్లో ప్రముఖ న్యూ బాల్ బౌలర్గా ఎదిగారు. రేణుక బౌలింగ్ చేసే చేయిపై ఒక టాటూ ఉంది. దానిపై ఓ తండ్రి తన కూతురితో ఆడుకుంటున్న బొమ్మ ఉంటుంది.

**జెమిమా రోడ్రిగ్స్ :** జెమిమా రోడ్రిగ్స్ ముంబయిలోని బాంద్రా గల్లీ క్రికెట్ నుంచి భారతదేశ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ ఉమన్ స్థాయికి ఎదిగారు. ఆమె తండ్రి ఇవాన్ రోడ్రిగ్స్ పాఠశాలలో జూనియర్ కోచ్గా వ్యవహరించేవారు. జెమిమా రోడ్రిగ్స్ తన సోదరులకు బౌలింగ్ చేస్తూ క్రికెట్ నేర్చుకుంది. ఆమెకు మొదటి కోచ్ తండ్రే. తొలుత పాఠశాలలో బాలికల క్రికెట్ జట్టును లీడ్ చేసే స్థాయికి జెమిమా ఎదిగింది. అనంతరం అంచెలంచెలుగా టీమ్ఇండియా స్థాయికి చేరుకుంది. సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై భారత్ గెలిచింది. ఈ మ్యాచ్లో జెమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వచ్చింది. దీనిపై చాలా మంది విమర్శలు చేశారు. ఇప్పుడు టీమ్ఇండియా విశ్వవిజేతగా నిలవడంతో, విమర్శకుల నోళ్లకు తాళాలు పడ్డాయి.

**రిచా ఘోశ్ :** బంగాల్లోని సిలిగురికి చెందిన రిచా ఘోశ్ తన తండ్రి దగ్గరే క్రికెట్ కోచింగ్ తీసుకుంది. టీమ్ఇండియాకు ఎంపికైన తొలి స్పెషలిస్ట్ వికెట్ కీపర్ ఈమెనే. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్కు దిగి బలమైన షాట్స్ కొట్టడంలో దిట్ట. 2020లో భారత టీ20 ప్రపంచ కప్ జట్టులో అతి పిన్న వయస్కురాలు ఆమెనే. వికెట్ కీపింగ్ చేస్తూ ఎన్నో అద్భుతమైన క్యాచ్లు పట్టింది.

**స్మృతి మంధాన :** ఈమె తన సోదరుడిని స్ఫూర్తిగా తీసుకొని క్రికెట్లోకి వచ్చారు. స్మృతి మంధాన సోదరుడి పేరు శ్రావణ్ మంధాన. ఆయన మహారాష్ట్రలోని సాంగ్లి తరపున జిల్లా స్థాయిలో క్రికెట్ ఆడారు. ఇప్పుడు బ్యాంక్ మేనేజర్గా పనిచేస్తున్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి పేరును తెచ్చుకున్నారు. ఈసారి వరల్డ్ కప్లో మన జట్టులో అత్యధిక స్కోరర్ ఆమెనే ప్రతికా రావల్:ప్రతికా రావల్ దిల్లీ వాస్తవ్యురాలు. ఓసారి టీమ్ఇండియా నుంచి షెఫాలీ వర్మను తప్పించగా, ఆ ఛాన్స్ను ప్రతికా రావల్ దక్కించుకుంది. అప్పటి నుంచి జట్టులో స్థిరమైన చోటును సంపాదించుకుంది. అయితే ఈ వరల్డ్ కప్లో బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో ఆమెకు గాయమైంది. దీంతో జట్టుకు దూరమైంది. అయినప్పటికీ ఈ వరల్డ్ కప్లో అత్యధిక పరుగులు చేసిన భారత ప్లేయర్ల జాబితాలో ప్రతికా రావల్ పేరు కూడా ఉంది.

**స్నేహ్ రాణా :** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్లో స్నేహ్ రాణాను ఏ టీమ్ కూడా కొనలేదు. కానీ ఇప్పుడు విశ్వవిజేతగా నిలిచిన టీమ్ఇండియాలో ఆమె కీలక పాత్రను నిర్వర్తించారు. తద్వారా తానేంటో నిరూపించి చూపించారు. ఈ ప్రపంచ కప్లో ఆమె టాప్ స్పిన్నర్ మాత్రమే కాదు, భారత బ్యాటింగ్ ఆర్డర్లో గొప్ప హిట్టర్ కూడా.

**ఉమా చెత్రి :**అసోంకు చెందిన ఉమా చెత్రికి ఎంఎస్ ధోనీ బ్యాటింగ్ స్టైల్ అంటే మహా ఇష్టం. ఈ ప్రపంచ కప్లో ఆడిన భారత జట్టులో ఈశాన్య రాష్ట్రాల తరఫున ప్రాతినిధ్యం వహించిన ఏకైక ప్లేయర్ ఈమెనే.

# మీరాబాయి చానుకు ఎదురుదెబ్బ




లాస్ ఏంజెల్స్లో జరగనున్న 2028 ఒలింపిక్స్లో భారత వెయిట్లిఫ్టర్ మీరాబాయి చాను కొత్త సవాలును ఎదుర్కోవలసి ఉంటుంది, ఎందుకంటే ఈ పోటీ కోసం కొత్త వెయిట్ కేటగిరీలను ప్రకటించారు. అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య కొత్త ఒలింపిక్ విభాగాన్ని ప్రవేశపెట్టింది మరియు మీరాబాయి యొక్క 49 కిలోల బరువు కేటగిరీని రద్దు చేశారు. వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్ల సంఖ్యను 12కి పెంచినప్పటికీ ఇది జరిగింది, ఇది 2024 పారిస్ క్రీడల నుండి పెరుగుదల. 2020లో టోక్యో ఒలింపిక్స్లో 49 కిలోల విభాగంలో చాను రజతం గెలుచుకుంది మరియు గత సంవత్సరం పారిస్ ఒలింపిక్స్లో నాల్గవ స్థానంలో నిలిచింది. ఇప్పుడు, ఆమె 2028లో పాల్గొనాలనుకుంటే 53 కిలోల బరువు కేటగిరీకి మారాలి. %×ఔఖీ% ఒక ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించింది.”లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడలు 2028లో వెయిట్ లిఫ్టింగ్ కార్యక్రమాన్ని విస్తరించాలని తీసుకున్న ప్రోత్సాహకరమైన నిర్ణయం తర్వాత - ఇక్కడ 12 ఈవెంట్లు (ఆరు పురుషులు, ఆరు మహిళలు) పోటీపడతాయి - రాబోయే ఒలింపిక్ సమావేశం కోసం బాడీ వెయిట్ కేటగిరీలను ఎంపిక చేసింది” అని ఒక ప్రకటనలో తెలిపింది.”ఈ ఒలింపిక్ బాడీ వెయిట్ కేటగిరీలు %×ఔఖీ% యొక్క 16 బాడీ వెయిట్ కేటగిరీలలో (లింగానికి ఎనిమిది) ఇటీవల ఆమోదించబడిన స్వల్ప మార్పులో చేర్చబడ్డాయి.”%వూ% 2028లో పాల్గొనే మహిళలకు 53 కిలోల బరువు కేటగిరీ అత్యల్ప బరువు తరగతి. 2028 ఒలింపిక్స్ కోసం వెయిట్ లిఫ్టింగ్ కేటగిరీలు.

**పురుషులు:** 65 కిలోలు, 75 కిలోలు, 85 కిలోలు, 95 కిలోలు, 110 కిలోలు, o110 కిలోలు

**మహిళలు:** 53 కిలోలు, 61 కిలోలు, 69 కిలోలు, 77 కిలోలు, 86 కిలోలు, o86 కిలోలు

మీరాబాయి ముందున్న సవాళ్లు 31 ఏళ్ల ఆమె ముందుకు సాగడానికి రెండు సవాళ్లు ఉన్నాయి. ఒకటి, ఆమె ఎక్కువ బరువు గల విభాగానికి సిద్ధం కావాలి, దానికి ఆమెకు అలవాటు లేదు. అలాగే, 53 కిలోల విభాగంలో 200 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ స్థిరంగా ఎత్తడం ముఖ్యం. 2024 ఒలింపిక్స్లో, ఆమె స్నాచ్ మరియు క్లీన్ అండ్ జెర్క్లో 199 కిలోలు ఎత్తింది. అలాగే, ఆమె గత నెలలో జరిగిన ప్రపంచ ఛాంపియన్షిప్లో 199 కిలోలు ఎత్తి రజతం గెలుచుకుంది. అలాగే, ఆమె ఫిట్నెస్ ఇటీవల ఒక సమస్యగా మారింది, మీరాబాయి భుజం మరియు మణికట్టు గాయాలను ఎదుర్కొంటోంది.

# రౌండ్-2లోకి నారాయణన్, దీప్తయాన్




జీఎం నారాయణన్ మరియు జీఎం దీప్తయాన్ ఘోష్ నమ్మకం ప్రపంచ కప్ 2025 యొక్క రెండవ రౌండ్లో తమ స్థానాలను కైవసం చేసుకుని తమ రెండు రాపిడ్ గేమ్లను గెలుచుకున్నారు, సోమవారం ఇక్కడ జరిగిన రౌండ్ 1 టైబ్రేక్ యొక్క రెండవ దశలో అరోన్యక్ ఘోష్ క్లినికల్ ప్రదర్శనతో వారితో చేరాడు. మొదటి గేమ్లో నల్ల ముక్కలతో ఆడుతూ, నారాయణన్ డ్రైవర్ సీటులో తనను తాను ఉంచుకుని పెరూకు చెందిన స్టీవెన్ రోజాస్ను 52 కదలికలలో ఓడించి తదుపరి రౌండ్కు చేరుకున్నాడు మరియు తరువాత వైట్తో మ్యాచ్ను ముగించాడు, కేవలం 22 కదలికలలోనే గెలిచాడు. పక్కనే ఉన్న బోర్డులో, దీప్తయాన్ ఘోష్ చైనాకు చెందిన పెంగ్ జియోంగ్జియాన్తో జరిగిన మొదటి గేమ్లో 70 కదలికలలో విజయాన్ని సాధించాడు, అతని ఇద్దరు ముందుకు సాగుతున్న బంటులు తన రాణిని పునరుద్ధరించడానికి సరైన స్థితిలో ఉండటంతో ధన్యవాదాలు మరియు తరువాత 46 కదలికలలో తదుపరిదాన్ని గెలుచుకున్నాడు, అతని ప్రత్యర్థి ఇయాన్ నెపోమ్నియాచ్చితో రెండవ రౌండ్ ఘర్షణను ఏర్పాటు చేయడానికి తీవ్రంగా ఒత్తిడి చేశాడు. తన విజయం గురించి మాట్లాడుతూ, నారాయణన్ ఇలా అన్నాడు, “టై-బ్రేక్లో నేను ఫేవరెట్ అని నేను అనుకున్నాను. పొట్టి ఫార్మాట్లో నేను చాలా బలంగా ఉన్నాను. ఇది నా మాటలు కాదు, సాధారణంగా. నేను నిరాశ చెందినప్పుడు లేదా ఏదో ఒక విధంగా, నేను కి వెళ్లి టైబ్రేక్లలో ఎవరు బలమైన ఆటగాడు అని తనిఖీ చేస్తాను మరియు ఈసారి కూడా, ప్రకారం నేను ఫేవరెట్. నా ప్రత్యర్థి రెండు క్లాసిక్ గేమ్లలో చాలా బాగా ఆడుతున్నాడు మరియు ఏమి ఆశించాలో నాకు తెలియదు.”“కానీ నేను నల్లజాతితో గెలవాలని ప్రయత్నించాను మరియు తరువాత నేను తెల్లజాతితో నమ్మకంగా ఉన్నాను” అని నారాయణన్ జోడించాడు, అతను తదుపరి రౌండ్లో ఇంగ్లాండ్కు చెందిన నికితా విటియుగోవ్తో తలపడనున్నాడు. నమ్మకం ప్రపంచ కప్ 2025 సింగిల్-ఎలిమినేషన్ నాకౌట్ టోర్నమెంట్గా ఆడబడుతుంది, దీనిలో 82 దేశాల నుండి 206 మంది ఆటగాళ్ళు భారత లెజెండ్ పేరు పెట్టబడిన ప్రతిష్టాత్మక విశ్వనాథన్ ఆనంద్ కప్ కోసం పోటీ పడుతున్నారు. ఆరుగురు భారతీయులు - సూర్య శేఖర్ గంగూలీ, ప్రణవ్ వి, రౌనక్ సాధ్వానీ, ప్రాణేష్ ఎం, కార్తీక్ వెంకట్రామన్, ఇనియన్ పా - ఆదివారం తమ రెండవ రౌండ్ స్థానాలను బుక్ చేసుకున్నారు మరియు పోటీలో టాప్-50 ర్యాంక్ పొందిన ఆటగాళ్లలో ఉండటం ద్వారా మొదటి రౌండ్లో బై పొందిన ఎనిమిది మందితో చేరారు. కార్తీక్ మంగళవారం రెండవ రౌండ్లో అరవింద్ చిదంబరంతో తలపడనున్నందున భారతదేశం మూడవ రౌండ్లో ఇప్పటికే ఒక స్థానాన్ని ఖాయం చేసుకుంది. సోమవారం, టై బ్రేకర్ యొక్క మొదటి గేమ్లో భారత ఆటగాళ్ళు ఉత్తమంగా అడుగు పెట్టారు, అరోణ్యక్ ఘోష్, దీప్తయన్ ఘోష్ మరియు లలిత్ బాబు తమ తమ మ్యాచ్లను వైట్తో గెలిచారు, నారాయణన్ బ్లాక్తో గెలిచారు. మ్యాచ్లో సజీవంగా ఉండటానికి ఆదివారం జరిగిన రెండవ క్లాసిక్ గేమ్లో పోలిష్ మాట్యూజ్ బార్టెల్పై నిరాశపరిచే విజయాన్ని నమోదు చేసిన అరోణ్యక్, తన ప్రత్యర్థి రాణి మరియు రాజును ఒక కార్నర్కు పిన్ చేసి, కేవలం 19 కదలికల తర్వాత రాజీనామా చేయవలసి వచ్చింది. టైబ్రేక్లో తొలి గేమ్లో ఓడిపోయిన ఏకైక భారతీయ ఆటగాడు రిత్విక్, కానీ వేటలో కొనసాగడానికి కజకిస్తాన్కు చెందిన కాజిబెక్ నోగర్బెక్ను 52 కదలికలలో బ్లాక్ పావులతో ఓడించడం ద్వారా అతను తన బాధ్యతను సరిదిద్దుకున్నాడు, అయితే రెండవ గేమ్లో అరోన్యాక్ రివర్సల్ను ఎదుర్కొన్నాడు. నమ్మకం ప్రపంచ కప్ 2025 సింగిల్-ఎలిమినేషన్ నాకౌట్ టోర్నమెంట్గా ఆడబడుతుంది, దీనిలో 82 దేశాల నుండి 206 మంది ఆటగాళ్ళు భారత లెజెండ్ పేరు పెట్టబడిన ప్రతిష్టాత్మక విశ్వనాథన్ ఆనంద్ కప్ కోసం పోటీ పడుతున్నారు. రాపిడ్ గేమ్ల రెండవ దశలో, అరోన్యాక్ తెల్లగా ఆడి 54 కదలికలలో మొదటి గేమ్ను గెలుచుకున్నాడు మరియు తరువాత బార్టెల్ చేసిన తప్పిదాలను సద్వినియోగం చేసుకుని కేవలం 20 కదలికలలో రెండవ గేమ్ను గెలుచుకుని తదుపరి రౌండ్కు చేరుకున్నాడు.


# జోబ్ బెల్లింగ్ హామ్ మెరుపు



బుధవారం మాంచెస్టర్ సిటీతో తలపడటానికి ఇంగ్లాండ్కు తిరిగి రావడానికి ముందు నెమ్మదిగా ప్రారంభమైన తర్వాత బోరుస్సియా డార్ట్మండ్ మిడ్ఫీల్డర్ జోబ్ బెల్లింగ్హామ్ క్రమంగా తన ముద్ర వేస్తున్నాడు. డార్ట్మండ్ చరిత్రలో అత్యంత ఖరీదైన బదిలీలలో ఒకటిగా చెప్పబడిన 30.5 మిలియన్ యూరోల (%వి%35 మిలియన్లు) రుసుముతో 19 సంవత్సరాల వయస్సులో జోబ్ డార్ట్మండ్లో చేరాడు. ఐదు సంవత్సరాల క్రితం, 17 సంవత్సరాల వయస్సులో వెస్ట్ఫాలెన్స్టేడియన్కు వెళ్లిన తన సోదరుడు జూడ్ అడుగుజాడలను జోబ్ అనుసరించాడు. జూడ్ డార్ట్మండ్లో అత్యంత డిమాండ్ ఉన్న ఆటగాళ్ళలో ఒకడు అయ్యాడు మరియు 2023లో రియల్ మాడ్రిడ్కి వెళ్లిన తర్వాత ఇప్పుడు నిజమైన సూపర్స్టార్ అయ్యాడు. జోబ్ తాను కెప్టెన్గా ఉన్న అండర్-21 జట్టుకు ఆడటానికి ఇంగ్లాండ్కు తిరిగి వచ్చినప్పటికీ, బుధవారం జరిగే మ్యాచ్ ఇంగ్లీష్ గడ్డపై అతని కొత్త క్లబ్ కోసం అతని మొదటి మ్యాచ్ అవుతుంది. సిటీ మాదిరిగానే, డార్ట్మండ్ కూడా ఇప్పటివరకు వారి మూడు ఛాంపియన్స్ లీగ్ ఆటలలో రెండు గెలిచి ఒకదాన్ని డ్రా చేసుకుని టాప్ ఎనిమిది స్థానాల్లో ఉంది.’ఆందోళనలు’డార్ట్మండ్కు వెళ్లడం జూడ్తో పోలికలను రేకెత్తిస్తుందని చిన్న బెల్లింగ్హామ్ అర్థం చేసుకున్నాడు, కానీ అతను అభివృద్ధి చెందడానికి క్లబ్ అతనికి ఉత్తమమైన స్థలాన్ని అందిస్తుందని భావించాడు. సందర్ల్యాండ్లో చేసినట్లుగానే, చిన్న బెల్లింగ్హామ్ తన జెర్సీపై తన ఇంటిపేరు కంటే ‘జోబ్’ అని ఉంది, ఎందుకంటే అతని ప్రసిద్ధ సోదరుడు దీనికి కారణం. డార్ట్మండ్కు వచ్చినప్పుడు, జోబ్ ప్రీ-సీజన్లో తన అన్నయ్యతో పోలికలు తన మనసులో ఉన్నాయని ఒప్పుకున్నాడు.”ఇది మీరు ఆలోచించే విషయం. మీకు ఈ ఆందోళనలు ఉన్నాయి, ముఖ్యంగా నేను చిన్నవాడిని కాబట్టి,” అని అతను విలేకరులతో చెప్పాడు, “నేను పరిపూర్ణుడిని కాదు. నేను ఈ విషయాల గురించి ఆలోచిస్తాను.”నలుపు మరియు పసుపు రంగులలో జూడ్ చేసిన సాహసాలు మనస్సులో తాజాగా ఉండటంతో, జోబ్ జర్మనీలో తన అడుగులు వేయడానికి చాలా మంది ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకున్నాడు. క్లబ్ ప్రపంచ కప్లో మంచి ప్రదర్శన - జోబ్ మూడు ఆటలను ప్రారంభించాడు, ఒక గోల్ చేశాడు మరియు మరొకదానికి సహాయం చేశాడు, ఆపై పసుపు కార్డు సస్పెన్షన్ కారణంగా తన సోదరుడితో పోటీని కోల్పోయాడు - ఆ తర్వాత సీజన్ ప్రారంభమైనప్పుడు మరింత కష్టతరమైన సమయం వచ్చింది. జోబ్ తన తొలి బుండెస్లిగా ఆటలో హాఫ్-టైమ్లో చిక్కుకున్నాడు. జోబ్ తండ్రి మరియు ఏజెంట్ మార్క్ మ్యాచ్ తర్వాత ప్లేయర్ టన్నెల్లో డార్ట్మండ్ క్రీడా డైరెక్టర్ సెబాస్టియన్ కెహ్ల్ను ఎదుర్కొన్నాడు. ఈ సంఘటన డార్ట్మండ్ను బహిరంగంగా “క్రియాశీల ప్రాంతం ఆటగాళ్లకు, కోచ్లకు మరియు నిర్వహణకు, కుటుంబాలు మరియు సలహాదారులకు కాదు” అని పునరుద్ఘాటించవలసి వచ్చింది. జోబ్ తన తదుపరి లీగ్ మ్యాచ్ను ప్రారంభించాడు కానీ ఆ తర్వాత బెంచ్ మీద కూర్చున్నాడు, మ్యాచ్ల చివరి దశల్లో నిమిషాలను మాత్రమే సాధించాడు మరియు అతని చిన్న అతిథి పాత్రలలో ఎటువంటి గోల్లు లేదా అసిస్ట్లు నమోదు చేయలేకపోయాడు. అక్టోబర్ మధ్యలో బేయర్న్ మ్యూనిచ్లో, జోబ్ ఒక హై-ప్రొఫైల్ తప్పిదం చేశాడు, బంతిని గోల్-లైన్ నుండి క్లియర్ చేయడంలో విఫలమయ్యాడు, దీని వలన మైఖేల్ ఒలిస్ చివరికి విజేతగా నిలిచే స్కోర్ చేయగలిగాడు. అయితే, ఈ ఎదురుదెబ్బ మిడ్ఫీల్డర్ను ప్రేరేపించినట్లు అనిపించింది. మూడు రోజుల తర్వాత, జోబ్ కోపెన్హాగన్లో జరిగిన ఛాంపియన్స్ లీగ్లో 4-2 విజయంలో రెండు అసిస్ట్లు చేశాడు. మంగళవారం, ఐన్ట్రాచ్ట్ ఫ్రాంక్ఫర్ట్లో జరిగిన జర్మన్ కప్ పోరులో డార్ట్మండ్ ఈక్వలైజర్ను సృష్టించడంలో జోబ్ సహాయం చేశాడు, ఆ మ్యాచ్ను అతని జట్టు పెనాల్టీలతో గెలుచుకుంది. గత శుక్రవారం, ఆగ్స్బర్గ్లో 1-0 తేడాతో తీవ్రంగా పోరాడి గెలిచిన చివరి దశలో 20 ఏళ్ల ఈక్వలైజర్ను నిరోధించడానికి తన శరీరాన్ని ఆలస్యంగా లైన్లో ఉంచాడు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
5 నవంబర్ 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


# 55వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డులలో మమ్ముట్టి ‘భ్రమయుగం’



మలయాళ సినిమాకు ఇది ఒక అద్భుతమైన క్షణం. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన ‘భ్రమయుగం’ గతేడాది అత్యధిక ప్రశంసలు అందుకున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఈ చిత్రం.. తాజాగా 55వ కేరళ రాష్ట్ర సినిమా అవార్డుల్లో సత్తా చాటింది. నాలుగు ప్రతిష్ఠాత్మక విభాగాల్లో అవార్డులను సాధించింది. కొత్త తరహా కథాకథనాలు, అద్భుతమైన సాంకేతికతతో ఈ చిత్రం మలయాళ సినీప్రపంచంలో కొత్త మైలురాయిని సృష్టించింది. 55వ కేరళ రాష్ట్ర చలనచిత్ర పురస్కారాలలో ‘భ్రమయుగం’ చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా మమ్ముట్టి, ఉత్తమ సహాయ నటుడిగా సిద్ధార్థ్ భరతన్, ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడిగా క్రిస్టో జేవియర్, ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ గా రోనెక్స్ జేవియర్ అవార్డులు గెలుపొందారు. తాంత్రిక విద్యలు తెలిసిన కొడుమోన్ అనే పాత్రలో మమ్ముట్టి తన అసాధారణ నటనతో కట్టిపడేశారు. ఈ పాత్రలో మమ్ముట్టి ఒదిగిపోయిన తీరు.. భారతదేశపు అత్యుత్తమ నటుల్లో ఒకరిగా ఆయన స్థాయిని పునరుద్ఘాటించింది. కొన్ని తరాలకు గుర్తుండిపోయే సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మక సరిహద్దులను చెరిపివేసి.. మలయాళ సినిమా ఎలా ముందుకు వెళుతుందో చెప్పడానికి ఒక గొప్ప ఉదాహరణగా ‘భ్రమయుగం’ నిలిచింది. నిర్మాతలు రామచంద్ర చక్రవర్తి (నైట్ షిఫ్ట్ స్టూడియోస్), ఎస్. శశికాంత్ (వైనాట్ స్టూడియోస్) తమ సినిమా సృజనాత్మక దృష్టిని గుర్తించినందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం, జ్యూరీ, విమర్శకులు, మీడియా మరియు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. “ఈ అవార్డులు ప్రయోగాత్మక కథలపై మా నమ్మకాన్ని మరింత బలపరిచాయి. మరిన్ని ప్రయోగాత్మక సినిమాలు చేయడానికి, కేరళ సినిమాకు కొత్త దారులు చూపే ప్రయత్నాలను కొనసాగించడానికి ఇవి మాకు ప్రేరణగా నిలుస్తాయి. మా దర్శకుడు, నటీనటులు, సాంకేతిక బృందం మరియు ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.” అంటూ నిర్మాతలు తమ ఆనందాన్ని పంచుకున్నారు. గత సంవత్సరం విడుదలై విశ్వవ్యాప్త ప్రశంసలు అందుకున్న ‘భ్రమయుగం’ చిత్రానికి రాహుల్ సదాశివన్ రచన మరియు దర్శకత్వం వహించారు. మమ్ముట్టి, అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ వంటి అద్భుతమైన తారాగణం నటించారు. మంత్రముగ్ధులను చేసే కథనం, అద్భుతమైన సంగీతం, విశిష్టమైన దృశ్య శైలి ఈ సినిమాని క్లాసిక్‌గా మలిచాయి. అంతేకాదు, ఇటీవలి కాలంలో అత్యంత చర్చించబడిన మలయాళ చిత్రాలలో ఒకటిగా నిలిపాయి.

# ‘ఫీనిక్స్’ నాకు నచ్చింది మా అబ్బాయికి మంచి ఆరంభం - విజయ్ సేతుపతి

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా పరిచమైన చిత్రం ఫీనిక్స్. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహించారు. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి ‘అన్ల్’ అరసు ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే తమిళ్‌లో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ చిత్రం తెలుగులో నవంబర్ 7 రిలీజ్ కానుంది. ఈ సందర్భం మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ఈ వేడుకకు వచ్చిన గోపీచంద్‌కి థాంక్యూ. ఆయన చెప్పిన మాటలు మాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. నేను జవాన్ సినిమా చేస్తున్నప్పుడు అనల్ అరసు మాస్టర్‌ని కలిసాను. అప్పుడు ఈ కథ చెప్పారు. మా అబ్బాయి ఇందులో నటించాలని అన్నారు. మీ ఇద్దరు మాట్లాడు




కోండి అని చెప్పాను. ఆ తర్వాత నాకు ఏమీ తెలియదు. వాళ్ళిద్దరే మాట్లాడుకున్నారు. సినిమా చేశారు. నేను సినిమా చూశాను. నాకు చాలా నచ్చింది. ఇది మా అబ్బాయికి చాలా మంచి ఆరంభం. ఒక తండ్రిగా నేను చాలా ఆనందంగా ఉన్నాను. తనకు చిన్నప్పటి నుంచి యాక్షన్ సినిమా చేయాలని ఉండేది. తనకి యాక్షన్ చాలా ఇష్టం. నన్ను యాక్షన్ సినిమాలు చేయమని చెప్తుండేవాడు. తనకి మాస్ యాక్షన్ సినిమాలంటే చాలా ఇష్టం. యాక్షన్ సినిమాని చాలా బాగా సెలబ్రేట్ చేసుకుంటాడు. అలాంటి సినిమాలు చేయడం తన కల. ఒకరోజు తను యాక్టర్ కావాలి అని చెప్పాడు. అలా చెప్పిన ఏడాదిలోనే సినిమా చేశాడు. అదంతా డైరెక్టర్ అనల్ అరసు మాస్టర్, నిర్మాత రాజ్యలక్ష్మి మేడం గారి వలన సాధ్యపడింది. ఈ సినిమాకి తెలుగులో డైలాగ్స్ రాసిన భాష్యశ్రీ గారికి థాంక్యూ. నేను ప్రస్తుతం పూరి గారి సినిమా చేస్తున్నాను. ఆ సినిమా పూర్తయ్యేలోగా తెలుగులో చాలా స్పష్టంగా మాట్లాడుతాను. కవితలు కూడా రాస్తాను( నవ్వుతూ). అప్పటివరకు కొంచెం నా తెలుగులో అడ్జస్ట్ అవ్వండి(నవ్వుతూ) వరలక్ష్మి గారు నేను చాలా మంచి ఫ్రెండ్స్ . తనకి చాలా హై ఎనర్జీ ఉంటుంది. సినిమాకి సినిమా ఏ భాషలో ఉన్న అందులో ఎమోషన్ కనెక్ట్ అయితే ప్రతి ఒక్కరూ సినిమాని సెలబ్రేట్ చేస్తారు. అందుకే మనం అన్ని భాషలు సినిమాలు చూస్తాం. ఫినిక్స్ విషయంలో కూడా అది జరుగుతుంది. ఇందులో యాక్షన్ ఎమోషన్ అన్ని చాలా అద్భుతంగా కుదిరాయి. తప్పకుండా ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది. నవంబర్ 7న సినిమా రిలీజ్ అవుతుంది. అందరం థియేటర్స్‌లో కలుద్దాం.

# అందరినీ ఆకట్టుకునేలా ‘శంబాల’

వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్’ ట్రైలర్ ఒక్కసారిగా అంచనాల్ని పెంచేసిన సంగతి తెలిసిందే. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ వంటి వారు నటిస్తున్నారు. రీసెంట్‌గా డార్లింగ్ ప్రభాస్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో చిత్రయూనిట్ మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో.. హీరో ఆది



సాయి కుమార్ మాట్లాడుతూ .. ‘మా టీజర్‌ను రిలీజ్ చేసిన దుల్కర్ గారికి, మాకు సపోర్ట్ చేసిన థమన్, నా స్నేహితుడు సందీప్ కిషన్, ట్రైలర్ రిలీజ్ చేసిన డార్లింగ్ ప్రభాస్ గారికి థాంక్స్. మా ప్రమోషనల్ కంటెంట్‌కు అన్ని చోట్లా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది. మేం సినిమా మీద బజ్‌ను క్రియేట్ చేసే క్రమంలోనే ట్రైలర్‌ను ఇంత త్వరగా రిలీజ్ చేశాం. ప్రభాస్ ఫ్యాన్స్, సినీ లవర్స్ అందరూ కూడా మా ట్రైలర్‌ను మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో మాకు సహకరించిన వంశీ, ప్రమోద్, ప్రసాద్ అన్నలకు థాంక్స్. ట్రైలర్ చూసి కిరణ్ అబ్బవరం అభినందించారు. రానా కూడా మా ట్రైలర్ చూసి మెచ్చుకున్నారు.

# అన్నపూర్ణ స్టూడియోస్ లోని స్పెషల్ సెట్ లో రవితేజ





మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #%RT76 చేస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్ కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. హీరో రవితేజ, హీరోయిన్ ఆషికా రంగనాథ్ పై మూవీ టీం ఒక పాటను చిత్రీక రిస్తోంది. ఈ పాట కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న ఈ పాట అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్‌తో ఫుల్-ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కు తోంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# నాగ చైతన్య మీనాక్షి చౌదరి మిథికల్ థ్రిల్లర్

యువ సామ్రాట్ నాగ చైతన్య తండేల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత ఇప్పుడు నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ చనాగచైతన్య24 చేస్తున్నారు. ఈ చిత్రానికి విరూపాక్షతో సంచలన విజయాన్ని అందుకున్న కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మక బ్యానర్లపై బివిఎస్ఎన్



ప్రసాద్, సుకుమార్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ఆమె పాత్ర దక్షగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. గుహల మధ్యలో పురాతన వస్తువులను పరిశీలిస్తున్న విజువల్ చాలా క్యురియాసిటీ క్రియేట్ చేసింది. ఫీల్డ్ డ్రెస్, గ్లవ్స్, గ్లాసెస్‌తో అంకితభావం,ధైర్యం గల ఆర్కియాలజిస్ట్‌గా మీనాక్షి అద్భుతంగా కనబడుతున్నారు. ఈ కథలో మీనాక్షి చౌదరి పాత్ర చాలా క్రూషియల్ గా ఉండబోతోంది. ఎమోషన్స్, పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే దక్ష క్యారెక్టర్ మీనాక్షి కెరీర్‌లో మైల్ స్టోన్ కానుంది. నాగ చైతన్య ఈ చిత్రంలో నెవర్ బిఫోర్ లుక్‌లో కనిపించబోతున్నారు. ‘లా పతా లేడీస్’ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందించగా, రగుల్ డి హెరియన్ సినిమాటోగ్రఫర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సీక్వెన్స్ షూట్ జోరుగా కొనసాగుతోంది. లీడ్ కాస్ట్ మొత్తం షూట్‌లో పాల్గొంటున్నారు.

# నా కెరీర్ లో ఎన్ని సక్సెస్ లు వచ్చినా “కె-ర్యాంప్” విజయం ప్రత్యేకం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన “కె-ర్యాంప్” మూవీ హౌస్ ఫుల్ షోస్ తో పెరుగుతున్న కలెక్షన్స్ తో బ్లాక్ బస్టర్ విజయం దిశగా పరుగులు తీస్తోంది. ఈ సినిమా సక్సెస్ ఫుల్ గా థర్డ్ వీక్ ప్రదర్శితమవుతూ 40 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించి దీపావళి బాక్సాఫీస్ విన్నర్ గా నిలిచింది. “కె-ర్యాంప్” సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. జైన్స్ నాని దర్శకత్వం వహించారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ నేపథ్యంలో “కె-ర్యాంప్” ర్యాంపేజ్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్ ను




హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నిర్మాత బండ్ల గణేష్ అతిథులుగా హాజరయ్యారు. అతిథుల చేతుల మీదుగా మూవీ టీమ్ కు జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - మా అందరికీ హ్యాపీ ఈవెనింగ్ ఇది. “కె-ర్యాంప్” సక్సెస్ సెలబ్రేషన్స్‌కు మా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్, టీమ్ అందరూ వచ్చారు. మా సినిమా విజయాన్ని మా కంటే మీరంతా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. మా టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా మారిపోయాం. “కె-ర్యాంప్” సినిమా మనకు అన్నీ నేర్పింది. సంతోషాలు, ఒడిదొడుకులు..ఏవి ఎదురైనా మనమంతా కలిసే ఉన్నాం, ముందుకెళ్తున్నాం. ఈ సక్సెస్ మనందరికీ చాలా ముఖ్యం. ఈ సక్సెస్ ను మరికొన్ని రోజులు ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నా. డైరెక్టర్ నాని విషయంలో హ్యాపీగా ఉన్నాను. కొత్త డైరెక్టర్ కు సక్సెస్ వస్తే అతనితో పాటు అతని ఫ్యామిలీ ఎంత హ్యాపీగా ఫీలవుతారో తెలుసు. నాని మరిన్ని హిట్ చిత్రాలు చేయాలి. మా ప్రొడ్యూసర్స్ స్ట్రాంగ్‌గా నిలబడినందుకే ఇంత పెద్ద సక్సెస్ మాకు దక్కింది. ఐదు నెలల్లో సినిమా ఎలా కంప్లీట్ అయ్యిందో తెలియలేదు. మొదటి రోజు నుంచి ఇప్పటిదాకా అందరం హ్యాపీగా ఉన్నామంటే అందుకు కారణం మా ప్రొడ్యూసర్స్ రాజేశ్, శివ గారు. మొండి ధైర్యంతో వాళ్లు సినిమాను ముందుకు తీసుకెళ్లారు. మనం కలిసి మళ్లీ మూవీస్ చేద్దాం. నాకు ఇంకా పెద్ద సక్సెస్ లు రావొచ్చు గానీ కె ర్యాంప్ సినిమా మాత్రం ఎప్పటికీ ప్రత్యేకంగా మిగిలిపోతుంది. ఈ సినిమా ఎంత వసూళు చేసింది అనేదాని కంటే థియేటర్స్ లో ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి సినిమా చూస్తూ నవ్వుకోవడం హీరోగా ఎంతో సంతృప్తిని ఇచ్చింది. పండక్కి మీ అందరినీ ఎంటర్ టైన్ చేయాలనే సినిమా చేశాం.

# జటాధర మైథలాజికల్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభి షేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటా ధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ప్రేరణ అరోరా విలేక రుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**జటాధర సినిమా జర్నీ ఎలా మొదలైంది?**

తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు కల్చర్ అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా అంటే నాకు చాలా ఇన్స్పిరేషన్. రామ్ చరణ్ గారి ఆరెంజ్ సినిమా చూశాను. అప్పటి నుంచి నాకు తెలుగు సినిమా పట్ల చాలా పాషన్ వచ్చింది. తెలుగు సినిమాలు చాలా అద్భుతంగా ఉంటాయి. కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యా మిలీ అన్ని ఎమోషన్స్‌తో సినిమాలు వస్తుంటాయి. తెలుగు సినిమా చాలా గొప్ప సినిమాలని ఇండియన్ సినిమాకి అందించింది. ఐశ్వర్య రజనీకాంత్ గారితో నేను ఒక సాంగ్ కి వర్క్ చేశాను. సౌత్లో అది నా ఫస్ట్ ఎక్స్పిరియన్స్. అప్పుడే రామోజీ ఫిలింసిటీని విజిట్ చేశాను. తర్వాత సుధీర్ బాబు ద్వారా వెంకట్ అభిషేక్‌ని కలిసాను. అప్పుడు జటాధర కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది.

జటాధర చాలా అద్భుతమైన సబ్జెక్టు. ఇందులో ఫ్యామిలీ, ఎమోషన్స్, సూపర్ నేచురల్, మైథలాజికల్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా బ్లెండ్ అయ్యాయి. ఇది పాన్ ఇండియా కంటెంట్. అందుకే హిందీలో కూడా ఈ సినిమాని చేయాలనుకున్నాం. అలా తెలుగు, హిందీలో రెండు భాష ల్లోనూ ఈ సినిమాని చేయడం జరిగింది.

**సినిమా విజు వల్ గా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సుధీర్ సుధీర్ బాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

సుధీర్ బాబుగారంటే నాకు చాలా అభిమానం. ఆయన సినిమాలు చూస్తుంటాను. నేను తెలుగులో చేసిన మొదటి సినిమా ఆయనతో చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన చాలా హార్డ్ వర్క్ చేస్తారు. చాలా పాషన్ తో వర్క్ చేశారు. ఇందులో చాలా చాలెంజింగ్‌గా అనిపించే సీక్వెన్స్‌లో ఉన్నాయి. అవన్నీ కూడా చాలా స్పోర్టివ్ గా పాషన్‌తో చేశా రు. ఇందులో ఆయన పెర్ఫా ర్మన్స్ ఆడియన్స్ కి గుర్తుండి పోతుంది.



# మహేష్‌చంద్ర దర్శకత్వంలో ‘పిఠాపురంలో’

తొలి చిత్రం ‘ప్రేయసి రావే’తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర. ఆ తర్వాత “అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్” చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్నారాయన. తాజాగా మహేష్ చంద్ర రూపొందించిన చిత్రం ‘పిఠాపురంలో’. దీనికి ఉప శీర్షిక ‘అలా మొదలైంది’. ‘నటకిరీటి’ డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణి



చందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాల కృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ - “కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమ కథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో ‘పిఠాపురం’ అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. పాటలు చాలా బాగా వచ్చాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన ‘మూవీమొఘల్’ డి.రామానాయుడు స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం” అని తెలిపారు.

# “సంతాన ప్రాప్తిరస్తు” సాంగ్ రిలీజ్

రామ్ మిరియాల పాడితే ఆ పాట ఛాట్ బస్టర్ కావాల్సిందే. ‘చిట్టి నీ నవ్వంటే లక్ష్మీ పటాసే..’, ‘టిల్లు అన్న డీజే పెడితే..’, ‘ఛమ్కీల అంగీలేసి..’, ‘ఊరు పల్లెటూరు..’, ‘టికెట్ ఏ కొనకుండా..’, ‘సుఫియానా...’ ఇలా రామ్ మిరియాల పాటలన్నీ మ్యూజిక్ లవర్స్ కు ఫేవరేట్ సాంగ్స్ అయ్యాయి. ఈ వెర్సటైల్ సింగర్ “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా టైటిల్ సాంగ్ పాడారు. కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేశారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - ‘సంతాన ప్రాప్తిరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు...సంతాన ప్రాప్తిరస్తు ఆశీర్వదిస్తూ,



ఆల్ ది బెస్టు, నెత్తిన జిలకర బెల్లం పెట్టు, మంగళసూత్రం మెళ్లోన కట్టు, లక్షలు వోసి దావత్ వెట్టు, కొత్తగ వేరే కాపురమెట్టు, నీదేమో నైట్ షిఫ్టు, నీ వైపుది మార్నింగ్ షిఫ్టు, వీకెండ్‌లో రొమాన్స్‌కు ప్లానింగ్ చేసి లెక్కలు గట్టు...’ అంటూ ప్రస్తుత కాలంలో యూత్ మ్యారీడ్ లైఫ్ స్టైల్ ను చూపిస్తూ సాగుతుందీ పాట. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న “సంతాన ప్రాప్తిరస్తు” సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.